ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

31-1-2023 మంగళవారం సంపుటి : 28 సంచిక : 361, పేజీలు : 12 వెల : 6.50

**అమరరాజా ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం** 2లో

**పాక్ మసీదులో పేలుడు 44 మంది మృతి** 9లో

# అభివృద్ధిలో రాష్ట్రం దూకుడు

- 11.43% వృద్ధిరేటుతో ముందంజ
- బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు మరింత సాయం
- ఇప్పుడు జరుగుతున్నది పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధం
- 'జగనన్న చేదోడు' మూడోవిడత పంపిణీలో సిఎం జగన్

**వినుకొండ (పల్నాడుజిల్లా), జనవరి 30, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో తోడేళ్లందరూ ఒక్కటవుతున్నారని.. అయతే మీ బిడ్డలా సింహంలా ఒక్కడినే నడుస్తున్నానని సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. పేదలకు, పెత్తందారులకు మధ్య నడుస్తున్న యుద్ధం అన్నారు. మాట ఇస్తే నిలబడే వ్యక్తి ఒకవైపు ఉంటే, వెన్నుపోట్లు, మోసాలు చేసే తోడేళ్లు మరోవైపు ఉన్నారని సిఎం జగన్ పేర్కొన్నారు. జగనన్న చేదోడు పథకం కింద లబ్దిదారులకు మూడవ విడత సాయాన్ని సోమవారం పల్నాడుజిల్లా వినుకొండలో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు.. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సిఎం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. గతంలో ముసలాయన పాలన ఉండేదని, వారందరూ దోచుకో, పంచుకో, తినుకో అన్న విధానంలో పనిచేశారని దుయ్యబట్టారు. కాగా, మీ బిడ్డ నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు అంటూ అన్ని వర్గాల ప్రజలకుతోడుగా నిలిచాడని అన్నారు. 'నవరత్నాలు' ఇతర సంక్షేమ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నామన్నారు.

వినుకొండలో ఇవాళ్ల దేవుడి దయతో,మీ అందరి చల్లని దీవెనలతో మరో మంచి కార్యక్రమాన్ని ఇక్కడ నుంచి ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. వెనుకబడిన కులాలను, వర్గాలను, వెన్నెముక కులాలుగామారుస్తామని మాటఇచ్చామని, ఈ మూడేళ్లలో నవరత్నాలు లోని ప్రతి పథకాన్ని రాష్ట్రంలోని ప్రతి వర్గాలకుటుంబానికి మేలు జరిగేలా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఇచ్చిన మాట అమలుచేసే విషయంలో భాగంగా ఇవాళ సొంత దుకాణం ఉన్న రజక సోదరుడికి, నాయీ బ్రాహ్మణులకు, దర్జీ అక్కా ≫2


సోమవారం వినుకొండ సభలో మాట్లాడుతున్న సిఎం జగన్


సోమవారం విశాఖలో జరిగిన ఉక్కు గర్జనలో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్

# ఉక్కు ఉద్యమానికి ప్రభుత్వ మద్దతు

## భవిష్యత్ పోరాటాలను ముందుండి నడిపిస్తాం

## ఇది ముఖ్యమంత్రి మాటగా చెబుతున్నా

## విశాఖ ఉక్కు కేంద్రం హక్కు కాదు... తెలుగోడి హక్కు

### రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

**గాజువాక (విశాఖపట్నం), జనవరి 30, ప్రభాతవార్త:** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వ మద్దతు ఉంటుందని, ఉక్కు కర్మాగార పరిరక్షణ కోసం భవిష్యత్తులో జరిగే ఉద్యమాలను ప్రభుత్వం ముందుండి నడిపిస్తుందని ఇది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాటగా చెబుతున్నానని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు సోమవారం ప్లాంట్ ఆవరణ అయిన త్రిష్నా గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఉక్కు ప్రజాగర్జన సభలో మంత్రి అమర్‌నాథ్ ప్రసంగించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నినాదంతో ప్రారంభించిన ఆయన ప్రసంగం ఆద్యంతం కార్మికులకు భరోసాను కల్పిస్తూ ఉద్యమానికి మరింత ఊతమిస్తూ సాగింది. విశాఖ స్టీల్‌ప్లాంట్ మీద లక్షలాది మంది ఆధారపడి పనిచేస్తున్నారని, లాభాలలో కొనసాగుతున్న స్టీల్‌ప్లాంట్‌ను దొంగ చాటుగా ప్రైవేటుపరం చేయాలన్న కేంద్ర ప్రభుత్వం ఆలోచనను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకునేందుకు 7వందల రోజులకు పైగా కార్మిక సంఘాలు ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవట్లేదని అమర్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. 60వ దశకంలో తెలుగు రాష్ట్రాలలోని ప్రజలు అనేక పోరాటాలు, ప్రాణత్యాగాలు చేసి అప్పటి ప్రధానుల మెడలువంచి ఉక్కు కర్మాగారాన్ని సాధించుకున్నారని ఆయన తెలియజే ≫2

**యుద్ధానికైనా సిద్ధంగా ఉన్నాం: దద్దరిల్లిన ఉక్కు ప్రజాగర్జన** 2లో

# ఢిల్లీకి జగన్

## ప్రత్యేక విమానంలో పయనం

**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్త,ప్రతినిధి:** వాయిదా పడుతుకుందన్న సోమవారం నాటి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఢిల్లీ ప్రయాణం యథాతథంగా కొనసాగింది. కాకుంటే అనుకున్న విమానంలో కాకుండా ప్రత్యేక విమానంలో సిఎం జగన్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఢిల్లీ వెళ్లారు. షెడ్యూల్‌ప్రకారం సిఎం జగన్ ఢిల్లీ వెళ్లాలి. అయితే ఆయన ఢిల్లీ వెళ్లే విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో విజయవాడ(గన్నవరం) విమానాశ్రయంలో టెకాఫ్ అయిన కొద్ది సేపటికి సురక్షితంగా పైలెట్లు ల్యాండ్ చేసారు. విమానం కచ్చితంగా నేటి సాయంత్రం ≫2

# సిఐడి విచారణలో విజయ్



## మళ్లీ ఫిబ్రవరి 16న హాజరు కావాలని ఆదేశం

**గుంటూరు లీగల్, జనవరి 30, ప్రభాతవార్త :** సరైన ప్రశ్నలకు సరైన సమాధానాలు అందించామని, సిఐడి పోలీసులు ఎటువంటి ఇబ్బందికి గురిచేయలేదని మాజీమంత్రి అయ్యన్నపాత్రుడి కుమారుడు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయకుమార్ వెల్లడించారు. భారతి పే పేరిట సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ వీడియోకు సంబంధించిన కేసులో విజయ్‌కు సీఐడీ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం సిఐడి కార్యాలయంలో హాజరయ్యారు. ఉదయం 11.30గంటల నుండి సాయంత్రం 6.45వరకు విచారణ కొనసాగింది. ఉదయం ఆయన తండ్రి అయ్యన్న పాత్రుడుతో కలసి విజయ్ గుంటూరు వచ్చారు. విశాఖపట్నంకి చెందిన సీనియర్ న్యాయవాది ఈశ్వరరావు, గుంటూరుకు చెందిన మరో సీనియర్, యువన్యాయవాది మాగులూరి హరిబాబుల సమక్షంలో సిఐడి పోలీసులు పలు ప్రశ్నలు సంధించారు. విచారణ అనంతరం విజయ్ విలేకరులతో మాట్లాడుతూ అసంబద్ధమైన కొన్ని ప్రశ్నలకు తాను సమాధానాలు చెప్పలేదని, ≫2




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

**AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: SANTOSH:** CALL: 9209094999. **VARUN:** CALL: 9885260333. **BHARGAVI:** (NELLORE) CALL: 9848074447. **JAYALAKSHMI:** (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. **REDDY & REDDY MOTORS:** (ELURU) CALL: 9133377574. **VISHNU CARS PVT. LTD.:** (NELLORE) CALL: 9100776888. **NOVELTY REDDY & REDDY:** (BHIMAWARAM) CALL: 9948814222. **MITHRA AUTO:** CALL: 8297174444. **E-OUTLETS: VARUN:** (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. **MITHRA AUTO:** (MACHILIPATNAM) CALL: 8886063493. **JAYALAKSHMI:** (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. **BHARGAVI:** (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. **REDDY & REDDY:** (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on Select models/ variants. *Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. ^Finance scheme/credit/down payment mentioned in the advertisement shall be at the sole discretion and terms and conditions specified by Mahindra financier only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above shown offers are applicable on MY-2022 models only. Above offers are valid till 31st January 2023.



సోమవారం రాజ్‌భవన్‌లో మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్

# మహాత్మాగాంధీ జీవితం అందరికి ఆదర్శనీయం

## గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్

**విజయవాడ, జనవరి30, ప్రభాతవార్త ప్రతినిధి :** అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్ముని జీవితం ఆచరణీయమని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. కేవలం భారతీయులే కాక ప్రపంచ వ్యాప్తంగా "అంతర్జాతీయ అహింసా దినోత్సవం" ఆయన జయంతిని. షహీద్ దినోత్సవంగా వర్ధంతిని జరుపుకోవడం భారతీయులుగా మనకు గర్వ కారణమన్నారు. సోమవారం మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాలను రాజ్‌భవన్‌లో ఘనంగా నిర్వహించారు.

గవర్నర్ జాతిపిత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బిశ్వభూషణ్ హరిచందన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ విశ్వవ్యాప్తంగా శాంతి, సహనం, నిబద్ధత నిజాయితీకి నిదర్శనంగా నిలిచారన్నారు. ఆయన అనుసరించిన విధానాలు జాతీయోద్యమాన్ని బలోపేతం చేసాయన్నారు. సత్యం, న్యాయం పట్ల విశ్వాసంతో యావత్ ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచారన్నారు. అహింసా మార్గంలో శాంతిని నెలకొల్పడానికి గాంధీజీ చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించిన గొప్ప నాయకుడిని స్మరించుకోవడానికి, ఆయన కలలు కన్న భారతదేశ నిర్మాణం విషయంలో పునరంకితం కావడానికి జయంతి వేడుకలు ప్రేరణగా నిలుస్తాయన్నారు. మహాత్మాగాంధీ శాంతియుత పౌరహక్కుల ఉద్యమాల్లో భాగంగా 1930 నాటి ఉప్పు పన్నుపై దండి మార్చ్, 1942లో క్విట్ ఇండియా ఉద్యమం ఆలంబనగా బ్రిటీష్ పాలకులు భారతదేశాన్ని విడిచి వెళ్లాలన్న వత్తిడి తీసుకు రాగలిగారన్నారు. స్ఫూర్తిదాయకమైన గాంధీజీ ఆలోచనల ఫలితంగానే లక్షలాది మంది ప్రజల స్వాతంత్ర్య ఉద్యమాలకు సమిధలుగా మారారన్నారు. గాంధీజీ తన చివరి శ్వాస వరకు దేశంలో సామాజిక సమస్యల నిర్మూలనకు కృషి చేశారని, కుల వ్యవస్థ, అంటరానితనం నిర్మూలన, సమానత్వం, సామాజిక న్యాయం సాధన వంటి విషయాల్లో అలుపెరుగని పోరాటం చేశారని గవర్నర్ అన్నారు.

గాంధీ మార్గం నేటి తరానికి ఆదర్శనీయం కావాలన్నారు. గాంధీ ద్వారా పట్టుదల, ఆత్మనిబ్బరతను అలవర్చుకోవాలన్నారు. జాతీయాభిమానం మనలో వృద్ధి కావాల్సి వుందన్నారు. రాష్ట్రం, దేశం సుస్థిర లక్ష్యాలను సాధించడానికి యువత గాంధీని స్పూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ వారి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్‌పి సిసోడియా, రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్, ఉప కార్యదర్శి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో రాష్ట్రం దూకుడు

≫ చెల్లెమ్మలకు ఏలా రూ.10వేలు ఆర్థికసాయం చేసేలా జగనన్న చేదోడు పథకాన్ని తీసుకొచ్చామని అన్నారు. ఎక్కడా లంచాలకు తావులేని వ్యవస్థతో ఆర్థికసాయం అందిస్తున్నామని అన్నారు. అంతేకాకుండా వివక్ష లేకుండా పారదర్శకంగా లబ్దిదారులకు అందజేస్తున్నామని తెలిపారు.. ఇవాళ రూ.330 కోట్లు నేరుగా ఖాతాల్లోకి జమచేస్తున్నామని వివరించారు.. మొత్తంగా జగనన్న చేదోడు పథకం కింద రూ.927 కోట్లు జమ చేసినట్టు అవుతుందన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా గ్రామస్థాయిలో పారదర్శకంగా జరుగుతోందన్నారు. వైకాపా ప్రభుత్వం మొత్తంగా 43 నెలల పాలనలో కేవలం బటన్ నొక్కి నేరుగా అక్కచెల్లమ్మల కుటుంబాల్లోకి చేర్పించిన సొమ్ము అక్షరాల రూ.1,92,937 కోట్లు ఇచ్చామని సగర్వంగా చేశానని సంతోషంగా తెలియజేస్తున్నానని అన్నారు. నాన్ డిబిటి ద్వారా రూ.3లక్షల కోట్లు నేరుగా అక్కచెల్లెమ్మల కుటుంబాలకు ఇవ్వగలిగానని చెప్పారు. బీసీలకు సంబంధించి, ఎస్సీలకు సంబంధించి, ఎస్టీలకు సంబంధించి, మైనారిటీలకు సంబంధించి మొట్టమొదటి వైకాపా ప్రభుత్వం ఇవాళ్ల వైఎస్ జగన్ నోటి నుంచి వచ్చే మాట నాబీసలు, నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా మైనారిటీలు నావాళ్ల అని అనని రోజు లేదన్నారు.. ప్రతి రోజు ప్రభుత్వం వీళ్ల మంచి కోసం ఉందని నా.నా.నా అని సంబోధిస్తూ పాలన చేస్తున్నామన్నారు. వర్గాలుగా తీసుకుంటే రైతులు, అక్కచెల్లెమలు, అవ్వ, తాతలు, చదువుకుంటున్న పిల్లలు ఇలా ఎవరిని తీసుకున్నా.. ఏ ప్రాంతాన్ని తీసుకున్నా ప్రతి గడపకు ఇంతముందు ఏ ప్రభుత్వం చేయని విధంగా దేవుడి దయతో , ప్రజల ఆశీస్సులతో ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. జగన్న చేదోడు ద్వారా ఇవాళ ప్రయోజనగం పొందుతున్న నాయిబ్రాహ్మణులు 47,537 మంది, రజక సోదరులు 1,14,661 మంది, టైలర్ అక్కచెల్లెమ్మలు 1,67,951 మంది వెరసి 3.30లక్షల మంది ఇవాళ వారి కుటుంబాల్లో సంక్రాంతి వేడుకలు జరగబోతున్నాయని చెప్పటానికి గర్వపడుతున్నానని అన్నారు. వీరి గురించి ఎపుడూ కూడ గతంలో ఎవరూ ఆలోచన చేయలేదన్నారు. రాష్ట్రం దేశంలో జీడిపి ప్రకారం చూస్తే మన పెరుగుదల 11.43 శాతంతో జీఎస్‌డిపిలో దేశంలోనే మొట్టమొదటి స్థానంలో ఉందని చెప్పటానికి గర్వపడుతున్నానని అన్నారు. అన్ని రాష్ట్రాల కంటే ఎపి ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అయితే ఇది నచ్చనవాల్లు రాష్ట్రం శ్రీలంక అవుతుందని అబద్ధాలు చెబుతున్న నేపథ్యంలో ఒక్కసారి ఆలోచన చేయండి అని అన్నారు. వాళ్ల హయాంలో ఎపుడూ జరగని విధంగాదేశానికి దిక్సూచిలా ఎపి ఎందుకు పరుగులు తీస్తుందో ఆలోచన చేయండి అని కోరారు. రాష్ట్రంలో ప్రతి రంగాన్ని చేయిపట్టుకుని నడిపిస్తేనే అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని, ప్రతి కుటుంబం బాగుపడుతుందన్నారు. ఇవాళ రాష్ట్రంలోకులాల మధ్య యుద్ధం జరగటం లేదని, క్లాస్‌వారు, పేదవారు ఒక వైపున ఉంటే పెత్తందారులు మరోవైపు ఉండి యుద్ధం జరుగుతోందన్నారు. ఇవాళ యుద్ధం జరుగుతుంది మాట ఇస్తే మాట నిలబడే వ్యక్తి ఒకవైపు, వెన్నుపోట్లు, మోసాలు చేసేవారు మరోవైపు ఉన్నారన్నారు. వైఎస్సార్సీకి పొత్తులు లేవని, ఎవరిమీద నిలబడదని అన్నారు. మీ బిడ్డ ఒక్కడే సింహంలా ఒక్కడే నడుస్తున్నాడని, తోడేళ్లందరూ ఒక్కటవుతున్నారని అన్నారు. అయితే భయపడేది లేదన్నారు. ఇంకా మంచి చేసే ఆలోచనలు, పరిస్థితులు ఇవ్వాలని , ప్రజల దీవెనలు కోరుకుంటున్నానని అన్నారు. ఈసందర్భంగా బటన్ నొక్కి 'జగనన్న చేదోడు' పథకం కింద బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో డబ్బులు జమచేశారు.

# సిఐడి విచారణలో విజయ్

≫ప్రధానంగా పార్టీ సోషల్ మీడియా, ఐటిడిపి అంశాలతోపాటు, తెలుగుదేశం పార్టీ స్ట్రక్చర్ విధానాలు గురించి ఎక్కువ ప్రశ్నలు సంధించారని పేర్కొన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి హోదాలో తాను పార్టీలో పని చేస్తున్నానని, అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పానని వివరించారు. తన ఫోన్ తీసుకోలేదని తెలిపారు. బీసీల సంక్షేమం చూస్తున్నామంటూ, బీసీలపై ప్రభుత్వం దాడులు చేస్తుందని ఆరోపించారు. ఇలా ఉండగా విజయ్ హాజరు నేపథ్యంలో సీఐడి కార్యాలయానికి వెళ్ళే మార్గంలో పోలీసులు ఉదయం నుండి ఆంక్షలు విధించారు. కార్యాలయానికి దూరంగానే తెదేపా శ్రేణులను ఆపేశారు. తెదేపా నేతలను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో అక్కడ పెద్దసంఖ్యలో పోలీసులు మోహరించారు.

ఈ కేసు పూర్వాపరాల్లోకి వెళితే, భారతి పేరిట సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ వీడియోకు సంబంధించిన కేసులో ఇదివరకు హైదరాబాద్‌లో విజయ్ నివాసానికి వెళ్ళిన ఏపిసిఐటి పోలీసులు అక్కడ హంగామా సృష్టించారని, విజయ్ ఇంట్లో లేకపోవడంతో చిన్నపిల్లలను, పనిమనిషిని భయ భ్రాంతులకు గురిచేశారని, పోలీసుల వైఖరిపై విజయ్ తరపున న్యాయవాది కోర్టును ఆశ్రయించడంతో న్యాయస్థానం సీఐడి పోలీసుల తీరును తప్పుపట్టింది. విచారణ చేయాలనుకుంటే ముందుగా 41(ఎ) నోటీసు జారీచేసి వెళ్ళాలని సూచించింది. దీంతో విజయ్‌పై చర్యలను తాత్కాలికంగా నిలిపేయాల్సి వచ్చింది. ఉన్నట్టుండి అదే కేసులో మళ్ళీ నోటీసులు ఇవ్వడంతో విజయ్ సోమవారం పోలీసుల ఎదుట హాజరు కావాల్సి వచ్చింది. సిఐడి సిఐ పెద్దిరాజు సహా మరో ఇద్దరు సిఐలు విజయ్‌ను విచారించినట్లు తెలిసింది.



సోమవారం విశాఖలో జరిగిన ఉక్కు ప్రజాగర్జనకు హాజరైన ప్రజలు

# ఉద్యమానికి ప్రభుత్వ మద్దతు

≫ శారు. అదేవిధంగా దేశంలో పలు రాష్ట్రాలలో సముద్ర తీర ప్రాంతాలు ఉన్నప్పటికీ విశాఖపట్నంలో ప్లాంటును ఏర్పాటు చేస్తే ఇక్కడ ఉత్పత్తి అయ్యే స్టీల్ ప్రపంచంలోని వివిధ దేశాలకు సులభంగా రవాణా చెయొచ్చన్న ఉద్దేశ్యంతో దేశంలోనే మొట్టమొదటి సముద్ర తీర ఉక్కు కర్మాగారాన్ని విశాఖలో ఏర్పాటు చేశారని ఆయన చెప్పారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్‌పరం చేయటానికి గత రెండు సంవత్సరాలుగా కేంద్రం ప్రయత్నిస్తోందని దానిని అడ్డుకోవడానికి కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు పోరాడుతున్న సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కార్మిక సంఘాల నాయకులు కలిసి సుదీర్ఘంగా చర్చించారని చెప్పారు. అప్పట్లోనే జగన్మోహన్‌రెడ్డి కార్మికులకు మద్దతు తెలియజేశారని ఇటీవల ప్రధాని మోదీ విశాఖ వచ్చినప్పుడు జరిగిన సభలో తమకు ప్రజాప్రయోజనాలు తప్ప మరే ప్రయోజనాలు లేవని స్పష్టం చేయడంతో పాటు, ప్రైవేటీకరణను నిలిపివేయాలని ప్రధానికి పలు సందర్భాలలో జగన్మోహన్‌రెడ్డి లేఖలు కూడా రాశారని అమర్నాథ్ తెలియజేశారు. స్టీల్‌ప్లాంట్ కోసం వేలాది ఎకరాలు భూమిని ఇక్కడ ప్రజలు వదులుకున్నారని, అనేకమంది నిర్వాశితులయ్యారని ఇప్పటికీ వారికి ప్లాంట్‌లో ఉద్యోగాలు లభించలేదని అమర్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ అందక అనేకమంది ప్రాణాలు కోల్పోయారని అటువంటి సమయంలో విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆక్సిజన్‌ని సరఫరా చేసి, ఉక్కు కాదు ఊపిరి అని కూడా నిరూపించుకుందని అమర్‌నాథ్ చెప్పారు. ఇటువంటి స్టీల్‌ప్లాంట్‌ను విక్రయించాలన్న ఆలోచనకు వ్యతిరేకంగా ఏ సభలోనైనా ముఖ్యమంత్రి ప్రతినిధిగా గళమెత్తి మాట్లాడుతానని అమర్ స్పష్టంచేశారు. స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు ఇంత కాలంగా చేస్తున్న ఉద్యమానికి ప్రభుత్వ మద్దతు ఉందన్న విషయాన్ని అమర్‌నాథ్ గుర్తు చేశారు.

# యుద్ధానికైనా సిద్ధంగా ఉన్నాం

## దద్దరిల్లిన ఉక్కు ప్రజాగర్జన

**గాజువాక (విశాఖపట్నం), జనవరి 30, ప్రభాతవార్త:** విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉక్కునగరం త్రిష్ణా గ్రౌండ్స్‌లో సోమవారం జరిగిన ఉక్కు ప్రజాగర్జనకు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. స్టీల్‌ప్లాంట్ కార్మికులకు, నిర్వాసితులకు న్యాయం జరుగుతుందని అంటే యుద్ధానికైనా సిద్ధంగా ఉన్నామంటూ నాయకులు ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మూడు జిల్లాల వైసీపీ ఇంచార్జి, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణమూర్తి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, పెందూర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్, మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకటరామయ్య, విశాఖ జిల్లా పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, గాజువాక జనసేన ఇంచార్జి కోనతాతారావు, మాజీ జెడి లక్ష్మీనారాయణ పాల్గొని ప్రసంగించారు. వక్తలు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కోసం 32మంది ప్రాణాలు కోల్పోయారని లాభాల బాటలో ముందుకెళ్తున్న స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ గుండెల్లో ప్రకంపనలు తెప్పించిన ఈ ప్రజాగర్జన చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఎంతోమంది కార్మికులు ఆధారపడి ఉన్న ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటపరం కానివ్వమని అవసరమైతే ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. విశాఖ ఉక్కు తెలుగోడి హక్కు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

స్టీల్‌ప్లాంట్ జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, అఖిలపక్ష నాయకులు, పోరాట కమిటీ సభ్యులు, ఉక్కు కార్మికులు, నిర్వాసితులు, కార్మిక కుటుంబాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:30/01/23

DAY - SINGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 734195
2nd Prize Rs.7000/- 24721
3rd Prize Rs.3500/-
15478 17203 39817 52818 68130
74275 80396 86544 91225 99462
4th Prize Rs.200/-
3149 4121 4617 5075 5580 6546 8300
9390 9765 9806
5th Prize Rs.100/-
0016 1642 2367 3522 3959 4294 4775
4972 5912 8629
6th Prize Rs.50/-
0022 1708 2828 5021 6492 7442 9238
0118 1761 3047 5226 6539 7678 9289
0214 1817 3053 5513 6563 7752 9389
0240 2119 3084 5593 6574 7879 9499
0337 2184 3549 5642 6617 7895 9522
0370 2198 3568 5727 6737 7965 9615
1014 2246 3744 5742 6813 8033 9662
1025 2257 3825 5942 6907 8066 9686
1038 2305 3872 6002 6908 8112 9831
1186 2382 4068 6126 7079 8299 9928
1384 2443 4090 6236 7084 8559
1464 2513 4217 6278 7259 8689
1507 2516 4474 6365 7333 8887
1530 2546 4506 6443 7344 9172
1583 2702 4673 6445 7385 9228

DAY - KUIL SERIES Dr No:172
1st Prize Rs.100000/- 336682
2nd Prize Rs.7000/- 51766
3rd Prize Rs.3500/-
06583 06942 14362 19689 65520
69896 70851 82803 83988 98594
4th Prize Rs.200/-
0301 0584 2893 3414 4284 4992 6254
8247 9435 9595
5th Prize Rs.100/-
0578 1147 2163 3836 3968 4145 4265
6539 7878 8587
6th Prize Rs.50/-
0018 1049 2651 4443 5794 7260 8613
0029 1349 2733 4473 5877 7339 8708
0069 1374 3050 4514 6056 7354 8991
0131 1435 3106 4639 6206 7500 9138
0187 1449 3114 4929 6404 7636 9212
0226 1504 3219 4978 6580 7748 9454
0279 1670 3228 5003 6598 7815 9520
0304 1886 3308 5035 6736 7826 9624
0529 1917 3336 5066 6783 7888 9861
0586 1943 3415 5115 6844 7968 9870
0659 1982 3552 5298 6863 8094
0803 1997 3575 5318 6988 8413
0841 2077 3719 5331 7121 8463
0934 2202 3800 5496 7173 8536
0956 2408 4154 5689 7234 8550

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:30/01/23

DAY - ROSA SERIES Dr No:172
1st Prize Rs.100000/- 689124
2nd Prize Rs.7000/- 63020
3rd Prize Rs.3500/-
23956 25967 27096 37867 79460
85250 88732 90815 96421 96628
4th Prize Rs.200/-
0342 2559 3986 4106 5651 8145 8555
8733 9200 9700
5th Prize Rs.100/-
1353 2222 3768 4022 4298 5135 5991
7705 7853 9619
6th Prize Rs.50/-
0221 1823 3047 4346 6524 7837 9126
0452 1913 3108 4540 6526 7983 9408
0486 1989 3163 4793 6667 8098 9597
0830 2000 3333 4848 6704 8111 9624
0917 2188 3434 4962 6748 8174 9677
1051 2195 3493 5212 6763 8218 9710
1056 2282 3577 5289 6843 8284 9884
1246 2464 3618 5328 6952 8316 9889
1268 2554 3638 5441 6979 8367 9957
1284 2650 3786 5505 7306 8378 9975
1334 2699 3813 5980 7371 8389
1364 2719 3958 5988 7436 8419
1374 2807 4292 6169 7490 8578
1590 2815 4306 6448 7535 8584
1628 3008 4312 6484 7684 9033

DAY - DEAR SERIES Dr No:172
1st Prize Rs.100000/- 539251
2nd Prize Rs.7000/- 12762
3rd Prize Rs.3500/-
02756 03411 19822 38297 41479
52621 63788 73515 82425 92503
4th Prize Rs.200/-
0501 4931 5417 5465 7815 8594 8755
9274 9401 9577
5th Prize Rs.100/-
3053 3243 3626 3637 3944 4237 5314
6523 7519 8900
6th Prize Rs.50/-
0056 1316 2785 4384 6222 8381 9398
0127 1357 2950 4458 6236 8382 9413
0242 1430 3027 4565 6383 8408 9467
0247 1466 3054 4646 6578 8424 9529
0445 1471 3267 4654 6649 8472 9551
0485 1749 3497 4783 6867 8583 9583
0607 1957 3608 5054 7020 8616 9717
0689 1984 3829 5186 7021 8692 9823
0861 2074 3834 5426 7149 8696 9835
0903 2143 4054 5615 7227 9023 9908
0934 2270 4151 5801 7281 9054
1047 2278 4244 5872 7565 9131
1126 2343 4312 5883 7848 9248
1140 2364 4326 6180 8104 9284
1267 2410 4334 6204 8210 9385

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:30/01/23

DAY - THANGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 163837
2nd Prize Rs.7000/- 44159
3rd Prize Rs.3500/-
05770 07653 09626 12627 44405
48118 76863 80567 93405 97402
4th Prize Rs.200/-
0589 3680 4278 5405 6851 7514 7767
9038 9605 9876
5th Prize Rs.100/-
1921 2612 2688 2763 3187 4126 4286
7529 7818 9809
6th Prize Rs.50/-
0055 1400 2792 4544 6460 7891 9302
0222 1458 2808 4619 6775 8016 9368
0424 1606 2971 4638 6777 8060 9390
0629 1621 3182 4649 6834 8074 9419
0641 1782 3254 4705 7036 8288 9610
0653 1923 3275 5195 7104 8307 9630
0657 1931 3489 5421 7157 8311 9704
0762 1948 3515 5469 7182 8343 9786
0855 1958 3611 5486 7221 8388 9795
0859 2041 3782 5716 7304 8444 9970
0927 2069 3809 5779 7368 8652
1179 2231 3908 5781 7403 8838
1269 2374 3928 5788 7476 8938
1349 2666 4198 5943 7679 8976
1389 2785 4342 6373 7870 9068

DAY - VAIRAM SERIES Dr No:31
1st Prize Rs.50000/- 256479
2nd Prize Rs.7000/- 94986
3rd Prize Rs.3500/-
05441 13046 22039 28338 30550
43072 68733 93559 94315 94387
4th Prize Rs.200/-
0954 2715 3919 5059 6274 7498 8063
9090 9605 9649
5th Prize Rs.100/-
0476 1113 3032 3047 3499 4938 6616
8052 9348 9819
6th Prize Rs.50/-
0142 1699 3363 5261 6812 7796 9000
0209 1704 3364 5339 6830 7846 9049
0335 1821 3651 5344 6885 7859 9180
0422 1827 3738 5408 6900 7909 9230
0534 1943 4027 5446 6929 8300 9399
0566 2098 4194 5669 7052 8348 9419
0610 2224 4207 5771 7073 8363 9442
0784 2301 4623 5792 7128 8412 9641
0831 2394 4829 5887 7190 8440 9692
0880 2433 4870 5930 7250 8521 9818
0883 2546 4878 5956 7317 8558
1185 2680 5042 6061 7370 8616
1382 2683 5137 6085 7401 8633
1607 3041 5143 6595 7540 8702
1637 3334 5180 6722 7542 8867

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:30/01/23

DAY - NALLANERAM SERIES Dr No:172
1st Prize Rs.50000/- 371128
2nd Prize Rs.7000/- 49131
3rd Prize Rs.3500/-
02228 24691 37507 48175 50248
59167 61616 65604 70004 90435
4th Prize Rs.200/-
0099 0584 3956 4952 5198 5518 6420
7312 9631 9759
5th Prize Rs.100/-
1563 2665 2980 3274 3285 3809 4208
6456 7258 7462
6th Prize Rs.50/-
0020 1326 3150 4587 5748 7652 9201
0085 1427 3230 4651 5808 7790 9205
0284 1447 3366 4778 5967 7907 9212
0297 1577 3446 4871 6203 7941 9272
0339 1656 3478 4942 6370 8048 9340
0762 1993 3557 4965 6422 8317 9526
0786 2008 3563 5004 6651 8361 9610
0910 2037 3922 5030 6686 8505 9789
0914 2148 4047 5032 6696 8515 9872
0979 2171 4090 5071 6705 8884 9888
1129 2459 4141 5166 6881 8914
1199 2897 4280 5339 7002 8986
1261 2922 4343 5450 7269 9003
1262 3064 4429 5451 7420 9067
1323 3137 4484 5689 7510 9080

DAY - MANI SERIES Dr No:31
1st Prize Rs.50000/- 583535
2nd Prize Rs.7000/- 31730
3rd Prize Rs.3500/-
21516 28501 28998 51171 56105
56862 76054 76074 79302 81795
4th Prize Rs.200/-
0191 0499 0601 0677 2504 2827 2866
3457 5040 6246
5th Prize Rs.100/-
0077 0613 1684 3473 5943 7746 7940
8503 9200 9272
6th Prize Rs.50/-
0268 2238 3285 4526 5968 7219 8858
0388 2306 3409 4569 6063 7264 9262
0603 2346 3527 4587 6134 7719 9276
0686 2393 3538 4658 6137 7795 9392
0869 2463 3568 5091 6222 8126 9423
0987 2512 3639 5109 6268 8181 9468
1058 2596 3683 5242 6318 8315 9529
1301 2629 3799 5259 6411 8469 9611
1611 2651 3817 5302 6420 8489 9733
1650 2721 4096 5412 6485 8492 9946
1792 2734 4193 5526 6507 8703
1828 2814 4232 5539 6671 8705
2115 3002 4334 5775 6787 8785
2150 3082 4467 5851 6950 8793
2227 3220 4516 5946 7179 8797

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:30/01/23

DAY - KUMARAN SERIES Dr No:172
1st Prize Rs.50000/- 445243
2nd Prize Rs.7000/- 37517
3rd Prize Rs.3500/-
01459 19819 25508 28390 37945
46197 59159 68636 71641 91535
4th Prize Rs.200/-
0674 0786 1760 3712 5293 5975 7233
7555 7637 7796
5th Prize Rs.100/-
1731 1808 1984 4588 4914 5051 5225
7646 8252 9784
6th Prize Rs.50/-
0025 0859 2390 4076 5258 6592 8682
0034 0863 2564 4151 5340 6642 8714
0083 0931 2606 4227 5363 6699 8972
0146 1001 2807 4369 5396 6722 9010
0193 1122 2868 4371 5654 6738 9018
0222 1169 3077 4472 5804 6892 9058
0360 1265 3085 4502 5809 7239 9208
0376 1302 3107 4931 5985 7366 9429
0418 1309 3109 4942 6096 7549 9531
0532 1711 3487 4959 6124 7886 9959
0558 1754 3566 4994 6179 8244
0601 1900 3592 5036 6292 8266
0624 2034 3932 5068 6320 8307
0648 2080 3967 5120 6326 8411
0661 2373 4023 5230 6383 8527

DAY - VISHNU SERIES Dr No:172
1st Prize Rs.50000/- 857758
2nd Prize Rs.7000/- 52331
3rd Prize Rs.3500/-
00158 12575 13199 30225 30912
32339 40515 42826 65821 85724
4th Prize Rs.200/-
0804 1337 2249 3096 3467 3650 4650
8075 8616 9959
5th Prize Rs.100/-
2293 3743 4476 5591 6204 6652 9102
9482 9637 9745
6th Prize Rs.50/-
0187 1352 2811 4360 5794 7173 8855
0231 1491 2835 4383 5798 7191 8987
0337 1527 2838 4407 5828 7252 9087
0646 1884 3017 4590 5883 7467 9214
0701 1925 3101 4660 5946 7475 9259
0902 2159 3115 4774 6023 7514 9405
0975 2167 3340 4890 6072 7594 9506
0981 2320 3397 4927 6377 7657 9561
1004 2369 3430 4956 6383 7681 9795
1089 2396 3661 5445 6413 7682 9897
1123 2424 3709 5481 6445 7748
1165 2524 3927 5575 6807 7812
1289 2578 3965 5602 6978 8013
1327 2588 4017 5622 7056 8549
1328 2670 4061 5789 7059 8836

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:30/01/23

DAY - SWARNALAXMI SERIES Dr No:172
1st Prize Rs.50000/- 719835
2nd Prize Rs.7000/- 87534
3rd Prize Rs.3500/-
19604 21325 32189 43525 54225
54796 65849 76641 87932 98300
4th Prize Rs.200/-
0114 1502 1670 2651 2714 3942 5087
5983 9112 9953
5th Prize Rs.100/-
0449 1588 2492 4242 4462 5506 6654
7450 8768 9336
6th Prize Rs.50/-
0105 1737 3273 4615 5568 7607 9056
0213 1749 3284 4650 6354 7778 9153
0524 1844 3572 4660 6394 7910 9171
0534 1975 3677 4757 6471 7919 9185
0575 2209 3752 4766 6565 7983 9259
0729 2249 3790 4840 6760 8090 9317
0841 2252 3793 5023 6775 8117 9455
0872 2409 3869 5128 6776 8120 9509
0906 2652 3898 5198 6876 8173 9608
1062 2929 3913 5263 6948 8383 9753
1257 2950 4136 5328 7006 8721
1354 2974 4270 5358 7009 8857
1519 3070 4286 5428 7079 8941
1657 3150 4290 5429 7325 8962
1663 3151 4607 5513 7449 9033

DAY - LION SERIES Dr No:31
1st Prize Rs.50000/- 153612
2nd Prize Rs.7000/- 31807
3rd Prize Rs.3500/-
18488 29120 29553 31416 42200
53347 64933 75446 86314 97773
4th Prize Rs.200/-
0483 1652 3501 4477 5986 7133 7343
7991 9149 9251
5th Prize Rs.100/-
1510 3173 4923 4942 5451 5598 6342
7545 9847 9987
6th Prize Rs.50/-
0015 1104 2826 4167 5441 7059 9155
0060 1256 2949 4189 5621 7150 9262
0067 1280 2954 4194 5716 7526 9284
0122 1476 3019 4224 5912 7582 9289
0163 1492 3072 4280 6060 7659 9334
0193 1642 3138 4313 6116 7862 9455
0197 1827 3239 4524 6218 7926 9468
0246 1877 3261 4574 6229 8028 9564
0247 1910 3262 4764 6397 8197 9672
0274 2075 3471 4919 6554 8414 9816
0410 2199 3541 4922 6577 8568
0437 2295 3771 5037 6646 8633
0551 2412 3899 5218 6837 8846
0987 2558 4058 5314 6935 8885
1002 2724 4059 5425 7013 8969

# అమరరాజా ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం

**చిత్తూరు, జనవరి 30 ప్రభాతవార్త:** యాదమరి మండలం మోర్ధానపల్లి గ్రామ సమీపంలోని అమరరాజా బ్యాటరీస్ ఫ్యాక్టరీలు సోమవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంతో ఫ్యాక్టరీలు మంటలు చెలరేగాయి. అమరరాజా బ్యాటరీస్ ఫ్యాక్టరీలో బ్యాటరీలు తయారు చేయడానికి ఆసిడ్‌లు ఉపయోగించడంతో మంటలకు ఆసిడ్ తోడు కావడంతో ఒక్కసారిగా భారీ మంటలు వ్యాప్తి చెందాయి. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని ప్రాథమికంగా ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్ధారించింది. అయితే ఫ్యాక్టరీలో ఈ అగ్నిప్రమాదంలో భారీ ఆస్తి నష్టంజరిగింది. అమరరాజా ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే యాదమరి పోలీసులు, చిత్తూరు ఫైర్ అధికారులు సంఘటనా స్థలం చేరుకొన్నారు. ఎస్ఐ సుమన్‌తో పాటు ఫైర్‌ఆఫీసర్ కరుణాకర్‌లు అక్కడికి చేరుకొని ఫైర్ ఇంజన్లతో మంటలనుఅర్పడానికి శాయశక్తుల ప్రయత్నించారు. అయితే మంటలు అదుపులోకి రాకపోవడం ఫ్యాక్టరీ మొత్తం మంటలు వ్యాపిస్తుం డటంతో పలమనేరు, పాకాలల నుండి హుటాహుటిన ఫైర్ ఇంజన్లు రప్పించారు. ప్రస్తుతం మూడు ఫైర్‌ఇంజన్లు మంటలను అదుపు చేస్తున్నాయి.


# ఢిల్లీకి జగన్

≫ 5.03గంటలకు విజయవాడ నుంచి ఢిల్లీ బయలు దేరింది. అయితే విమానం గాలిలోకి ఎగిరి రూట్‌లో స్టడీ అవుతున్న సమయంలో పైలెట్ సాంకేతిక కారణాలున్నట్లు గుర్తించాడు. విమానంలో ఏసీ వాల్వ్‌లో లీకేజీవల్ల సమస్య ఏర్పడినట్లు సీఎంవో అధికారులు తెలిపారు. అధికారుల సూచనల మేరకు సిఎం జగన్ తన ఢిల్లీ పర్యటన వాయిదావేసుకునితననివాసగృహానికి చేరుకున్నారు. ఈ పూటే ఢిల్లీ వెళ్లడానికి ఒక దశలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన ప్రయాణాన్ని సీఎం జగన్ ఉదయానికి వాయిదా వేసుకున్నారు. ఆయన మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు ఢిల్లీలోని లీలా ప్యాలెస్ హోటల్‌లో దౌత్యవేత్తలతో జరిగే కాన్ఫరెన్స్‌లో పాల్గొనాల్సి వుంది. సీఎంతో విమానాశ్రయ అధికారులు రాత్రి ఆయన ఢిల్లీ వెళ్ళడానికి ప్రత్యేక విమానం అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు సమాచారం అందించారు. దాంతో ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరుకున్నట్లు సమాచారం.

# కోలుకుంటున్న తారకరత్న

## శరీర అవయవాలు స్పందిస్తున్నాయి..

## లైఫ్ సపోర్టులు తగ్గించారు: రామకృష్ణ



**కుప్పం, జనవరి 30 ప్రభాతవార్త :** బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నటుడు నందమూరి తారకరత్న కోలుకుంటున్నట్లు దివంగత ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం బెంగళూరులో తారకరత్న ఆరోగ్య పరిస్థితులపై ఆయన మీడియాతో మాట్లాడారు. తారకరత్న శరీర అవయవ భాగాలైన గుండె, కిడ్నీ, లివర్ బాగానే పనిచేస్తున్నాయన్నారు. వెంటిలేటర్‌పైనే ఉన్నా కొంత మేర అతనే శ్వాస తీసుకుంటున్నాడని పేర్కొన్నారు. తారకరత్నకు లైఫ్ సపోర్ట్ సైతం కొంత తగ్గించి వైద్యులు పర్యవేక్షిస్తున్నారన్నారు. న్యూరాలజిస్ట్ వైద్య నిపుణులు దగ్గరుండి వైద్యం అందిస్తున్నారన్నారు. నారాయణ హృదయాలయకు చెందిన వైద్య బృందం సమిష్టి కృషితో బాగా పనిచేస్తున్నారన్నారు. సోమవారం మధ్యాహ్నం 1.30గంటలకు సిటి స్కాన్ చేశారని అయితే ఇంకా రిపోర్ట్ రావాల్సి ఉందన్నారు. ఈ రిపోర్ట్ రాగానే వైద్యులు తదుపరి చికిత్సలు నిర్వహిస్తారన్నారు. న్యూరాలజీకి సంబంధించిన సమస్యలనుంచి కోలుకునేందుకు కొంత సమయం పడుతుందన్నారు. తాను కూడా 1987లో ప్రమాదానికి గురై న్యూరాలజీ సమస్యలు ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. తారకరత్నను ఎక్మో ద్వారా చికిత్స అందించడం లేదన్నారు. తారకరత్న త్వరగా కోలుకోవాలని అతనికి అందరి ఆశీస్సులు ఉన్నాయని పేర్కొన్నారు. తారకరత్న కోలుకుంటుండడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. కాగా ఆదివారం రాత్రి సినీ నటుడు మంచు మనోజ్‌కుమార్ కూడా బెంగళూరు చేరుకుని తారకరత్న ఆరోగ్య పరిస్థితులపై వైద్యులతో మాట్లాడారు.

### వారం - వర్జ్యం

31-1-2023 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తె శ్రవణం
దశమి మ.02-21; రోహిణి రా.02-41
వర్జ్యం సా.06-15 ల 07-56
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

### వార్తాఫలం

**మేషం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బ్యాంకు రుణాలు మంజూరు.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. విదేశీ ప్రయాణ సూచన.

**మిథునం:** శుభ కార్యాలకు హాజరవుతారు. కుటుంబంలో ఐకమత్యం లోపిస్తుంది.

**కర్కాటకం:** అకారణంగా ఆందోళనకు లోనవుతారు. విద్యార్థులకు శుభ యోగం.

**సింహం:** సామాన్యంగా ఉంటుంది. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కన్య:** ఉత్సాహంగా గడుస్తుంది. వృధా ఖర్చులను నియంత్రిస్తారు. గృహ ప్రాప్తి.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. అనుకోని సంఘటనలు జరుగుతాయి. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఆలోచనలు ఫలిస్తాయి. వాహన యోగం.

**ధనుస్సు:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మకరం:** చిరు వ్యాపారులకు లాభం. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

**కుంభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలు. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**మీనం:** ఊహించని ఖర్చులు వచ్చిపడతాయి. భూ తగాదాలు తీరుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# శివయ్య పండుగకు సమన్వయంతో పని చేద్దాం

## అధికారుల సమీక్షలో ఇఓ సాగర్‌బాబు


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఇఓ వికె సాగర్‌బాబు

**శ్రీకాళహస్తి,జనవరి 30 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మహాశివరాత్రి తిరునాళ్ళుకు ముస్తాబౌతుంది. సోమవారం పరిపాలనా భవనంలో ఇఓ వికె సాగర్‌బాబు, ఆలయాధికారులు,ఇంజనీరింగ్ శాఖతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు టెండర్లు పిలిచిన పనులు ఎంత వరకు వచ్చాయని, సాంస్కృతిక వేదిక పనులు ఎలా నిర్వహిస్తున్నారని ఆలయం లోపల పనులు ఏవేవి పూర్తి చేసారని ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు.

సమీక్షలు చేపట్టిన పనులకు సంబంధించి ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఇఓ సాగర్‌బాబు మాట్లాడుతూ శివయ్య పండగ అందరి పండగ. ఈ పండగను మనమందరం సమన్వయంతో పని చేసి పూర్తి చేయాలని కోరారు. శివయ్య పండగ పూర్తి అయ్యే వరకు ప్రతి ఒక్కరు తమ సొంత ఇంట్లో కార్యక్రమాల్లా పూర్తి చేయాలని కోరారు.

**ఫిబ్రవరి 13నుంచి ఉత్సవాలు ప్రారంభం:**

ఫిబ్రవరి 13 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల పనులు యుద్ధ ప్రాతిపదికపై సాగుతున్నాయి. ఇప్పటికే దేవస్థానం అధికారులు పనుల నిర్వహణలో తలమునకలై ఉన్నారు. ఆలయ ఇఓ వి కె సాగర్‌బాబుకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కొత్త అయినా ఆయనా రేయింబవళ్ల నిద్రాహారాలు మాని పరుగులు తీస్తున్నారు. పనులు పూర్తి కావాలని ఇంజనీరింగ్ అధికారులు పరుగులు తీస్తున్నారు. భక్తుల బస సదుపాయాలకు, సాంస్కృతిక వేదిక రూపకల్పనతో పాటు పార్కింగ్, కొత్తగా సిసి కెమెరాల ఏర్పాటు, స్వర్ణముఖి నదిలో భక్తులకు స్నానాలు, అలాగే మరుగుదొడ్ల నిర్మాణం వేగంగా చేపట్టారు. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది పనుల్లో వేగం పెరిగింది. ఇప్పటికే దాదాపు పనులు పూర్తి కావచ్చాయని ఇంజనీరింగ్ అధికారులు ఇఓ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. గతంలో పని చేసిన ఇఓల హాయం కన్నా ప్రస్తుత ఇఓ హయాంలో ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది వేగంగా పనుల నిర్వహణలో చొరవ చూపుతున్నారు. సిబ్బంది సంఘం ఇచ్చిన మాట ప్రకారం ఎవరి పరిధిలో వారు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. 13రోజుల పాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు చురుగ్గా సన్నాహాలు చేపట్టారు. పట్టణంలోని నాలుగు మాడా వీధుల్లో గల మండపాల వద్ద శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్లు ఊరేగించే కృష్ణారెడ్డి మండపం, పెండ్లిమండపం,బేరివారి మండపం వద్ద ఆకట్టుకునే విధంగా పందిళ్ళు వేయాలని కోరారు. అయితే ట్రాఫిక్ సమస్యతో ప్రారంభానికి ముందు ఏర్పాటుకు పోలీసులు సూచించారు.. ఆలయ కార్య నిర్వహణాధికారి వికె సాగర్‌బాబు ఎప్పటి కప్పుడు చెల్లింపుల్ని చేస్తూ ఓ వైపు ఫైళ్లపై సంతకాలు మరో వైపు సమీక్షలు ఇంకొక వైపు అతిథుల్ని ఆహ్వానించే కార్యక్రమాలు ఇంకొక వైపు ఆర్‌జెసి కాబట్టి ఇతర దేవాలయాల్లో పర్యవేక్షణలో తలమునకలై ఉన్నారు.

ఇక ఇంజనీరింగ్ విభాగం పనుల్ని ఇఇ మురళీ ధర్‌రెడ్డి సారథ్యంలో రథాలు, నారదపుష్కరిణిలో తెప్పలకు సంబంధించి పరిశీలన జరుపుతున్నారు. శివరాత్రి అంటే చుట్టుపక్కల గ్రామాలకు పండగ. మరో రెండు రోజుల్లో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి. దాంతో అధికారులు ఎవరి పరిధిలో వారు పరుగులు తీస్తూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఓవైపు భారీ ఏర్పాట్లు మరోవైపు నిధుల అందుబాటును పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే విస్తృతంగా సమీక్షలు జరిపి ఏర్పాట్లును పలుమార్లు పునః సమీక్షించుకున్నారు. వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లు గురించి చర్చించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కల్గకుండా చర్యలు తీసుకున్నారు. అలాగే పోలీసు బందోబస్తుకు సంబంధించి వచ్చే సుమారు 900మంది పోలీసులతో బందోబస్తును ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు.

**సిబ్బందికి బాధ్యతల అప్పగింత:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల్ని విమర్శలు, ఆరోపణలకు అతీతంగా నిర్వహించుటకు ఇఓ వికె సాగర్‌బాబు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపధ్యంలో ఎక్కడికక్కడ సిబ్బందికి బాధ్యతలు అప్పగించారు. నిర్ణయాలు తీసుకోవటానికి సిబ్బందితో కమిటిలు ఏర్పాటు చేశారు. బాధ్యతలు తీసుకున్న సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించకుంటే వారిపై చర్యలు తప్పవని ప్రకటించారు. వచ్చిన భక్తులకు 'సుదర్శనం' ముఖ్యమని వివరించారు. ఇందుకు ప్రతి ఒక్కరు సహాకరించాలని కోరారు. కార్యాలయంలో ఫైళ్ల వేగంగా కదలటానికి ఎఇఓలు పర్యవేక్షణలో సిబ్బంది పని చేయాలని ఆదేశించారు.

సమీక్షా సమావేశంలో డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణా రెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఓ సతీష్‌మాలిక్, సూపరింటెండెంట్‌లు నాగభూషణం యాదవ్, శ్రీహరి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరి యాదవ్, సుదర్శనం, రాజేశ్వరి, సురేష్‌రెడ్డి, కిషోం రెడ్డి, వెంకటస్వామి, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, పౌరోహితుడు అర్ధగిరి స్వామి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రఘునాధ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్య దిశగా ఎపి

## గాంధీకి ఘనంగా నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ, జనవరి30, ప్రభాతవార్త ప్రతినిధి :** మహాత్మా గాంధీ ఆశించిన గ్రామీణ స్వరాజ్యానికి నిజమైన అర్థాన్నిచ్చే రీతిలో రాష్ట్రంలో పరిపాలన సాగుతుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. ఎటువంటి సంక్లిష్టమైన పరిస్థితులైనా శాంతియుతంగా, సహనంతో పరిష్కరించుకునే శక్తిని మనకు మహాత్మాగాంధీ అందించారన్నారు. ప్రజలంతా అభ్యున్నతి సాధించినప్పుడే మంచి సమాజ నిర్మాణం జరుగుతుందనే సందేశమిచ్చారన్నారు. మాటలకన్నా చేతలు ముఖ్యమన్న మహాత్ముని స్ఫూర్తితో ప్రజలంతా ముందుకు నడవాలన్నారు.

గాంధీ కలలను సాకారం చేసే రీతిలో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గాంధీజీ ఆశించిన గ్రామీణ స్వరాజ్య స్థాపనకు కృషి చేస్తున్నామన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి ట్విటరు ద్వారా జాతిపితకు నివాళిని అర్పించారు. ఇంటింటికి ప్రభుత్వ పథకాలు, గ్రామ గ్రామానికి ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. గాంధీ స్ఫూర్తితో గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేశామన్నారు. 1.50 లక్షల గిరిజనులకు 3.12 లక్షల ఎకరాల భూమి పంపిణీ, రైతుభరోసా కింద పెట్టుబడిసాయం అందిస్తున్నామని తెలిపారు. గిరిజనులకు భూమితోపాటు రైతుభరోసా క్రింద సాయం అందిస్తామన్నారు. పట్టాలు పొందిన గిరిజనులకు ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

పంటలు పండించుకునేందుకు గిరిజనులకు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. గిరిజనులకు ఫారెస్ట్ అధికారులతోపాటు కలెక్టర్లు దిశానిర్దేశం చేస్తారని సిఎం జగన్ పేర్కొన్నారు. మన గ్రామాల్లో మన ఇంటి వద్దకే వచ్చి మన తలుపు తట్టి మనకు ఏ సహాయం కావాలన్నాకూడా వివక్షకు తావు లేకుండా, లంచాలకు తావులేకుండా మనకు మంచి చేస్తున్న గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ స్థాపించి రెండేళ్లుదాటిందన్నారు. గ్రామ స్వరాజ్యం మన అందరికీ కూడా కళ్ల ఎదుటే కనిపించేవిధంగా వీరందరూ సేవలు చేస్తున్నారన్నారు. వీరి సేవలను అభినందిసూ ప్రజలంతా ఏక కాలంలో వారిని చప్పట్లు కొట్టి అభినందించడం సంతోషంగా ఉందన్నారు.

ప్రజా సంబంధిత సేవ లకు సంబంధించి ఇప్పటికి అమలులో వున్న విధానాన్ని బట్టి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. మండల కేంద్రాల్లోని తహసీల్దార్, మండల పరిషత్, వ్యవసాయ శాఖ, సహకార వ్యవస్థలపై ప్రజలు ఆధారపడాల్సి వచ్చేదన్నారు. చిన్న ధృవీకరణ పత్రానికి సైతం వారాలు తరబడాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు.. ప్రతి సచివాలయంలో 10మంది వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు అందుబాటులో ఉంటారన్నారు. సచివాలయాలు ద్వారా పూర్తి పౌరసేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు.

# రైతుల నుండి ప్రతీ దాన్యపు గింజను కొనుగోలు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్


రాజవొమ్మంగి సమావేశంలో మాట్లాడుతున్న సిపియం జిల్లా కార్యదర్శి బి.కిరణ్

**రాజవొమ్మంగి, జనవరి 30, ప్రభాతవార్త:** ప్రభుత్వం నుండి ప్రతీ దాన్యపు గింజను కొనుగోలు చేయాలని సిపియం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్ అన్నారు. సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో సిపియం మండల కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశం మండల కమిటీ సభ్యుడు మేలిన రమేష్ అధ్యక్షతన జరిగింది.

ఈసందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు మధ్యంతరంగా నిలిపివేయడం తగదన్నారు. రైతు లవద్ద ప్రతీధాన్యపు గింజను కొనుగోలు చేసి మద్ధత్తు ధరను ఇస్తామని చెప్పి ఇప్పుడు డివిజన్‌లో గల ఏడు మండలాల్లో లక్ష్యం పూర్తి అయ్యిందని కొనుగోలు నిలుపుదల చేయడం తగదన్నారు. కొనుగోలు తిరిగి ప్రారంబించకపోతే రైతులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు లోతా రామారావు, మండల నాయకులు కోండ్ల సూరిబాబు, కోసూరి అప్పలరాజు, కె.దొరబాబు, టి.శ్రీను, పుట్టా రామరాజు, పాల్గొన్నారు.

# జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే అబద్ధం

## లోకేష్ చెప్పే అబద్ధాలను ప్రజలు నమ్మరు

## టిడిపికి బిసిల గురించి మాట్లాడే అర్హత లేదు

## మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

**సచివాలయం. జనవరి 30, ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలల్లో 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లు బోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. సోమవారం తాడేపల్లి వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారనా న్నరు. బలహీన వర్గాలను మోసం చేసిన తెలుగుదేశం పార్టీకి బీసీల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. చం ద్రబాబు హయంలో బిసిల అభివృద్ధికి తీసుకున్న చర్యలపైన, జగన్ హయంలో బీసీల సంక్షేమం, అభివృద్ధికి తీసుకున్న చర్యలపైన చర్చకు సిద్ధమా అని టిడిపిని ప్రశ్నించారు. బీసీల స్థితిగతులు మారడానికి నాడు దివంగత నేత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి పునాది వేస్తే.. నేడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బిసిల అభివృద్ధి కృషి చేశారన్నారు. టిడిపి హయంలో బిసిలకు రుణాలు ఇవ్వాలంటే లంచంతో పాటు జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షణలు చేసింది నిజం కాదాని ప్రశ్నించారు. చంద్రబాబు పరిపాలనలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ఒక్క సెంట్ ఇంటి స్థలమైనా ఇవ్వలేదన్నారు. పసుపు-కుంకుమ పేరిట మోసం చేశారన్నారు. నేను ఈ మేలు చేశాను..నాకు ఓటు వేయండి అని అడిగే ధైర్యం చంద్రబాబు ఉందాని ప్రశి ంచారు. పేదల పక్షాన నిలిచిన ప్రజా నాయకుడు జగన్ అన్నారు. జగన్ సీఎం అయిన తరువాత దళారీ వ్యవస్థ లేదు, లంచాలకు అస్కారం లేదు, అర్హులైన లబ్ధిదారులందరికి పారదర్శకంగా డిబిటి ద్వారా నేరుగా పథకాలు అందుతున్నాయన్నారు. 33 లక్షల మంది ప్రజలకు ఇళ్ల పట్టాలు అందించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. రాజ్యసభ సీట్లలో 50 శాతం మంది బీసీలకు స్థానం కల్పించిన ఘనత కూడా సీఎం జగన్‌దే అన్నారు. బీసీల పట్ల జగన్‌కు ఉన్న అంకిత భావాన్ని ఎవరూ ప్రశ్నించలేరన్నారు. ఏదో ఒక అబద్దాన్ని ఇటు లోకేష్.. అటు పవన్ కళ్యాణ్ ద్వారా ప్రజల్లోకి పంపే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారని విమర్శించారు. యాత్రల ద్వారా లోకేష్ చెప్పే అబద్దాలను ప్రజలు నమ్మంన్నారు. జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే అబద్ధం అనే వాస్తవాన్ని ప్రజలు తెలుసుకు న్నారని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లు బోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు.

### 'మహిళా సాధికారత-మహిళ భద్రత ధ్యేయంగా'

# కుమారి ఆశ మాలవీయ సైకిల్‌యాత్ర

## తిరుపతిలో ఘనస్వాగతం



**తిరుపతి, జనవరి 30ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే భారతదేశం మహిళలకు అత్యంత సురక్షితమైన దేశం అనే ఇతివృత్తం చాటిచెప్పేలా మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కుమారి ఆశమాలవీయ సైకిల్‌యాత్ర చేపట్టింది. "మహిళా సాధికారత -మహిళ భద్రత ధ్యేయంగా" సైకిల్ యాత్రను ఒంటరిగానే ప్రారంభించింది. మూడవ ఏట తండ్రిని కోల్పోవడంతో తల్లి రాజుబాయి ప్రోత్సాహంతో ఫిజికల్ ఎడ్యుకేషన్ పూర్తిచేసిన, ఆశ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు అట్ మౌంటేనీరింగ్‌ను సాధించింది. తల్లి ప్రోత్సాహంతోనే సాధించడంతో మహిళలకు దేశంలో సురక్షితం ఉందని తెలియజేయడానికి సైకిల్ యాత్ర చేపట్టడం జరిగిందన్నారు.

సోమవారం సైకిల్‌యాత్ర తిరుపతి నగరానికి చేరుకోవడంతో జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, అదనపు ఎస్పీలు వెంకటరావు, విమలకుమారి, డిఎస్పీలు సురేంద్రరెడ్డి, కాటమరాజు, నాగ సుబ్బన్న, నరస్ప తిరుపతి జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.

ఈ యాత్ర 7 రాష్ట్రాల మీదుగా 8,200 కిలో మీటర్లు కొనసాగింది. 91వ రోజు పూర్తిచేసుకుని ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా తిరుపతిలో అడుగుపెట్టడంతో చాలా సంతోషకరమని పోలీసు అధికారులు అభినందించారు. ఆధునిక యుగంలో పురుషులతో సమానంగా మహిళలు కూడ అన్ని రంగాల్లో ధీటుగా రాణిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

## అనుభవ పశువైద్య చింతామణి బహూకరణ



**తిరుమల, జనవరి 30ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మవ్యాప్తిలోభాగంగా దేశవ్యాప్తంగా తిరుమల తిరుపతి దేవస్థానం గుడికో గోమాత కార్యక్రమం చేపట్టి, గోమాత పూజచేయడం వల్ల సకల దేవతలకు పూజలుచేసినట్లేనని విస్తృత ప్రచారం సాగిస్తోంది. గోమాతకు విశిష్ట స్థానకల్పించి, ప్రతి గుడిలో, ఇంటా గోమాతలను కాపాడాలనే నినాదంతో యుగతులసీ చైర్మన్ కె.శివకుమార్ కృషి చేస్తున్నాడు. ఇందులో భాగంగానే పశువైద్యానికి, గోసంరక్షణకు సంబంధించిన విజ్ఞాన సర్వస్వంగా భావించే అరుదైన ఈ గ్రంథాన్ని సేకరించి టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డికి అనుభవ పశువైద్యచింతామణి బహుకరించారు. సోమవారం తిరుమలలోని ఇఓ కార్యాలయంలో శివకుమార్‌అందజేశారు. 1952లో అభినవ సహదేవ యేజెళ్ళ శ్రీరాములు రచించిన పశువైద్యచింతామణి గ్రంధాన్ని యుగతులసీ చైర్మన్ డిజిటలైజ్ చేయడంతోబాటు అన్ని భాషల్లో అనువదించి, త్వరలోనే పునర్ముద్రిస్తామని చెప్పారు.

## వెంకన్న సేవలో యదుగిరి యతిరాజ నారాయణ రామానుజ జీయర్



**తిరుమల, జనవరి 30ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామిని సోమవారం ఉదయం యదుగిరి యతిరాజ్ మఠం పీఠాధిపతి యదుగిరి యతిరాజ నారాయణ రామానుజ జీయర్ స్వామి దర్శించుకున్నారు. శిష్యులతో కలసి వచ్చిన స్వామికి ఆలయం మహద్వారం వద్ద ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు ఎఇఓ రవి, శ్రీనివాస్, పార్‌పత్తేదారు తులసీప్రసాద్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేదవిశ్వవిద్యాలయం ప్రాంగణం మరింత ఆహ్లాదకరం

**తిరుమల,జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో ఉన్న అన్ని వేదపాఠశాలలకు తలమానికంగా తిరుపతిలోని ఎస్వీ వేదవిశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దే దిశగా మరింత ఆహ్లాదకరంగా ఉండేలా చూడాలని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తికి సూచించారు. వేదవిశ్వవిద్యాలయం ప్రాంగణంలో యజ్ఞవృక్షవాటిక, ఋషుల శిల్పాలతో కూడిన శిలావనం, ఔషధమొక్కలతో ధన్వంతర వనం, నవగ్రహవాటిక, నక్షత్రవనం, తామరచెరువు వంటి వినూత్నమైన అంశాలతో పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పెంపొందించే అవకాశం కలుగుతుంది. దీనివల్ల వేదవిశ్వ విద్యాలయం ప్రాంగణం మరింతగా వేదసారాన్ని తెలియజెప్పేలా దోహదపడుతుందన్నారు. టిటిడి జెఇఓ సదాభార్గవి, వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి రాణిసదాశివమూర్తితో కలసి టిటిడి ఇఓ ధర్మారెడ్డి విశ్వవిద్యాలయం ప్రాంగణాన్ని తనిఖీ చేశారు.

# దివ్యాంగులకు ప్రత్యేక వాహనాలు

## ఎఎన్‌యులో ఎకోఫ్రెండ్లీ రవాణాకు శ్రీకారం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి30, ప్రభాతవార్త:** వివిధ అవసరాల నిమిత్తం వర్సిటీకి వచ్చే దివ్యాంగులకు, వృద్దులకు సౌకర్యవంతంగా ఉండేలా వర్సిటీ ఎకోఫ్రెండ్లీ బ్యాటరీ వాహనాలను ఏర్పాటుచేసింది. ఈ వాహనాలను వీసి ఆచార్య పి.రాజశేఖర్ సోమవారం ప్రారంభించారు. కమ్యునిటీ సోషల్ రెస్పాన్సిబులిటీ విభాగం సహకారంతో సుమారు రూ.14లక్షలు వెచ్చింది ఈవాహనాలు కొనుగోలు ఏర్పాటుచేశారు. కోయంబత్తూర్ నుంచి ఈ వాహనాలను తెప్పించారు. వర్సిటీలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలలో భాగంగా ఎకోఫ్రెండ్లీ వాహనాలను అందుబాటులోకి తెచ్చారు. ఈ కార్లు ఉదయం 10గం. నుంచి వర్సిటీ మెయిన్ గేట్ వద్ద అందుబాటులో ఉంటాయి. వృద్దులు, దివ్యాంగులు వర్సిటీలోకి వచ్చేటప్పుడు వాటిని వినియోగించుకోవచ్చు. మెయిన్ గేట్ నుంచి పరిక్షాభవన్, వసతిగృహాలు, దూరవిద్యా కేంద్రం, ప్రిన్సిపాల్స్ కార్యాలయాలు వంటి ప్రాంతాలకు వెళ్లేందుకు వెసులుబాటు ఉంటుంది. విద్యా సంబంధ విషయాలలో ముందున్న వర్సిటీ సామాజిక సేవల్లో కూడా ఉన్నత స్థానానికి చేరుకోవాలనే ఆకాంక్షతో ఇటువంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు వీసి రాజశేఖర్ పేర్కొన్నారు.

కాగా వర్సిటీలో ఇప్పటికే సాయంత్రం సమయంలో వర్సిటీ నుంచి గుంటూరు, విజయవాడలకు విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యాన్ని వర్సిటీ కల్పించింది. అలాగే విద్యార్థులకు ఆరోగ్యానికి ఆల్కలైన్ వాటర్ సౌకర్యాన్ని నిన్ననే ప్రారంభించింది. వీటి ద్వారా విద్యార్థులకు మెరుగైన సేవలు అందించే యూనివర్సిటీల్లో నాగార్జున యూనివర్సిటీ ముందుంటుందని పలువురు అధికారులు, ఉద్యోగులు వీసి ఆచార్య రాజశేఖర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.


బ్యాటరీకారును ప్రారంభిస్తున్న వీసి ఆచార్య రాజశేఖర్

ఈవాహనాలు ట్రాన్స్‌పోర్ట్ విభాగం పర్యవేక్షణలో నడవనున్నాయి. ఈ కార్యక్రమంలో సైన్స్, ఫార్మశీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య గంగాధరరావు, ఆచార్య ప్రమీళారాణి, ఓఎస్‌డి సునీత, పాలకమండలి సభ్యులు, సిఎస్‌ఆర్ కోఆర్డినేటర్ ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, పీజీ, యూజీ పరీక్షల కోఆర్డినేటర్‌లు ఆచార్య ఉదయకుమార్, ఆచార్య సంధ్యాకోల్, దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ డా॥నాగరాజు, పీజీ అడ్మిషన్ల డైరెక్టర్ హరిబాబు, ఆచార్య ఎస్.మురళీమోహన్, సిఎస్ఆర్ ప్రోగ్రాం అధికారి డా॥ఎం.వి.రమణ, ఇంజనీర్ కుమార్‌రాజు, డి.ఇ.ఇ కంకణాల సుబ్బారావు, సిఇ నర్సారెడ్డి, ఏసిఇ రెడ్డి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.


# ఇటు నిత్య కల్యాణం, అటు మృత్యుంజయ అభిషేకాలు

**శ్రీకాళహస్తి, జనవరి 30 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణమో స్వామి అమ్మవార్ల మహత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది.

ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవీత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.



**మృత్యుంజయునికి షోడషాభిషేకాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం ప్రత్యేకాభి షేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు. ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు.

# దశలవారీగా ఎస్వీయూ పరిధిలోకి దేశంలోని వేదపాఠశాలలు

## ఒకే రకమైన పాఠ్యాంశాలకు కార్యాచరణ

## వేదవిద్య సదస్సులో టిటిడి ఇఓ ధర్మారెడ్డి



**తిరుమల,జనవరి 30ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం పరిధిలోనికి దేశంలోని అన్ని ప్రైవేటు,ప్రభుత్వ వేదపాఠశాలలు దశలవారీగా తీసుకువచ్చే ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇందుకు వేదపాఠశాలలకు చెందిన ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. తద్వారా మన ప్రాచీన జ్ఞానాన్ని ముందుకు తీసుకెళ్లడానికి బలమైన పునాది" అవుతుందని వెల్లడించారు. టిటిడి వేదపాఠశాలలన్నింటిలో ఒకే రకమైన పాఠ్యాంశాలు కలిగి ఉండేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయంకు అనుబంధంగా ఉండేలా తీసుకువస్తామన్నారు. వేద విద్య, పరిపాలన అంశాలపై సోమవారం ఎస్వీ వేదవిశ్వవిద్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో టిటిడిజెఇఓ సదాభార్గవి, వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి రాణిసదాశివమూర్తితో కలసి టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ వేదవారసత్వాన్ని, విజ్ఞానాన్ని భావితరాలకు అందించేందుకు వేదవిశ్వవిద్యాలయం, వేదపాఠశాలల వేదపండితులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి వేదపాఠశాలలన్నింటిలో ఒకే రకమైన పాఠ్యాంశాలు కలిగి ఉండేలా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు.

వేదపాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి అకడమిక్ బాడీని ఏర్పాటుచేసి, నెలవారీగా సమావేశాలు నిర్వహించాలని ఇఓ ఆదేశించారు. ఒక్కోడీన్‌కు ఒక్కో సంస్థను కేటాయించి, టిటిడి వేదపాఠశాలలన్నింటినీ తనిఖీ చేయాలని ఉపకులపతిని కోరారు. దీనివల్ల ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించవచ్చని ఇఓ సూచించారు. అంతకుముందు ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం, టిటిడి ఆధ్వర్యంలో నడిచే అన్ని వేదపాఠశాలల ప్రిన్సిపాళ్లు పాఠశాలల్లోని విద్యార్థులు బోధన సిబ్బంది అవసరాలు, మౌళిక సదుపాయాలు, ఖాళీగా ఉన్న పలు శాఖల భర్తీలు తదితర సమస్యలను ఇఓ ధర్మారెడ్డికి వివరించారు. ఈ సమీక్షలో ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రాధేశ్యామ్, డిఇఓ భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ ఇఓ గోవిందరాజన్, టిటిడిలోని అన్ని వేదపాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఇఇ మల్లికార్జునప్రసాద్ పాల్గొన్నారు.

వార్త

కవులూ రచయితలూ బతికినంత కాలం చచ్చినట్లు పడుండి, చనిపోయిన తర్వాత బతకడం ప్రారంభిస్తారు.

-ముని మాణిక్యం

# ఆర్థిక విధానాలపై ఆత్మపరిశీలనేది?

భారత్ ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేన్నట్లు, ఇది మరింత దిగజారే అవకాశాలున్నట్లు ఆర్థికనిపుణుల అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అటుకేంద్రం, ఇటు రాష్ట్రాలు అప్పులఊబిలో దిగబడిపోతున్నాయి. రానురాను పరిస్థితి మరింత విషమించే అవకాశాలున్నట్లు ఆర్థిక నిపుణులు చేస్తున్న హెచ్చరికలను పాలకులు పరిగణనలోకి తీసుకుంటున్నట్లు కన్పించడంలేదు. దేశ వ్యాప్తంగా రాష్ట్రాల పరిస్థితి పరిశీలిస్తే అప్పుల్లో పంజాబ్ అగ్రస్థానంలో ఉంటే, రాజస్థాన్ రెండోస్థానంలో, ఆంధ్రప్రదేశ్ ఐదోస్థానంలోనూ, చివరి స్థానంలో కర్ణాటక ఉన్నట్లుచెప్తున్నారు. భారతేకాదు ప్రపంచవ్యాప్తంగా కూడా అనేక దేశాలు రుణభారంతో క్రుంగిపోతున్నాయి. యేడాదియేడాదికి అప్పులు పెరిగిపోతున్నాయి. 2019తో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా దాదాపు ముప్ఫై శాతంపైగా పెరిగినట్లు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నివేదికలో వెల్లడించింది. అయితే కొవిడ్ సంక్షేమ సమయంలో ప్రపంచవ్యాప్తంగా దేశాలు ఆదాయాలను మించి భారీగా అప్పులు చేయాల్సి వచ్చింది. అభివృద్ధి చెందిన దేశాల్లో దాదాపు నలభైవరకు అధికరుణభారాన్ని మోస్తున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా వరుసగా కొవిడ్ విజృంభణతో ప్రభుత్వాలపై పెనుభారం పడింది. ప్రజారోగ్య సంరక్షణకు, పేదల ఆర్థికఅవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో వ్యయం ఊహించిన దానికంటే రెండురెట్లుగా పెరిగిపోయింది. 2018నాటికి జిడిపిలో 70.44 శాతం ఉన్న రుణభారం 2022 నాటికి 90.6శాతానికి చేరుకున్నది. ఇందులో కేంద్ర రుణాలు 60శాతం కాగా మిగిలినది రాష్ట్రాలవి. దేశంలో సగానికిపైగా రాష్ట్రాలు అప్పులో కూరుకుపోయాయని రిజర్వుబ్యాంకు నివేదికలు వెల్లడిస్తున్నాయి. 2019 మార్చి నాటికి రాష్ట్రాలు చెల్లించాల్సిన అప్పులు దాదాపు 48 లక్షల కోట్లుకాగా మొన్న 2022 నాటికి డెబ్భైలక్షల కోట్లకుపైగా చేరుకున్నాయి. ఇలాగే కొనసాగితే తీవ్ర ఆర్థికమాంద్యానికి దారితీస్తుందని మొన్న ప్రధానితో జరిగిన సమావేశంలో ఉన్నతాధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇక తెలుగు రాష్ట్రాలపరిస్థితికి వస్తే ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ పరిస్థితి తీవ్రఆందోళనకరంగా ఉంది. రాబడి కన్నా ఖర్చు పెరిగిపోతుంది. ఆదాయ, వ్యయాల మధ్య ఉన్న అంతరాయం పూడ్చేందుకు పాలకులు మితిమీరిన అప్పులు చేస్తున్నారు. ఇంకొకపక్క ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మరొకపక్క నిర్మాణాత్మక అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడిపోతున్నాయి. పిట్టను కొట్టా పొయ్యిలో పెట్టా అన్నట్లు నెలనెలా జీతభత్యాలు చెల్లించడమే గగనమైపోతున్నది. ఒకటో తేదీ వస్తున్నదంటే జీతాల డబ్బుకోసం వెతికి ఏఖాతాలో ఉన్నా వెనకా ముందు ఆలోచించకుండా తెచ్చి సరిపెడుతున్నారు. ఇక అప్పిచ్చువారు ఎక్కడున్నారా అని వెతుకుతున్నట్లుగా ప్రభుత్వాల పరిస్థితిఉంది. అప్పులు ఇచ్చేపెద్దలు ఎలాంటి నిబంధనలు విధించినా అప్పులు పుట్టడమేమహాభాగ్యంగా భావించి వాటిని అంగీకరిస్తున్నారు. యేటా ఈ అప్పులకు వేలాది కోట్ల రూపాయలు వడ్డీ రూపేణా చెల్లించాల్సి వస్తుంది. మరొకపక్క కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆదాయాన్ని పెంచుకోవడంకోసం అన్నింటిపై పన్నులు వేస్తున్నారు. తాగే విస్కీపైన, చూసే సినిమాపైన పన్నులు పెంచడానికి ఏమాత్రం వెనుకాడడంలేదు. ఇటు ప్రత్యక్ష పన్నుల్లోనూ, అటు పరోక్ష పన్నుల్లోనూ తెలుగు రాష్ట్రాలే అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. వాహన పన్నులు, భూముల రిజిస్ట్రేషన్ పన్నులన్నీ ఎప్పటికప్పుడు పెంచుకుంటూనే ఉన్నారు. కొత్త పన్ను గూర్చి మార్గాన్వేషణ నిరంతరం జరుగుతూనే ఉంది. ఇప్పుడు ఎసిడి అంటూ విద్యుత్ వినియోగదారులపై డిపాజిట్లభారం మోపుతున్నారు. పెరిగిన ధరలతో అటు వ్యవసాయరంగం, ఇటు పారిశ్రామిక రంగాలకు కోలుకోలేని దెబ్బతగులుతుంది. వేలాది పరిశ్రమలు మూతపడ్డాయి. గత రెండేళ్లలో క్రిమిసంహారక మందులు, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పెట్టుబడులు ఎక్కువై, గిట్టుబాటుకాక వందలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇక కేంద్ర పాలకులు పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలతో ప్రజానీకం జీవనం దుర్భరమవుతున్నది. బతుకుభారం మోయలేనంత అసాధ్యంగా పెంచివేస్తున్నారు. ఈ ఆర్థిక భారంతో సామాన్యుల రాబడి మూడుపూటల తిండితినేందుకు సరిపోవడం లేదు. పేద, మధ్యతరగతి వర్గాల్లో కొనుగోలుశక్తి నశించి పొదుపు అదృశ్యమై సంపదంతా సంపన్నవర్గాల జేబుల్లోకి చేరిపోతుంది. అప్పుల్లో కూరుకుపోతున్నామని బాధ్యత కలిగిన నాయకులు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి పన్నులు పెంచక వేరే మార్గం లేదనే పాలకులవాదనను పరిశీలించాల్సిందే. మారుతున్న పరిస్థితులు, అవసరాలు పెరుగుతున్న ఖర్చుల రీత్యా ముఖ్యంగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు ఆదాయం పెంచుకోవాల్సిందే. కానీ అవి ప్రజలకు మోయలేని భారం కాకూడదు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసంప్రవేశపెడుతున్న పథకాలవిషయంలో పాలకులు పునరాలోచించాలి. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ముఖ్యమైన ప్రభుత్వశాఖల్లో నిజాయితీ పరులైన అధికారులను నియమిస్తే రెవెన్యూ రాబడులు మరింతగా పెరిగే అవకాశం ఉందని ఆర్థికనిపుణులే అంటున్నారు. అప్పులు చేయడంకంటే అనవసరపు ఖర్చులు తగ్గించుకొని నిర్మాణాత్మకమైన అభివృద్ధి కార్య క్రమాలు చేపడితే తప్ప ఎన్నివేల కోట్ల అప్పులుతెచ్చినా, మరెన్ని వేల కోట్లరూపా యలు పన్నుల రూపంలో ప్రజ లపై భారం మోపినా ఆర్థిక సంక్షోభం నుండి బయట పడే అవకాశాలు లేవు. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ రూపకల్పన చేస్తే కొంతలోకొంతయినా ఈ నష్టాల ఊబి నుండి బయటపడగలుగుతారు.

మర్రి విత్తనమంత చిన్న పద్యంలో మహావృక్షమంత అనుభవాన్ని ఇవ్వగలవాడు మహాకవి.



బైరన్

రచయితల సంఖ్య పెరిగే కొద్దీ పాఠకులు సోమరులుగా మారడం సహజం.



గోల్డ్‌స్మిత్

## ప్రజావాక్కు



### సి.బి.ఐ.విచారణ జరపాలి!

**నకిలీ నోట్ల** కుంభకోణంలో పట్టుబడిన వైకాపా నాయకురాలు రసపుత్ర రజని గారిని బొందిలి కార్పొరేషన్ డైరెక్టర్ పదవి నుంచి తొలగించారు. అయితే ఆవిడ ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే నిరుద్యోగులకు ఉద్యోగాలుఇప్పిస్తానని, ఇంకా అనేక మోసాలకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఆవిడకు ఆదర్శ మహిళ పురస్కారం అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించారు. పాలకపార్టీ మీడియాలో విశేష ప్రాచుర్యం కల్పించారు. పాలకపార్టీ పెద్దల సహాయ సహకారాలు లేకుండా అనేక నేరాలకు పాల్పడటం ఒక మహిళకు అసాధ్యం! పదవి నుంచి తొలగించారు కానీ ఆవిడపై కేసులు నమోద చేసి విచారణ జరిపించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. నేరాల తీవ్ర దృష్ట్యా ఇప్పటివరకు వచ్చిన, వస్తున్న ఆరోపణలపై సి.బి.ఐ విచారణ జరిపించాలి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కీలక పదవుల్లో ఉన్న నేతల మోసాలు బహిర్గతం కావడం అధికార పార్టీకి కోలుకోలేని దెబ్బ.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### ఇసుక ప్రహసనం!

**రాష్ట్రంలో** ఇసుక సరఫరాపై అధికారంలోకి వచ్చిన నాటి నుంచిపాలకుల ఆర్భాటప్రచారం శృతిమించిపోయింది. అంతా పారదర్శకం, అవకతవకల్లేవు. అందరికీ అందుబాటులో ఇసుక అంటూ వారం వారం చిట్‌ఫండ్ కంపెనీ లెక్కన ప్రకటనలు గుప్పిస్తున్నారు. అయితే గత ఆరు నెలలుగా ఇసుక అమ్మకం డబ్బు ప్రభుత్వ ఖజానాకు చేరని వైనం పత్రికల్లో వచ్చింది. దీనిపై పాలకుల్లో ఉలుకూ పలుకూ లేదు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా నదీగర్భాల నుంచి అర్ధరాత్రివరకు అక్రమ తవ్వకాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. పాలక పార్టీలోనే ఈ అక్రమ దందాల్లోకొట్లాటలు వెలుగు చూస్తున్నాయి. గత ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేసి, బడాయి కబుర్లు చెప్పిన పెద్దలు ప్రస్తుత దుస్థితిపై పెదవి విప్పాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పాఠశాలల్లో పర్యవేక్షణ అవసరం

**ప్రభుత్వ** పాఠశాలలను పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన అవసరంఉంది. చాలాచోట్ల ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మార్చుతున్నారు. మద్యం సేవించి విలువైన పాఠశాల సామాగ్రిని ధ్వంసం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసులు చర్యలు తీసుకొని విద్యాలయాల పటిష్టతను కాపాడాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### అందరూ సహకరించాలి!

**వై.ఎస్.వివేకానందరెడ్డి** హత్యలో నిజం బయటకు రావాలని ఆరోపణలు ఎదుర్కొంటున్నఅవినాష్‌రెడ్డి, ముఖ్యమంత్రితోసహా ఆయన బంధువర్గం మొత్తం కోరుకుంటున్నారు. ఇప్పటికే హత్య జరిగి నాలుగు సంవత్సరాలు కావస్తున్నది. అనేక అడ్డంకులతో కేసు విచారణ ముందుకు సాగని పరిస్థితుల్లో కోర్టు ఆదేశాల మేరకు కేసు విచారణ పక్క రాష్ట్రానికి బదిలీ అయింది. ఈ పరిణామం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా వివేకానంద రెడ్డి బంధువుల కాల్ డేటా మొత్తం లోతుగా విచారిస్తే వాస్తవం బయటకు వస్తుంది. అందుకు సంబంధించిన వారందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి హత్యలో వారి ప్రమేయం లేదని, హంతకులను కాపాడే ప్రయత్నం జరగలేదని నిరూపించుకోవాలి.

-కె.కోటేశ్వరరావు, విశాఖపట్నం

### టిఆర్టీ నోటిఫికేషన్‌పై ఆశలు

**ఎనభైవేల** ఉద్యోగాల్లో భాగంగా ఇప్పటికే వివిధ ఉద్యోగాలకి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వడం నోటిఫికేషన్లు జారీకావడం జరుగుతుంది. కానీ టెట్‌ముగిసి ఎనిమిదినెలలు అవుతున్నా ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి టిఆర్టీ నోటిఫికేషన్ జారీకి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకపోవడం వల్ల నాలుగు లక్షల మంది అభ్యర్థులు నిరాశలోఉన్నారు. టీచర్లపదోన్నతులు బదలీలప్రక్రియ రాబోయే 40 రోజుల్లో పూర్తి చేసిన తర్వాత మళ్లీ కొత్తగా టీచర్ల ఖాళీలు వివరాలు వెల్లడిఅవుతాయి. కొత్తఖాళీలకు మార్చ్ లేదా ఏప్రిల్‌లో ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తే మేలో టిఆర్టీ నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఎక్కువ ఉంది. గత సంవత్సరంక్రితం ఆర్థికశాఖ అనుమతికోసం 9600 పోస్టులతో విద్యాశాఖ అధికారులు ఫైల్‌పంపినారు. ఆఫైల్ ఇప్పటికీ పెండింగ్‌లోఉంది.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

### టెట్ నిర్వహించాలి

**తెలంగాణ** ప్రభుత్వం ఇదివరకు చాలా వరకు నోటిఫికేషన్లను ఇవ్వడంజరిగింది. కావున అదేవిధంగా మరో టెట్‌ను నిర్వహించాల్సిన అవసరంఉంది. డిఎస్సీ, గురుకులాలకు సంబంధించి టిజిటి, పిజిటి రాయాలంటే ఖచ్చితంగా టెట్ అవసరం. కాబట్టి ఎన్‌సిఆర్‌టి ప్రకారం టెట్ అనేది సంవత్సరంగాను రెండుసార్లు నిర్వహించాల్సిఉంటుంది. కానితెలంగాణఏర్పడినతర్వాత టెట్‌ను 2016, 2017, 2022 మాత్రమే నిర్వహించింది. దీనివలన చాలా మంది అభ్యర్థులు క్వాలిఫై కానీ వారు ఉన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మరోసారి టెట్ నిర్వహించాలి.

-దేవులపల్లి రమేశ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# మూడు ఈశాన్య రాష్ట్రాలు దక్కేది ఎవరికి?

**ఎన్నికలు జరుగుతున్న మూడు ఈశాన్యరాష్ట్రాలలో త్రిపురలో మరొకసారి అధికారాని నిలబెట్టుకొని మేఘాలయ, నాగాలాండ్‌లో బలం పెంచుకోవాలని భారతీయ జనతాపార్టీ ప్రయత్నిస్తుంది. త్రిపురలో తిరిగి అధికారం చేజిక్కించుకోవాలని కమ్యూనిస్టులు మేఘాలయ, నాగాలాండ్‌లో స్థానిక ప్రాంతీయ పార్టీలు తమ ప్రాబల్యాన్ని నిలుపుకోవడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. త్రిపుర, మేఘాలయలో తృణమూల్ కాంగ్రెస్ కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతుంది. కానీ ఈ మూడు రాష్ట్రాలలో ఏక ఒక్క రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ తన పూర్వపు బలాన్ని సాధించి నిర్ణయాత్మక శక్తిగా మారే అవకాశం లేకపోవచ్చు.**



డాక్టర్ తిరునాహరి శేషు

భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాలు గిరిజన సంస్కృతికి సంప్రదాయాలకు నిలయాలు. భారత్‌కి సరిహద్దు రక్షణ భాగస్వామ్య ప్రాంతాలేకాదు చిన్న రాష్ట్రాలు కావడం వలన రాజకీయ అస్థిరతకు మారుపేరుగా మారిపోయినాయి. ఎనిమిది కీలకమైన ఈశాన్య రాష్ట్రాలు ఒక్కోక రాష్ట్రం ఒక్కొక్క ప్రత్యేకతను కలిగినవే. జనాభా జనసాంద్రత తక్కువగా ఉన్నా, అభివృద్ధిలో వెనుకబడి ఉన్నా, రాజకీయాలకు రాజకీయ పార్టీలకు మాత్రం ఈ ప్రాంతంలో కొదవలేదు. అసాంలో తరుణ్‌గోగోయ్, సిక్కింలో పవన్‌కుమార్ చామ్లింగ్, మేఘాలయ నుండి పిఏ సంగ్మ, నాగాలాండ్‌లో ఎస్‌ఏ జమీర్, త్రిపురలో మాణిక్ సర్కార్, అరుణాచల్ ప్రదేశ్‌లో గెగాంగ్‌అపాంగ్, మణిపూర్‌లో లాల్ తన్వాలా లాంటి వారు ఈశాన్య రాష్ట్రాల నుండి భారతదేశ రాజకీయాల్లో తమ ప్రత్యేకతను నిలబెట్టుకున్నవారే. ఒకనాడు కాంగ్రెస్‌కి కంచుకోటగా ఉన్న ఈశాన్యరాష్ట్రాల్లో నేడు ఏఒక్క ఈశాన్య రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని దయనీయస్థితిలోకి వెళ్లిపోయింది. 2014లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈశాన్య రాష్ట్రాలలో బిజెపి బలం పుంజుకుంటుందనే చెప్పాలి. అసొం, త్రిపుర, మణిపూర్‌లలో బిజెపి సొంతంగా అధికారంలోకి వచ్చింది. అలాగే అరుణాచల్‌ప్రదేశ్ సిక్కిం, నాగాలాండ్, మేఘాలయంలో సంకీర్ణ భాగస్వామ్యం పార్టీగా వ్యవహరిస్తుంది. మిజోరంలో జోరాం తుంగ నాయకత్వంలోని మిజో నేషనల్ ఫ్రంట్ అధికారంలో ఉన్నప్పటికీ ఆపార్టీ కూడా ఎన్‌డిఏ భాగస్వామ్య పక్షంగా ఉండటంతో ఈశాన్య రాష్ట్రాలపై బిజెపి పూర్తిస్థాయిలో పట్టు సాధించింది అనే చెప్పాలి. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు ప్రభుత్వఏర్పాటులో కీలక భాగస్వామ్య పార్టీలుగా మారి రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ శాసనసభ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 2న ఎన్నికల ఫలితాలు వెల్లడికాబోతున్నాయి. త్రిపురలో భారతీయ జనతాపార్టీ అధికారంలో ఉంటే మిగతా రెండు రాష్ట్రాలైన మేఘాలయ, నాగాలాండ్‌లో భారతీయ జనతాపార్టీ సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామ్యపక్షంగా కొనసాగుతుంది. కాబట్టి ఈ మూడు రాష్ట్రాలను తిరిగి బిజెపి, బిజెపి భాగస్వామ్యపక్షాలు నిలబెట్టుకుంటాయా లేక త్రిపురలో లెఫ్ట్‌ఫ్రంట్ మేఘాలయలో తృణమూల్ కాంగ్రెస్ పాగా వేయబోతున్నాయా అనేది ఎన్నికల ఫలితాలు తేల్చబోతున్నాయి. మూడు ఈశాన్యరాష్ట్రాలకు జరుగుతున్న ఎన్నికలలో త్రిపుర శాసనసభ ఎన్నికలు రాజకీయ ప్రాధాన్యత గల ఎన్నికలుగా భావించాలి. ఎందుకంటే 2018లో జరిగిన త్రిపుర శాసనసభ ఎన్నికలలో పాతికేళ్ల వామపక్ష పాలనకు తెరదించి బిజెపి అనూహ్య విజయం సాధించింది. వరుసగా 20 సంవత్సరాలు త్రిపురకు ముఖ్యమంత్రిగా పనిచేసిన మాణిక్‌సర్కార్ నిరాడంబరత, అవినీతిరహిత పాలన అందించినా 2018 త్రిపుర శాసనసభ ఎన్నికలలో ఓడిపోరాటాన్ని కమ్యూనిస్టుపార్టీ జీర్ణించుకోలేపోతుంది. త్రిపురలో కమ్యూనిస్టులు సుదీర్ఘకాలం అధికారంలో ఉండటం వీరి పాలనాకాలంలో త్రిపుర పెద్దగా అభివృద్ధి చెందకపోవడం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడకపోవడంతో యువతలో ఏర్పడిన సంతృప్తి గిరిజనులలో పట్టుకోల్పోవడంతో కమ్యూనిస్టులకు త్రిపురలో అనూహ్య ఓటమి ఎదురైంది. 2018 ఎన్నికలకు ముందు త్రిపురలో ఒక కౌన్సిలర్‌కానీ వార్డు మెంబర్ కానీ లేని బిజెపి శాసనసభ





ఎన్నికలలో మొత్తం 60శాసనసభ స్థానాలకుగాను 36 స్థానాలలో జయకేతనం ఎగురవేసి అధికారంలోకి రావటం సంచలనమే కానీ ఈ ఐదు సంవత్సరాల బిజెపి పాలనలో ముఖ్యమంత్రి బ్లిపవదేవ్ పేలవ పనితీరు పార్టీలో చెలరేగిన అసమ్మతి భాగస్వామ్య గిరిజన పార్టీ ఐ.పి.ఎఫ్.టితో సఖ్యతను కొనసాగించలేకపోవడంతో ముఖ్యమంత్రిని మార్చినా త్రిపురలో బిజెపి పరిస్థితి మెరుగుపడలేదు. కొత్త ముఖ్యమంత్రి మాణిక్ షా కూడా పరిస్థితిని చక్కదిద్దలేకపోయినారు. బిజెపి భాగస్వామ్యపక్షమైన గిరిజన ప్రాంతాలలో ప్రాబల్యం గల ఇండిజీనియస్ పీపుల్స్‌ఫ్రంట్ ఆఫ్ త్రిపుర ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడం బిజెపి విజయ అవకాశాలను దెబ్బతీసే అవకాశం ఉంది. ఎలాగైనా త్రిపురలో గెలిచి దేశంలో తన ఉనికిని కాపాడుకోవాలని కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకుని గెలుపుకోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. గ్రేటర్ తిప్రాల్యాండ్ నినాదంతో ఎన్నికలలో ఒంటరిగా బరిలోకిదిగుతున్న ప్రద్యుత్ మాణిక్యదేవ్ బర్మన్ నాయకత్వంలోని తిప్రామోతా పార్టీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు బిజెపి కమ్యూనిస్టుల విజయ అవకాశాలను ప్రభావితం చేసే అవకాశంలేకపోలేదు. 1972లో రాష్ట్రంగా ఏర్పాటు అయిన మేఘాలయ రాజకీయ అస్థిరతకు సంకీర్ణ రాజకీయాలకు పెట్టింది పేరు. 60శాసనసభ స్థానాలు ఉన్న ఈ చిన్న రాష్ట్ర రాజకీయాలపై మేఘాలయ ముఖ్యమంత్రిగా లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసిన పూర్ణో ఏ సంగ్మ కుటుంబానికి 1988 నుండి బలమైన పట్టు కొనసాగుతుంది. 2018 శాసనసభ ఎన్నికలలో మేఘాలయలో ప్రభుత్వ ఏర్పాటుకి ఏ పార్టీకి మెజార్టీ రాని పక్షంలో ఎన్‌పిపి, యుడిఎఫ్, పిడిఎఫ్, బిజెపిలతో కలిసి మేఘాలయ డెమొక్రటిక్ అలయన్స్ పేరుతో పిఏ సంగ్మా కుమారుడు కాన్‌రాడ్ సంగ్మా ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పాటు అయింది. కానీ ప్రస్తుతం మేఘాలయ శాసనసభకి జరుగుతున్న ఎన్నికలలో బిజెపి, నేషనల్ పుల్స్ పార్టీలు కూటమిగా కాకుండా ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడం మేఘాలయ మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత ప్రతిపక్షనేత ముకుల్ సంగ్మ తృణమూల్ కాంగ్రెస్‌లో చేరటం వలన టిఎంసి బలపడటంతో మరొకసారి శాసనసభ ఎన్నికలలో ఏ పార్టీకి మెజార్టీ వచ్చే అవకాశం కనిపించడం లేదు. 2018 అసెంబ్లీ ఎన్నికలలో 21 శాసనసభ స్థానాలు గెలిచి ఏకైక పెద్దపార్టీగా నిలిచినా మాజీ ముఖ్యమంత్రి ముకుల్ సంగ్మాతో పాటు అనేకమంది శాసనసభ్యులు పార్టీ ఫిరాయించడం వలన కాంగ్రెస్ పార్టీ బలహీనపడిందనే చెప్పాలి. ప్రధాన పోటీ మాత్రం ఎన్‌పిపి, తృణమూల్ కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉండే అవకాశం ఉంది. మరొకసారి మేఘాలయలో సంకీర్ణసర్కారు ఏర్పాడే అవకాశం కనిపిస్తుంది. నాగాలాండ్ రాజకీయాలలో ఆది నుండి స్థానిక ప్రాంతీయ పార్టీలదే రాజకీయ ఆధిపత్యం. 2003లో ఏర్పాటు అయిన నాగా పీపుల్స్ ఫ్రంట్ నాగాలాండ్‌లో బలమైన రాజకీయ పార్టీగా కొనసాగుతుంది. 2018 శాసనసభ ఎన్నికలలో 26 శాసనసభ స్థానాలు గెలిచి ఏకైక పెద్దపార్టీగా అవతరించినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. ఎన్‌పిఎఫ్ నుండి బయటకు వెళ్లి నేషనలిస్టు డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్‌పార్టీ నాయకుడు ప్రస్తుత ముఖ్యమంత్రి నిఫురియో బిజెపితో కలిసి సంకీర్ణ సర్కారుని 2018లో ఏర్పాటు చేశారు. తర్వాత జరిగిన పరిణామాలలో ఎన్‌పిఎఫ్ కూడా ప్రభుత్వంలో చేరడంతో రాష్ట్రంలో ప్రతిపక్షంలేని పరిస్థితులు ఏర్పడినాయి. గతంలో ఈ రాష్ట్రంలో ఉనికిలో లేని బిజెపి 2018 శాసనసభ ఎన్నికలలో ఏకంగా 12 శాసనసభ స్థానాలు గెలవడంతో ఈసారి మరిన్నిస్థానాలలో విజయం సాధించిప్రభుత్వ ఏర్పాటులో కీలకం కావాలని భారతీయ జనతాపార్టీ ఆశిస్తుంది. ప్రధాని పోటీ మాత్రం ఎన్‌డిపిపి, ఎన్‌పిఎఫ్ మధ్యలోనే ఉండే అవకాశం ఉంది. 2003 తర్వాత నాగాలాండ్‌లో కాంగ్రెస్ క్రమంగా తన బలాన్ని కోల్పోతుందనే చెప్పాలి. ఎన్నికలు జరుగుతున్న మూడు ఈశాన్యరాష్ట్రాలలో త్రిపురలో మరొకసారి అధికారాని నిలబెట్టుకొని మేఘాలయ, నాగాలాండ్‌లో బలం పెంచుకోవాలని భారతీయజనతాపార్టీ ప్రయత్నిస్తుంది. త్రిపురలో తిరిగి అధికారం చేజిక్కించుకోవాలని కమ్యూనిస్టులు మేఘాలయ, నాగాలాండ్‌లో స్థానిక ప్రాంతీయ పార్టీలు తమ ప్రాబల్యాన్ని నిలుపుకోవడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. త్రిపుర, మేఘాలయలో తృణమూల్ కాంగ్రెస్ కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతుంది. కానీ ఈ మూడు రాష్ట్రాలలో ఏక ఒక్క రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ తన పూర్వపు బలాన్ని సాధించి నిర్ణయాత్మక శక్తిగా మారే అవకాశం లేకపోవచ్చు. ●

# కంటి వెలుగుతో అంధత్వ నిర్మూలన

**బొల్లం బాలకృష్ణ**

సర్వేంద్రియానం నయనం ప్రధానంఅంటారుపెద్దలు. అంటేఅన్ని అవయవాలల్లోకెల్లా కన్ను అత్యంత ప్రధానమైంది. మనకు తెలియకుండానే మన కంటికి పలు సమస్యలు వచ్చిఉంటాయి. అవి దీర్ఘకాలికంగా పట్టించుకోకపోయినట్లయితే అవితీవ్రమైన కంటి సమస్యలుగా మారుతాయి. చాలా మంది కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ గణాంకాల ప్రకారం తెలంగాణా రాష్ట్రంలోని 25 శాతంమంది ప్రజలు కంటిసమస్యలతో బాధపడుతున్నారు. తెలంగాణలో అంధత్వం నిర్మూలన కొరకైతెలంగాణరాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమం రాష్ట్ర ప్రజలకు ఒకవరం అని చెప్పవచ్చు. కంటివెలుగు పథకం ద్వారా రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు ఈ పథకం రూపుదిద్దుకుంది. అంధత్వానికి గురైన అన్నిప్రాంతాల ప్రజలకు, వారు ఎక్కడ నివసిస్తున్నా, ఏమి చేస్తున్నా, ఏ కంటి సమస్య ఉన్నవారైనా, నివారణ మార్గాలను, అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యాన్ని ఖర్చులేకుండా అందుబాటులోనికి తేవడమే ఈ పథకం లక్ష్యం. ఈ పథకం ద్వారా ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందచేస్తున్నారు. అన్నివర్గాల ప్రజలకు ఎటువంటి కంటి సమస్యలు ఉన్నా ఉచితంగా వైద్యం అందించే కార్యక్రమం కంటివెలుగు పథకం. ఈ పథకాన్ని మొదటి విడత 15 ఆగస్టు 2018 మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని మల్కాపూర్‌లో ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రారంభించారు. మొదటి విడతలో ఈ పథకం కోసం దాదాపు 107కోట్లు కేటాయించారు. మొదటి విడత విజయవంతం కావడంతో రెండో విడతకోసం దాదాపు200కోట్లు కేటాయించి2023 జనవరి18న ఖమ్మంజిల్లాలో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రితోపాటు ఢిల్లీ, పంజాబ్, కేరళ ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. జనాభా లెక్కించినట్లుగా ప్రతి ఇంటింటికి సర్వేకార్యక్రమం జరుగుతున్నది. ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా క్యాంపులు నిర్వహించాలని ఇటీవల నిర్ణయించారు. ఎటువంటి అవకతవకలు, అక్రమాలకు ఆస్కారం లేకుండా ఆధార్ నంబర్ నమోదు చేసుకొని సర్వేలో గుర్తించిన బాధితులకు పరీక్షలు, ఉచితంగా మందులు, కళ్లద్దాలు ఇవ్వడం నిజంగా గ్రామీణ, పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరం. గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిగా, పట్టణాల్లో వార్డును పరిధిగా కంటివెలుగు క్యాంపులను నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపులో ఒక మెడికల్ ఆఫీసర్, కంటి వైద్యుడు, ఏఎన్‌ఎంలు, సూపర్‌వైజర్లు, ఆశా వర్కర్లతో కూడిన ఆరు నుంచి ఎనిమిది మందితో కూడిన బృందం సేవలందిస్తుంది. ఈ వైద్యబృందం రోజుకు గ్రామీణ ప్రాంతాల్లో 250 మందికి, పట్టణ ప్రాంతాల్లో 300మదికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పథకంలో 799 బందాల్లో 940 మంది మెడికల్ ఆఫీసర్లు, వెయ్యి మంది కంటివైద్యనిపుణులు మొత్తంగా 33వేల మంది సిబ్బందిని ఈ కార్యక్రమం కోసం కేటాయించారు. ఈ కార్యక్రమంలో కంటి ఆరోగ్యానికి, రక్షణ చర్యలు కూడా వైద్యసిబ్బంది సూచిస్తున్నది. ఈ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొనిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఎస్సార్ కంటివెలుగు పథకం, ఒడిశా ప్రభుత్వం సునేత్ర అనే పథకాలు రూపొందించాయి. ఇంత మంచి పథకాన్ని మరికొన్ని రాష్ట్రాలు కూడా ప్రారంభించే అవకాశం ఉంది. దేశం మొత్తం కూడా ఈ కార్యక్రమం అమలైతే భారతదేశం అంధత్వరహిత దేశంగా అవతరిస్తుంది. ●

# చైనాకి భారత్ ప్రత్యామ్నాయం అవుతుందా?

**బి. లలితానంద ప్రసాద్**

ఇటీవల జపాన్ ప్రధాని అమెరికా పర్యటన అనంతరం అమెరికా వారికి ప్రధాన వాణిజ్య భాగస్వామిగా జపాన్ని ఉభయ దేశాలు పరిగణిస్తున్నాయి. కానీ కొందరు విశ్లేషకులు అమెరికాకి జపాన్ కన్నా ఇండియాతోనే పటిష్టమైన సంబంధాల ద్వారా ఇండోపసిఫిక్ ప్రాంతంలో భవిష్యత్తు అంతా భారత్ చేతుల్లో ఉన్నట్లుగా అంచనా వేస్తున్నారు. గత ఆర్థిక చరిత్ర అంతా భారత్, చైనాలకు సంబంధించినదిగా ఉండేది. ప్రపంచ బ్యాంకు మారే డాలర్ విలువతో 1980లలో ఇండియా జిడిపి చైనా జిడిపిలో 60శాతం. 2001లో చైనా ప్రపంచ వాణిజ్య సంస్థలోచేరింది. అప్పటికి ఇండియా జిడిపి చైనాతో పోల్చితే 28 శాతం. అనేక సంవత్సరాల అనంతరం 21 శతాబ్దంలో వేగవంతంగా వృద్ధి చెందినా 2021 నాటికి మరింత దిగజారి చైనాతో పోల్చినప్పుడు అది 17శాతం మాత్రమే. జనాభాలో చైనాతో పోటీపడినా, అధిగమించనున్నా, ప్రపంచస్థాయి సైబర్ పరిశ్రమ వృద్ధి చెందినా తయారీ రంగంలో మాత్రం చైనా అగ్రగామిగా ఉండి ఆసియాలోనేగాక ప్రపంచంలోనే సుస్థిరమైంది. ఇండియా వెనుకబడింది. అసమతుల్యవృద్ధి, ఆధునిక రాజకీయ చోదకశక్తిగా ఆధునిక ప్రపంచ రాజకీయాలన్నింటినీ నడిపిస్తోంది. ఇది అనేకుల అవగాహన సామర్థ్యం మించిఉంది. తొలినాళ్లలో బ్రిటన్ తన పారిశ్రామిక విప్లవంతో ఏకకాలంలో తయారీలో ప్రపంచస్థాయి అధినేతగా 19వ శతాబ్దంలో గుర్తింపు పొందింది. మిగతా ఐరోపా, బ్రిటన్‌తో గల అనుసంధానంతో పాశ్చాత్య ఆధిపత్యం విశ్వవ్యాప్తమైంది. జపాన్ పారిశ్రామిక ఆరంభ విజయాలతో 19వ శతాబ్దం చివరికి ఆసియాలోని గొప్పశక్తిమంత సామ్రాజ్యంగా రూపొందింది. కొన్నిసార్లు దాన్ని ఆసియా బ్రిటన్‌గా పిలిచారు. ఈ ప్రాంతీయ ఆదికృత వారి తలకెక్కింది. తల బిరుసుతనం పెరిగింది. అది నిర్మూలన దిశగా సామ్రాజ్యవాదంగా పరిణమించింది. ఆధిపత్యానికై అంగలార్చింది. తహతహలాడింది. తగు రీతిలో పరిణామాలు చవిచూసింది. ప్రస్తుతం జపాన్ స్థానంలో అదే రీతిలోచైనా ఆవిర్భవించింది. అంతేగాక అదేవిధంగా వారి మార్గంలో ప్రాంతీయ ఆధిపత్యానికై ఎడతెగని ప్రయత్నాలు నిరంతరం చేస్తూనే ఉంది. గత 40 సంవత్సరాలలో ఇండియా కూడా చైనా లాగా వృద్ధిరేటు సమంగా సాధించగలిగి ఉంటే అది పది ట్రిలియన్ల డాలర్లకు చేరి ఉండేది. ప్రస్తుత 2.73 ట్రిలియన్లకు బదులుగా, ఈస్థాయి ఆర్థిక వ్యవస్థలో ఇక్కడి సైనిక వ్యయం పరిగణించినప్పుడు కొందరు దౌత్య, ఆర్థికవేత్తలు, ఇండోపసిఫిక్ ప్రాంతంలో చైనా ప్రమాదం ఏమీ లేదు అంటున్నారు. ఈరెండు దేశాల మధ్యసమస్త అంతరాలు ముగియడం ప్రారంభిస్తే అది ప్రాంతీయ ఆధిపత్యాల్లో మార్పుకు దారితీస్తుంది. దానితో చైనా సైతం ప్రపంచ రాకీయాలలో తమ స్థానానికి సంబంధించిన పునర్‌ఆలోచన చేయకతప్పదు. ఆసియాలో చైనా సంపన్నత అగ్రరాజ్యం అమెరికాకు సమస్యకాదు. వారి సమస్యఅంతా ఇండియా పేదరికంలో ఉండటమే. సమీప కాలంలో మధ్యంతర కాలంలో ఆసియా పెద్ద దేశాల నడుమ అసమత్వం



కారణంగా తమ పొత్తుదార్లతో కలిసి చైనా ఆకాంక్షల్ని, శక్తి సామర్థ్యాన్ని నియంత్రణలో ఉంచడమే. వారి శక్తి కేంద్రీకరణ అంతా తాత్కాలిక ప్రమాదంపైగాక మరింతగా దీర్ఘకాల ప్రాతిపదికగా ఉండాలని కొందరు అక్కడ కోరుకుంటున్నారు. ఇండియా అమెరికాలకు అనేక అంశాలలో పరస్పర అంగీకారం లేదు. ఉండకపోవచ్చు. కానీ అమెరికా జాతీయ ప్రయోజనాలు మాత్రం స్థిరంగా ఇండియా వృద్ధితో ముడిపడి ఉన్నాయనేది కాదనలేని వాస్తవం. ఇండియా ఆర్థికసామర్థ్యం ఇంతవరకు ప్రపంచస్థాయి ఇన్ఫర్మేషన్ సాంకేతికతతో కూడుకొని ఉన్నది. బెంగళూరు, హైదరాబాద్ లాంటి పట్టణాలు వీటికి కేంద్రాలైనా అంతిమంగా ఇవన్నీ నూతనఉన్నత, మధ్యతరగతి ఆవిర్భావానికి ప్రేరకాలైనాయి. అయితే సైబర్ సాంకేతికత ఒక్కటే ఇండియాకు అవసరమైన పునరుద్ధానికి సరిపోదు. ఇక్కడ మన పేదరికం గణనీయంగా తగ్గాలన్నా, పూర్తి నిర్మూలన జరగాలన్నా, అంతర్జాతీయస్థాయి అభివృద్ధి దిశగా పయనించాలన్నా చైనా లాగా ఇండియా కూడా ఒక గొప్ప తయారీ శక్తిగా రూపొందించాలి. ఏ సేవారంగం దీనికి ప్రత్యామ్నాయం ఎన్నటికీ కాబోవు. ప్రపంచ బ్యాంకు 2021లో అంచనాల ప్రకారం మనదేశంలో 360 మిలియన్ల పిల్లలు 14 సంవత్సరంలోపు వారు ఉన్నారు. వీరు చైనా కన్నా 112మిలియన్లు ఎక్కువ. ఐటి రంగం వీరిలో బహుకొద్ది మందికి మాత్రమే ఉద్యోగాలు కల్పించగలదు. కోట్లాదిమంది భారతీయ శ్రామికులు ఇంగ్లీష్‌మాట్లాడలేరు. లెక్క ల్లో పరిజ్ఞానం సాపేక్షికంగా తక్కువ. వీరందరికీ తగు శిక్షణలతో పరిశ్రమల్లో పని, వివిధరూపాల ఉపాధి కల్పనలు మాత్రమే దారిద్ర్య నిర్మూలన పరిష్కార మార్గాలు. పెట్టుబడిదారుల గుప్పెట్లో ప్రభుత్వాలు వీటికి ఎంతవరకు సుముఖంగా ఉంటాయనేది ప్రశ్నార్థకం. ప్రపంచమార్కెట్‌కు అనుగుణంగా తయారీ రంగం సంసిద్ధత ప్రయత్నాలు మొదలు పెట్టడానికి ఇంతదాకా ఇండియా పూనుకోలేదు. అరకొర మౌలిక సదుపాయాలు, ఖరీదైన విద్యుత్ సప్లయ్, ప్రేరకరాహిత్య అలసత్వ యంత్రాంగం, సంక్లిష్ట చట్టాలు, సర్వత్ర రాజకీయ జోక్యం, అవినీతి, బంధుప్రీతి, వ్యవస్థల్ని మించి వ్యక్తుల ప్రాబల్యం పెరగడం, సమస్త విలువలరాహిత్యం, సర్వత్ర ద్వంద్వ ప్రమాణాలు, కీలకస్థానాల్లో వారికి దార్శనికతాలోపం, ఉన్నత స్థానాల్లో వారి నడుమ నిరంతర పరస్పర సంఘర్షణ వైఖరి లాంటివి అనేకం ఆసియా పారిశ్రామికీకరణలో ఇండియాని ముఖ్య భాగ స్వామి కాకుండా నిరోధించాయి. జపాన్, దక్షిణ కొరియా, తైవాన్, సింగపూర్, వియత్నం, చైనాలు అన్నీ ఇండియాని మించిపోయి పోటీలో ముందున్నాయి. ఇండియాకి ఇదంతా అనుకున్నా ప్రస్తుతం దేశీయంగా, అంతర్జాతీయంగా పలు సానుకూల అంశాలు ఉన్నాయి. అంతర్జాతీయంగా అనేక దేశాలు చైనా ఆధారితాన్ని తగ్గించు కోవాలని చూస్తున్నాయి. లేక ఉపసంహారానికి సిద్ధమై ఉన్నాయి. సంవత్సరాల తరబడి జాతీయ రహదారులు, రైల్ రోడ్స్, ఓడ రేవులు లాంటి వాటిపై పెట్టుబడులలో ఆయా నియంత్రణలలో సవరణలు, సంస్కరణలు లాంటి వాటితో దీర్ఘ కాల ఆటంకాలను తొలగించే దిశగా పయనిస్తున్నాయి. తద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షించే అవకాశాలు మెరుగైనట్లు కనిపిస్తున్నాయి. ఒకపక్క మన దేశం దేశీయ పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తుంది. మరోపక్క అమెరికా విధాన నిర్దేశికులు గుర్తుంచుకోవాలి. ఇండియా ఆర్థిక అభివృద్ధి అమెరికాకి, ఇండో పసిఫిక్ ప్రాంతంలో మరింత కీలకంగా పరిగణించాలి. తదనుగుణంగా వారి విదేశీ వాణిజ్య విధానాలను రూపొందించాలి. ఇది ప్రపంచ నూతన బహుముఖ ఆధిపత్యపోరులో వారికి ఎంతైనా అవసరం. ఇందుకు ఇండియా ఉత్పత్తులు అమెరికా మార్కెట్లో అందుబాటులో ఉండేటట్లు ఉభయ దేశాలు చూడాలి. ●





విజయవాడ వార్త






సోమవారం వినుకొండలో జగనన్న చేదోడు కార్యక్రమం సభలో సీఎం జగన్

# పొత్తులు లేకుండా సింహంలా బరిలో నిలుస్తాం: సీఎం జగన్




**వినుకొండ,జనవరి30, ప్రభాతవార్త:** ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, వెనుకబడిన వర్గాల అభివృద్ధే ఊపిరిగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, దేవుని దయతో ప్రజల ఆశీస్సులతో వైకాపా పాలన కొనసాగుతుందని, ప్రతిపక్షాలు కుట్రలు, కుతంత్రాలతో సాధించేది ఏమీ లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. జగనన్న చేదోడు పథకం మూడో విడత పంపిణీ కార్యక్రమం బహిరంగ సభ పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 3లక్షల 30వేల 145 మందికి గాను రూ. 330.15 కోట్ల రూపాయాలు బటన్ నొక్కి విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఈ పథకం కింద అర్హులైన టైలర్లు, రజకులు, నాయి బ్రాహ్మణులు తదితర చేతి వృత్తుదారులకు రూ. 10వేలు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. మూడేళ్ళలో జగనన్న చేదోడు పథకం ద్వారా 927.51 కోట్లు అందజేశామన్నారు. వైకాపా పాలనలో ప్రతి పేదవానికి న్యాయం చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షం పనికట్టుకొని దు ష్ప్రచారం చేస్తుందని విమర్శించారు. గత పాలకులు పేదలకు, వెనుకబడిన వర్గాలకు మొండి చేయి చూపారని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాతే పేదలు ఆర్థికంగా బలోపేతం అయ్యారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నవరత్న పథకాలతో ఎంతో లబ్ధి చేకూర్చామని చెప్పారు. బటన్ నొక్కగానే నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయన్నారు.

### 'నవరత్నాలు'తో పేదలు ఆర్థికంగా బలోపేతం

### వృద్ధి రేటులో దేశానికే ఏపీ ఆదర్శం

రా ష్ట్రం అన్ని రంగాల్లో ధీటుగా పురోభివృద్ధి సాధిస్తూ దేశంలోనే నంబర్ 1గా నిలుస్తుందన్నారు. గత పాలకులు ప్రజల సొమ్ము దోచుకోవడం దాచుకోవడం తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. రాష్ట్రానికి, ప్రజలకు మేలు చేయాలన్న దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నామన్నారు. ఎటువంటి పొత్తుల్లేకుండానే సింహంలా బరిలో నిలుస్తామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నాయని ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, స్థానిక ఎమ్మెల్యేలు, నియోజవకర్గ నాయకులు పాల్గొన్నారు.



# 'స్పందన'కు 13 అర్జీలు

## సత్వరమే పరిష్కరించాలని కమిషనర్, మేయర్ ఆదేశాలు

విజయవాడ కార్పొరేషన్,జనవరి 30,ప్రభాతవార్త: ప్రతి సోమవారం నిర్వహించే 'స్పందన' కార్యక్రమంలో భాగంగా ఈ సోమవారం నిర్వహించిన స్పందనలో మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్,మేయర్ రాయన భాగ్యలక్ష్మిలు ప్రజల నుండి 13 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో పట్టణ ప్రణాళికకు సంబంధించి-6,ఇంజనీరింగ్-2,పబ్లిక్ హెల్త్ విభాగం-1 ఉన్నాయి.వీటిని




క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషణర్(జనరల్) యం.శ్యామల,అదనపు కమీషనర్(ప్రాజెక్ట్స్) కె.సత్యవతి,చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు,చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి,డిప్యూటీ కమీషనర్(రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి,జాయింట్ డైరెక్టర్(అమృత్)డాక్టర్ కెబిఎన్ఎస్ లత,సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్,మేనేజర్ బి.శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR AT ERRAGADDA, HYDERABAD (SOUTH)
ARBITRATION CLAIM PETITION NO. 135 OF 2020
M/S.SUBHANJALI CHIT FUND PRIVATE LIMITED ...Disputant
Vs.
Mr. G.SANDEEP, & OTHERS, ...Opponents
To
1. Mr. NAVATHA RAMI SETTY, W/o. Sai Karthik Rami Setty, R/o. H.No. 40-15-2/15, Brindavan Colony, Vijayawada, Andhra Pradesh.
Please take notice that the above dispute is filed against you for recovery of Rs.31,78,700-00 And the same is posted to date: 21-2-2023 for your appearance before the office of deputy registrar of chits/arbitrator, Hyderabad (South) 8-3-166/5/2, 2nd Floor, Naveen Estate, Adj to Bata Show Room, Erragadda, Hyderabad, at 3.00 pm if you fail to attend the office of deputy registrar of chit, Arbitrator on that day the case will be heard and decided exparte.
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR
M/S. SUBHANJALI CHIT FUND PRIVATE LIMITED
Foreman/Managing Director
D.No.8-3-320/1/3/4,Sai Pariwar, Sai Saradahi Nagar, Yellareddyguda, Hyderabad.
Cell: 9347424365

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR AT ERRAGADDA, HYDERABAD (SOUTH)
ARBITRATION CLAIM PETITION NO.224 OF 2020
M/S.SUBHANJALI CHIT FUND PRIVATE LIMITED ...Disputant
Vs.
Mr. M. SREENIVASA RAO & OTHERS ...Opponents
To
1. Mr. M. SRINIVASA RAO, S/o. M. Rama Chandra Rao, R/o. Flat. No.503, Krishna Meadows, Nelson Mandela Park Road, LIC Colony, Vijayawada (Urban) Krishna District- 520 008. Andhra Pradesh.
2. Mr. CHIGURUPATI SUDHAKAR, S/o. CH.Aadi Narayana,, aged Major, Occ: INDIRA ASSOCIATES, R/o. H.No.40-7-2/A, Shop No.10, Venkata Balaji Towers, Near Jammi Chettu, Mogalaraya Puram, Vijayawada, Krishna District- 520 008, Andhra Pradesh.
Please take notice that the above dispute is filed against you for recovery of Rs.71,88,200-00 And the same is posted to date: 21-02-2023 for your appearance before the office of deputy registrar of chits/arbitrator, Hyderabad (South) 8-3-166/5/2, 2nd Floor, Naveen Estate, Adj to Bata Show Room, Erragadda, Hyderabad, at 3.00 pm if you fail to attend the office of deputy registrar of chit, Arbitrator on that day the case will be heard and decided exparte.
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR
M/S. SUBHANJALI CHIT FUND PRIVATE LIMITED
Foreman/Managing Director
D.No.8-3-320/1/3/4,Sai Pariwar, Sai Saradahi Nagar, Yellareddyguda, Hyderabad.
Cell: 9347424365

# నేడు కొండపల్లిలో ఉరుసు గంధ మహోత్సవాలు


ఎ కొండూరు, జనవరి 30, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి మున్సిపాలిటీ బి-కాలనీలో హజరత్ సయ్యద్ షా బుఖారి (ర.అ) ఔలియా



మహాత్ముల వారి 426వ ఉర్సు - గంధ మహోత్సవం ఈ నెల 31 ఫిబ్రవరి 1,2 తేదీల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ముతవల్లి ముజావర్లు రహీముల్లాషా హబీబుల్లా షా ఫకృల్లాషా సోమవారం తెలిపారు. జనవరి 31న మంగళవారం గుసుల్ కార్యక్రమం అనంతరం ఖురాన్ పఠనం, ఫాతెహాఖాని, సలాం, దువా ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయి. ఫిబ్రవరి 1న బుధవారం సందల్ (గంధం) మహోత్సవం, 2న చిరాగ (దీపారాధన) సాయంత్రం 6.30 గంటల నుంఇ రాత్రి 8 గంటల వరకు గొప్ప ఖవ్వాలి కార్యక్రమం నిర్వహిస్తారని వీరు తెలిపారు. . ఈ తత్వ ప్రచారకుల్లో హజరత్ సయ్యద్ షాబుఖారి (ర.అ) ఔలియా అల్లా స్థానం ప్రత్యేకమైందని సూఫీ గురువు హజరత్ అల్తాఫ్ రజా బాబా తెలిపారు. విజయవాడ తిరువూరు జాతీయ రహదారిపై కొండపల్లి 'బి' కాలనీ స్టేజీ వద్ద దిగి రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన దర్గా షరీఫ్‌కు చేరుకొని బాబా వారి దివ్య ఆశీస్సులు పొందాలని కోరారు. భారీ ఎత్తున భక్తులకు లంగర్ షరీఫ్ (అన్నదానం) నిర్వహిస్తారు. అల్తాఫ్ బాబా భక్తుల ప్రేమికుడే కాదు, జంతుప్రేమికుడు కూడా ! ప్రతిరోజు భక్తులకు అన్నదానం నిర్వహించినట్లుగా దర్బార్‌లో ఉండే పావురాలు, గుర్రాలు, ఇంకా ఇతర పశుపక్ష్యాదులకు సైతం ఆహారంగా జొన్నలు, రాగులు ఇంకా ఇతర చిరు ధాన్యాలు అందిస్తూ తన మానవత్వాన్ని మానవీయ విలువలకు అర్థం చెపుతూ ఇతరులకు అల్తాఫ్ బాబా సేవలు స్ఫూర్తి కావాలని పలువురు సీనియర్ సిటీజన్లు, మేధావులు, కవులు, రచయితలు, కళాకారులు, జర్నలిస్టులు భావిస్తున్నారు.

# సిఐడి కార్యాలయంలో ముగిసిన చింతకాయల విజయ్ విచారణ

## --తిరిగి ఫిబ్రవరి 16న హాజరు కావాలని ఆదేశాలు



గుంటూరు లీగల్, జనవరి 30, ప్రభాతవార్త : సరైన ప్రశ్నలకు సరైన సమాధానాలు అందించామని,సిఐడి పోలీసులు ఎటువంటి ఇబ్బందికి గురిచేయలేదని మాజీమంత్రి అయ్యన్నపాత్రుడి కుమారుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయకుమార్ వెల్లడించారు.భారతి పే పేరిట సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ వీడియోకు సంబంధించిన కేసులో విజయ్‌కు సీఐడీ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం సిఐడి కార్యాలయంలో హాజరయ్యారు.ఉదయం 11.30గంటల నుండి సాయంత్రం 6.45వరకు విచారణ కొనసాగింది.

పూర్తి వివరాలు మెయిన్‌లో

# తప్పుడు కేసులతో భయపెట్టలేరు: నశీర్

**గుంటూరు, జనవరి 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సిఎం జగన్ విద్వేష పూరిత, నిరంకుశ పాలన చేస్తున్నారని గుంటూరు తూర్పు తెదేపా ఇన్‌చార్జి మహమ్మద్ నశీర్ అహ్మద్ విమర్శించారు. సోమవారం సిఐడి విచారణకు హాజరవ్వటానికి గుంటూరుకు వచ్చిన చింతకాలయ విజయ్‌ను పరామర్శిం చేందుకు వెళ్తున్న నశీర్‌ను పోలీసులు అడ్డగించారు. ఆయన్ని అరెస్టుచేసి నల్లపాడు స్టేషన్‌కు తరలించారు. ఈ తరుణంలోనశీర్ మీడియాతో మాట్లాడారు. అమాయకులైన ప్రజలపైనే కాకుండా మీడియా విశ్లేషకులపై సైతం ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయిస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. అంతేకాకుండా సిఐడి పోలీసులను ఉపయోగించుకుంటోందని విమర్శించారు. తమను తప్పుడు కేసులతో భయపెట్టలేరని, రానున్న ఎన్నికల్లో వైకాపా పాలనకు, అరాచకాలకు ప్రజలు చరమగీతం పాడనున్నారని అన్నారు.



# బర్మా సీతారామయ్య పాఠశాల నుండి విద్యార్థులను వేరే బడికి మార్చండి : విఎంసి కమిషనర్


విజయవాడ కార్పొరేషన్,జనవరి 30,ప్రభాతవార్త: కృష్ణలంక,శివశంకరపురం లోని బర్మా సీతారామయ్య నగరపాలక సంస్థ ప్రత్యేక ప్రాథమిక స్కూలులో పిల్లలు ఎక్కువగా లేకపోడంతో వారిని వేరే స్కూలుకు మార్చి, సదరు భవనాన్ని అభివృద్ధి పనులకు ఉపయోగించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా సోమవారం ఆయన డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ,కార్పొరేటర్ పుప్పాల నర్సకుమారి,అధికారులతో



కలిసి సర్కిల్-3 పరిధి లోని 15,21 డివిజన్‌లలో పర్యటించారు. పారిశుద్ధ్య నిర్వహణా విధానం,స్థానికంగా ఉన్న సమస్యలను పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. తొలుత 15వ డివిజన్ లోని స్క్రూబ్రిడ్జి క్రింద నివాసం ఉంటున్న ప్రాంతాన్ని పరిశీలింఇ, అక్కడి వారి కోసం తాత్కాలికంగా మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వంగవీటి మోహన రంగా పార్కును పరిశీలించి,పార్క్ లోపల ఉన్న షెడ్డును గ్రంథాలయంగా మార్చమని డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ విజ్ఞప్తి మేరకు అధికారులను ఆదేశించారు. పార్కు లోపలన గ్రీనరీని అభివృద్ధి చేయాలని ఉద్యానవన శాఖాధికారులను ఆదేశించారు. అనంతరం 21వ డివిజన్ లోని పద్మావతి ఘాట్ నందు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను త్వరగా పూర్తిచేయాలని, అక్కడ పార్కును,గ్రీనరీని,పిల్లలు ఆడుకోడానికి ఆట పరికరాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. బర్మా సీతారామయ్య స్కూలులో పిల్లలు ఎక్కువగా లేకపోవడంతో వారిని వేరే స్కూలుకు తరలించమని కార్పొరేటర్ పుప్పాల నర్సకుమారి చేసిన విజ్ఞప్తి మేరకు వారిని తరలించాలన్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ,కార్పొరేటర్ పుప్పాల నర్సకుమారి,చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకర్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,శానిటరీ సూపర్‌వైజర్లు,శానిటరీ ఇనస్పెక్టర్లు,శానిటరీ సెక్రటరీలు,ఇతర అధికారులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ జిఓలు ఈ-డైరీలో ప్రచురించడంతో ఉద్యోగులకు ఉపయోగం : డిటిసి పురేంద్ర

విజయవాడ,జనవరి 30 ,ప్రభాతవార్తప్రభుత్వం జారీ చేసిన జిఓలను ఈ డైరీలో ప్రచురించడం ఉద్యోగులకు ఎంతో ఉపయోగపడు తుం దని, రోజువారీ చేసేటటువంటి విధి నిర్వహణలో కూడ దీని ద్వారా ఉద్యోగులకు



అవగాహన పెరుగుతుందని డిటిసి యం.పురేంద్ర పేర్కొన్నారు. సోమవారం బందరు రోడ్డులోని రవాణా శాఖ కార్యాలయంలో రవాణా శాఖ ఉద్యోగుల సంఘం జోన్-2 డైరీని ఆయన తన చేతుల మీదుగా ఆవిష్కరించారు.సంఘ జోనల అధ్యక్షులు యం.రాజుబాబు మాట్లాడుతూ శాఖాపరమైన విధి విధానాల అమలులో ఉద్యోగులకు అవగాహన ఉన్నప్పటికి ఒక్కొక సారి పూర్తి స్థాయిలో దాని మీద పనిచేయాల్సి వచ్చినపుడు దానికి సంబంధించి ప్రభుత్వ జిఓలు గాని, సర్క్యులర్స్ కాని కావాల్సి వస్తాయని,అటువంటి వాటిలో ముఖ్యమైన సమాచారంను కూడ అధికారులకు ఉద్యోగులకు అందుబాటులో ఉండే విధంగా ఈ డైరీని రూపొందించామన్నారు. ఆర్డీఓ ఆర్.జగదీశ్వరరాజు,శిక్షణ పొందుతున్న ఆర్డీఓలు ఎ.సునీల్,వై.చందన, జి.మనీషా,టెక్నికల్ అధికారుల సంఘ నాయకులు ఆర్ ప్రవీణ్,వెంకటేశ్వరరావు,సంఘ జోనల్ కార్యదర్శి కెవివి నాగ మురళి,సహాధ్యక్షురాలు జి.ఉషా సుందరి,ఏవోలు సిహెచ్ శ్రీనివాసరావు,అబ్దుల్ సత్తార్,ఉదో ్యగులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల మత్తులో యువత జీవితాలను చిత్తు చేసుకోవద్దు

ఎ కొండూరు, జనవరి 30, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఆదేశాల మేరకు డిసిపి డి.మేరి ప్రశాంతి పర్యవేక్షణలో, మైలవరం సబ్ డివిజన్ ఏసిపి ఎం.రమేష్, మైలవరం సిఐ ఎల్.రమేష్, ఆధ్వర్యంలో రెడ్డిగూడెం ఎస్సై డి.ఆనందకుమార్ సిబ్బందితో స్టేషన్ పరిధిలో యాంటీ డ్రగ్స్ మరియు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై స్థానిక వికాస్ కళాశాల విద్యార్థులకు సోమవారం ఎస్సై ఆనందకుమార్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాల మత్తులో జీవితాలు సాగు చేసుకోవద్దని, ప్రస్తుతం గంజాయి, బ్రౌన్ షుగర్, హెరాయిన్, కొకైన్, చెరస్ తదితర మాదక ద్రవ్యాలకు బానిసలై కొంతమంది యువత, తమ భవిషత్‌ను నాశనం చేసుకుంటున్నారని, క్షణకాలం సంతోషం కోసం విద్యార్థులు నూరేళ్ళ జీవితంలోని వెలుగును ద ా ం ం చే న ు క ం ంటు న ా ం ని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్



నేరుగా మెదడు, కేంద్రనాడి వ్యవస్థపై ప్రభావం చూపుతాయని శరీరంలోని ప్రధాన అవయవాలైన గుండె, మెదడు, లివర్, ఊపిరితిత్తుల పనితీరు మందగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమ మద్యం, నాటుసారా, మాదక ద్రవ్యాలు, అంసాంఘీక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం పోలీస్ శాఖ అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై డి.ఆనంద కుమార్ తెలిపారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడానికే స్పందన కార్యక్రమం

**తెనాలి, జనవరి 30, ప్రభాత వార్త :** ప్రజా సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్పందన కార్యక్రమం నిర్వహిస్తోందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఇందులో రెవెన్యూకు సంబంధించి 2, ఆక్రమణఖు కొరకు అభ్యర్ధన 2, వికలాంగుల పెన్షన్ 1, రేషన్ కార్డు కొరకు అభ్యర్ధన 2, ధ్వని మరియు వాతావరణ కాలుష్యంకు సంబంధించి 1, ఓటిఎస్ రిజిస్ట్రేషన్ 1, కరెంటు తీగలు విషయమై 1, మొత్తం 10 అర్జీలు రావడం జరిగిందని తెలియజేశారు. అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి సమస్యలను సత్వరంగా పరిష్కరించాలని, లేనియెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## అహింసా మార్గం ద్వారా ప్రపంచంలో ఏదైనా సాధించవచ్చు

**తెనాలి, జనవరి 30, ప్రభాత వార్త :** అహింసా మార్గం ద్వారా ప్రపంచంలో ఏదైనా సాధించవచ్చని నిరూపించిన మహోన్నత వ్యక్తి జాతిపిత మహాత్మగాంధీ అని తహశీల్దార్ కె.రవిబాబు అన్నారు.



మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక కొత్తపేట, తహశీల్దార్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. దేశానికి జాతిపిత చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయాలక్ష్మణ్, ఎంఈవో మేకల లక్ష్మీనారాయణ, డిప్యూటీ తహశీల్దార్ హెన ప్రియ, ఆర్ఐ కరిముల్లా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఎం.శ్రీనివాసరావు ఎన్నిక

**తెనాలి, జనవరి 30, ప్రభాత వార్త :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా తెనాలి ఏపీఎస్‌డబ్ల్యూసి మేనేజర్ ఎం.శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర సర్వసభ్య సమావేశం విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో



ఆదివారం జరిగింది. డి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా విజయనగరం రీజనల్ మేనేజర్ రవికుమార్‌ను, ఉపాధ్యక్షులుగా వేర్ హౌస్ మేనేజర్ భానుమూర్తిని, జాయింట్ సెక్రటరీగా కె.రవిరాజ్, వేర్ హౌస్ మేనేజర్ ట్రెజరర్‌గా కె.రామకృష్ణారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్పోరేషన్‌లో రెగ్యులర్ ఉద్యోగులతో పాటు ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ స్టాఫ్ ఉన్నారన్నారు. కాంట్రాక్ట ఔట్సోర్సింగ్, స్టాఫ్, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బందికి వేతనాలు తక్కువగా ఉన్నాయని, యూనియన్ తరపున వారి వేతనాల పెంపుకు కృషి చేస్తామన్నారు. ఇప్పటి వరకు యూనియన్ పరంగా రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు మెడికల్ రీయంబర్స్‌మెంట్ పదకం వర్తింపుకు రూ.10లక్షలకు, రెగ్యులర్, ఎంప్లాయిస్‌ను హెల్త్ ఇన్స్యూరెన్స్‌కు పెన్షన్, పధకం అమలుకు కృషి చేసిందన్నారు. భవిష్యత్తు కార్యచరణంలోనూ, ఉద్యోగుల సంక్షేమం కోసం సమిష్టిగా పని చేస్తామని శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును పలువురు సిబ్బంది అభినందించారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుకలారీ సీజ్

**కొల్లిపర, జనవరి 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్నవరం సమీపంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని సీజ్ చేసినట్లు ఎస్ఐ రవీంద్రరెడ్డి తెలిపారు. సోమవారం ఎస్ఐ తన సిబ్బందితో ఇసుక లారీలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రరెడ్డి మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా చేసినా..అధికలోడు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలియచేసారు.

## సచివాలయాల పనితీరుపై కమీషనర్ ఆకస్మిక తనిఖీలు

**తెనాలి, జనవరి 30, ప్రభాత వార్త :** మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు సోమవారం 9,14వ వార్డుల్లో, 4,40సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయం సెక్రటరీల విధి నిర్వహణ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వివరాలు ప్రదర్శనను పరిశీలించారు. రికార్డుల



నిర్వహణను సిబ్బంది ద్వారా తెలుసుకుని వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ వార్డు సచివాలయ సెక్రటరీలతో మాట్లాడుతూ వారు నిర్ధేశించిన జాబ్ చార్ట్ ప్రకారం పురపాలక ఇతర శాఖల ఉన్నతాధికారుల ఆదేశముల ప్రకారం తమ విధులను నిర్వహించవలసిందిగా ఆదేశించారు. అదే విధంగా సచివాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదగా, స్నేహపూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. ప్రజలు సచివాలయానికి వచ్చిన పనిని తెలుసుకొని తక్షణమే సంబంధిత విషయమును పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో మేనేజర్, సచివాలయ సూపర్‌వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు క్రాపలో గడపగడపకు కార్యక్రమం

**కొల్లూరు, జనవరి 30, ప్రభాత వార్త :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొల్లూరు మండలం క్రాప సెక్రటేరియట్ పరిధిలోని క్రాప గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని అని వైఎస్ ఎంపిపి మురాల రాంబాబు తెలిపారు. మంగళవారం జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున పాల్గొనుచున్నారు. కావున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, హాజరు కావలసిందిగా కోరుతున్నాము.

## మృతుని కుటుంబానికి టిడిపి అండగా ఉంటుంది

**కొల్లూరు, జనవరి 30, ప్రభాత వార్త :** తెలుగుదేశం పార్టీ కార్యకర్త పంతగాని దయానందం (60)అకాల మరణం చెందగా వారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన కొల్లూరు మండల టిడిపి అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, సోమవారం కొల్లూరు పాత మాలపల్లికి చెందిన మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తమ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. వీరితో పాటుగా బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బుర్రి జగన్, 13వార్డు సభ్యులు గాదె శశి భూషణ్‌రావు పాల్గొన్నారు.



## నాయుడు హరిరామకృష్ణ సతీమణి ఉషను పరామర్శించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జనవరి30, ప్రభాతవార్త:** టిడిపి సీనియర్ నాయకుడు, కాకతీయ విద్యాసంస్థల డైరక్టర్ నాయుడు హరిరామకృష్ణ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. కాగా వారి నివాసానికి మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం వెళ్లి హరిరామకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం హరిరామకృష్ణ సతీమణి నాయుడు ఉష, వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు టిడిపి నాయకుడు షేక్ కరిముల్లా, రాయని శ్రీనివాసరావు, మహిళ నాయకులు పాల్గొని హరిరామకృష్ణ చిత్రపటానికి నివాళులు అర్పించారు.



## పసుమర్రులో ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

**చిలకలూరిపేట, జనవరి30, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు ఆదేశానుసారం, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పిలుపుమేరకు రాష్ట్రంలో జరుగుచున్న ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పసుమర్రు గ్రామంలోని 15,16 వార్డులలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి గరికపాటి ఆదిత్య, వార్డుల ఇన్‌చార్జిలు దొడ్డా చైతన్య, అంబటి ప్రభుదాస్, పార్టీనాయకులు గద్దె చౌదరి, గొట్టిపాటి వాసు, బాచిన శరత్, తదితరులు ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



## గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

**చిలకలూరిపేట, జనవరి30, ప్రభాతవార్త:**

సత్యం , అహింస అనే ఆయుధాలతో గాంధీజీ ప్రపంచానికి కొత్తదారి చూపించి మహాత్ముడయ్యాడని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జాతీపిత మహాత్మాగాంధి 75వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ప్రపంచ దేశాలకు గాంధియిజం ఇప్పుడొక పాఠం అయిందని, గాంధీజి సిద్ధాంతాలు నేటిపాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. భారతీయులుగా గాంధీజీ నమ్మిన సిద్ధాంతాలను ఆచరించినప్పుడే, ఆశయాలను నెరవేర్చినపుడే ఆయనకు నిజమైన నివాళులు అని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, రాష్ట్ర నాయకులు, జిల్లానాయకులు, పార్టీలోని వివిధ హోదాలలో ఉన్న నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, అన్ని వార్డుల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు పాలొని నివాళులు అర్పించారు.









పలుపార్టీలు, పలుసంస్థల ఆధ్వర్యంలో పట్టణంలో మహాత్మాగాంధి వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు. బిజెపి కార్యాలయంలో రాష్ట్ర ఓబిసి ప్రోగ్రాం కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజి చిత్రపటానికిపార్టీ నాయకులు పొత్తూరి బ్రహ్మానందం, అన్నపురెడ్డి లక్ష్మణ్, పోతవరం సుభాని, మహబూబ్ భాషా, గుమ్మా బాలకృష్ణ, రాయుడు, నాగేశ్వరారవు తదితరులు పాల్గొని గాంధీజి చిత్రపటానికి నివాళులు అర్పించారు. జనసేన పార్టీ కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు పఠాన్ ఖాదర్‌భాష, తోట రామాంజనేయులు, లీలా కిషోర్, స్టీల్ అంజి, వెంకటస్వామి, పసుపులేటి సాయి, పవన్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని కెబి రోడ్‌లో ఉన్న మహాత్మా గాంధి విగ్రహనికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొపు రావూరి నాగేశ్వరరావు, కార్యదర్శి నాగేంద్రం, పొత్తూరి బ్రహ్మానందం, మురికిపూడి ప్రసాద్, పోలిశెట్టి మస్తాన్ వాసవి క్లబ్ నాయకులు తవ్వా నాగమల్లేశ్వరారవు, పసుమర్తి సత్యనారాయణ, అర్వపల్లి సత్యనారాయణ, మద్ది గురునాథం, శిఖాకొల్లి రామారవు తదితరులు నివాళులు అర్పించారు. ఆర్యవైశ్య కళ్యాణమండపం ఆవరణలో ఉన్న మహాత్మాగాంధి విగ్రహనికి కళ్యాణమండపం కార్యదర్శి పొట్టి శ్రీరాములు, కోటకృష్ణుడు, ఆవోపా నాయకులు కొలిశెట్టి సతీష్, కొత్తూరి సతీష్, చేవూరి కృష్ణమూర్తి, ఆలపాటి కాలేష, రామలింగేశ్వరారవు, దాచేపల్లి నాగేశ్వరరావు, ఐతా శ్రీనివాసరావు, ఐతా ప్రసాద్, సామా శ్రీనివాసరావు, పి రామారావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ మహాత్మాగాంధి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోవిందు శంకర శ్రీనివాస్, బి రామకోటేశ్వరావు, శ్రీరాంరెడ్డి, యం శ్రీనివాసరావు, షేక్ నసిరుద్దిన్, అనీల్‌కుమార్, విజయకుమార్, మురళి, కరిముల్లా, భాషా, ఈశ్వర్, స్వప్నకుమార్, వెంకటరత్నం, శ్యాంబాబు, హరిబాబు, శ్రీహరి, రాజా, ఆలి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. మండలంలోని బొప్పూడి గ్రామంలో ఉన్న హైస్కూల్‌లో మహాత్మాగాంధి విగ్రహనికి పాఠశాల ప్రధానోపాధ్యయడు బి వెంకటేశ్వర్లు, తల్లిదండ్రుల కమిటి ఛైర్మన్ షేక్ పున్నా, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## సాతులూరులో అగ్నిప్రమాదం-వైన్‌షాప్ పూర్తిగా దగ్ధం

**నాదెండ్ల, జనవరి30, ప్రభాతవార్త:**

మండలంలోని సాతులూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ మద్యం షాపులో సోమవారం అగ్నిప్రమాదం జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో షాప్‌లో ఉన్న లక్షల విలువచేసే మద్యం సీసాలు పూర్తిగా కాలిపోయాయి. సంఘటన జరిగిన వెంటనే స్థానికులు చిలకలూరిపేట అగ్నిమాపక కార్యాలయానికి ఫోన్ చేయడంతో అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు వచ్చి మంటలు ఆర్పివేసారు. అప్పటికే షాపులో ఉన్న మద్యం సీసాలన్ని పూర్తిగా కాలిపోయాయి. నాదెండ్ల పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## టిడిపి నాయకుడు షేక్ అబ్దుల్ మియా చిత్రపటానికి ఘననివాళి

**చిలకలూరిపేట, జనవరి30, ప్రభాతవార్త:**

పట్టణంలోని 30వ వార్డుకు చెందిన టిడిపి నాయకుడు షేక్ అబ్దుల్ మియా ఎలియాస్ బచ్చాసాహెబ్ మేస్త్రి ఇటీవల మృతి చెందారు. కాగా వారి నివాసానికి మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లరావు సోమవారం వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుమారుడు టిడిపి నాయకుడు షేక్ అబ్దుల్ ఖుమీర్, వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు పార్టీ నాయకులు షేక్ కరిముల్లా, టిడిపి సత్యం, మద్దిబోయిన శివ, షేక్‌రఫీ, అజారుద్దిన్, గ్రామ పార్టీ నాయకలు పాల్గొన్నారు.

## జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారుడికి 10వేలు ఆర్ధిక సహాయం

**చిలకలూరిపేట, జనవరి30, ప్రభాతవార్త:**

జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలకు ఎంపికఅయిన కొండవీడు గ్రామానికి చెందిన కట్టా నందప్రకాష్‌కు సోమవారం పట్టణంలోని జ్ఞానేశ్వర ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా రూ10వేలు ఆర్ధిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా జాన్‌సైదా మాట్లాడుతూ నందప్రకాష్ జాతీయ స్థాయి పోటీలలో రాణించి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎన్నిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొంటు శ్రీనివాసరెడ్డి, మానుకొండ శేషిరెడ్డి, నకరికంటి శ్రీకాంత్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో పనిచేసే మంత్రులకంటే మాటలు చెప్పే మంత్రుల ఎక్కువయ్యారు

**: జనసేన నాయకుడు పెంటేల బాలాజీ**

**చిలకలూరిపేటటౌన్, జనవరి30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పనిచేసే మంత్రులకంటే మాటలు చెప్పే మంత్రుల ఎక్కువయ్యారు అని జనసేన నాయకుడు పెంటేల బాలాజీఅన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికలలో జనసేన పార్టీనుండి పొత్తులు ఉన్నాలేకున్నా మా నాయకుడు పవన్‌కళ్యాణే ముఖ్యమంత్రి అభ్యర్ధి



అని వివరించారు. పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రి అభ్యర్ధా, చంద్రబాబు ముఖ్యమంత్రి అభ్యర్ధా అనేవి ఇప్పుడు అవసరంలేదని ఎడాది తరువాత ప్రజలే ఓటు రూపంలో తెలియచేస్తారని తెలిపారు. ప్రజాసమస్యలు గాలికి వదిలేసి, ఏదో చేశామంటూ ప్రతిరోజు పత్రికలద్వారా ఊదరగొట్టటం రాష్ట్ర మంత్రులకు అలవాటైపోయిందని విమర్శించారు. నియోజకవర్గంలో 90కోట్ల రూపాయిలతో అభివృద్ధి చేశామని చెపుతున్నారని అవి ఎక్కడ చేశారో చూపించగలరా అని ప్రశ్నించారు. మూడున్నర సంవత్సరాలు క్రితం కట్టిన టిడ్కో ఇళ్లకు ఇంతవరకూ కరెంటు, మంచినీళ్లు, డ్రైనేజి, కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో లబ్దిదారులు గృహలలో చేరటంలేదని అన్నారు. కౌన్సిల్ హాల్‌లో సమావేశం పెట్టి 2,150మంది లబ్దిదారులకు తాళాలు అందించామన్నారు. అంతమందికి తాళాలు అందిస్తే 25మంది లబిద్దారులు మాత్రమే ఎందుకు ఉంటున్నారని ఆయన ప్రశ్నించారు. ఫిబ్రవరి 10వ తేదీలోగా టిడ్కో గృహలకు అన్ని సదుపాయాలు కల్పించి అందరికి గృహలు అందించకపోతే ఆమరణ నిరాహారదీక్ష చేపట్టటం ఖాయమని ఈ సందర్భంగా వివరించారు. నందమూరి తారకరత్న ఆరోగ్యం సమకూరి త్వరగా కోలుకోవాలని జనసేన పార్టీ తరుపున కోరుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకలు అచ్చుకోల అరుణ్, పి వెంకటేశ్వర్లు, గణేష్, ఎస్ఆర్‌టైలర్ శ్రీనివాసరావు బాలకృష్ణ, భాను ప్రకాష్, హేమంత్ పాల్గొన్నారు.

## అడ్వాన్స్డ్ నానోపెటీరియల్స్ పై జాతీయ సదస్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 30, ప్రభాతవార్త :** నానో టెక్నాలజీ విభాగంలో ఫిబ్రవరి 21,22 తేదీల్లో "అడ్వాన్స్డ్ నానోపెటీరియల్స్ ఎనర్జీ అండ్ కెటాలసిస్"అనే అంశంపై జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నట్లు విభాగాధిపతి ఆచార్య హరిబాబు తెలిపారు. నానోటెక్నాలజీ నందు నిపుణులైన ఆచార్యులు, శాస్త్రవేత్తలు వక్తలుగా ఎనర్జీ, కెటాలసిస్ మరియు అదునాతన నానో పెటీరియల్స్ నందు మారుతున్న శాస్త్ర, పరిశోధన అంశాలపై ప్రసంగిస్తారు. ఆసక్తిగల పరిశోధకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ సెమినార్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సెమినార్ గోడపత్రికను విసి రాజశేఖర్, రెక్టార్ వరప్రసాదమూర్తి, కోశాధికారి డాక్టర్ ఎం.శ్యామ్ సుందర్, అధ్యాపకులు డాక్టర్ జి.గిరిధర్, డాక్టర్ బసవయ్య, చందు ఎ.శేఖర్ పాల్గొన్నారు.

## గాంధీపార్కును త్వరతిగతిన ప్రజలకు అందుబాటులోనికి తేవాలి

**గుంటూరు నగరపాలక సంస్థ, జనవరి 30, ప్రభాతవార్త :** గాంధీ పార్కు అభివృద్ధి పనులను ప్రతిరోజు సమీక్షచేస్తానని, పనులు వేగంగా చేపట్టి పార్కుని ప్రజలకు త్వరగా అందుబాటులోనికి తీసుకురావడానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ప్రకారం చర్యలు తీసుకోవాని నగర కమిషనర్ కీర్తి చేకూరి నగరపాలక సంస్థ ఎస్ఈ ని ఆదేశించారు. ఈ సందర్భంగా కమీషనర్ పారుక పనుల పురోగతి పైఎస్ఈ కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ గాంధీపార్కు అభివృద్ధి పనుల్లో భాగంగా లాన్, విద్యుత్ స్థంభాలు ఏర్పాటుపూర్తయ్యాయని మెయిన్ గేటు, వాకింగ్ ట్రాక్ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. డైనోసార్ పనులు, ఇతర పనులు కూడా నిర్ధేశిత గడువు ప్రకారం కాంట్రాక్టర్ చేసేలా ఇంజనీరింగ్ అదికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎప్పటికప్పుడు నిర్ధేశిత గడువులోగా పనులు జరిగేలా ఎస్ఈ, ఈఈలు నేరుగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పర్యటనలో ఎస్ఈ భాస్కర్, ఈఈ కోటేశ్వరరావు, డిఈఈలు శ్రీనివాసరెడ్డి, కళ్యాణరావు ,ఏడిహెచ్ రామారావు, ఏఈ రాంబాబు, కాంట్రాక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



## శ్రీత్యాగరాజ స్వామివారి సంకీర్తనలు అజరామరం

**-సంకీర్తనాచార్య మాఢభూషి వేదాంత నరసింహాచార్యులు**

**గుంటూరు కల్చరల్, జనవరి 30, ప్రభాతవార్త :** భారతీయ సాంస్కృతిక జీవన విధానంలో త్యాగరాజ స్వామి వారి సంకీర్తనలు అనాదిగా పెనవేసుకోవడం ద్వారా వారి మనోఫలకాలపై ఆ దేవదేవుని ప్రత్యక్షంగా దర్శిస్తూ జన్మలు సార్థకం చేసుకుంటున్నారని వాగ్గేయకారులు మాడభూషి వేదాంత నరసింహాచార్యులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం అన్నమయ్య, పద్మావతి కళావేదికలపై శ్రీ సరస్వతీ సంగీత విద్వత్ సభ ఆధ్వర్యంలో మాడభూషి వేదాంత నరసింహాచార్యులు శిష్యగణం శ్రీ సద్గురు త్యాగరాజ స్వామి వారి 175వ ఆరాధన ఉత్సవంలో భాగంగా 12గంటల పాటు లఘు అఖండం పేరుతో త్యాగరాజ స్వామివారి సంకీర్తనలు ఆలాపన చేసి రసజ్ఞులను భక్తి పారవశ్యంలో ముంచెత్తారు. మారెళ్ళ వామన్‌కుమార్, డాక్టర్ ఎన్ పావని, సీత, సువర్ణ విద్య, అనురాధ, గీతారామ్మోహన్, స్నిగ్ధ, నిరుక్త, సుముఖి, ఐశ్వర్య, తమ గాత్ర విన్యాసాలతో అలరించారు. వయోలిన్ పాలేటి గోవర్ధన్, చావలి శ్రీనివాస్, పెరవలి నందకుమార్, మృదంగం కే.జగన్మోహిని, బి.సురేష్‌బాబు, ఘటం ఎం.హరిబాబులు వాయిద్య సహాకారాలు అందజేశారు. కార్యక్రమంలో వాగ్గేయకారులు ఓగిరాల రామకృష్ణ, ఆలయ కమిటీ అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య, డాక్టర్ తపతి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## నత్తనడకన గుంటూరు ఛానల్‌లో గుర్రపుడెక్క తొలగింపు

**వట్టిచెరుకూరు, జనవరి 30, ప్రభాతవార్త :** ప్రకాశం బ్యారేజి వద్దగల కొండవీటివాగు వాటర్ పంపింగ్‌హౌస్ నుండి కొండవీటి వాగు నీరు, కృష్ణానది నీరు కలసి 47కిమీ దూరంలో ఉన్న గారపాడు లాకుల వరకు దాదాపు 50సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మాణాలు చేపట్టి ప్రజలకు సాగునీరు, తాగునీరు సమస్యను తీర్చారు. కానీ కొండవీడు వాగు నుంచి వచ్చే గుర్రపు డెక్క ఆకు గుంటూరు చానల్ వాహిని ప్రవాహానికి ఏటా పెద్ద గడ్డు సమస్యగా మారింది. ఈ నేపధ్యంలో ప్రభుత్వాలు సంవత్సరానికి 2సార్లు కాంట్రాక్ట్ పద్ధతిలో తొలగింపు ప్రక్రియ చేపడుతున్నాయి. ఒక్కోసారి ప్రభుత్వాల నుంచి నిధులు విడుదల ఆలస్యం అవుతూ ఉండడంతో కాంట్రాక్టర్లు వాహినిలోని గుర్రపుడెక్కకు తొలగింపు పనులు మధ్యలోనే ఆపేస్తున్నారు.



--ప్రస్తుతం గుంటూరు చానల్ వాహిని లో గుర్రపుడెక్క ఆకు, గడ్డి పేరుకుపోయి నీటి ప్రవాహానికి ఆటకంగా మారడంతో కింది పొలాలకు నీరందక పలు ఇబ్బందుల పడుతున్నామని రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు వార్తా పత్రికలో వార్తలు రాగా, స్పందించిన ప్రభుత్వం తాజా ఉత్తర్వులతో గుంటూరు వాహినిలో ఒకపక్కనుండి ప్రొక్లైనర్ల సహాయంతో సుమారుగా 15రోజుల నుండి గుర్రపు డెక్క ఆకు, గడ్డిని తొలగిస్తూ ఉన్నారు. నిర్ణీత సమయంలో వాహిని శుభ్రం చేయాలన్న నిబంధన ఉన్నా, నిర్వాహకులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడేఅన్నట్లు నిదానంగా పనులు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. అనంతవరప్పాడు లాకుల నుండి గారపాడు లాకుల వరకు ప్రొక్లైనర్లు 15రోజుల నుండి పనులు చేస్తున్నా వాహినికి ఒకవైపు కూడా శుభ్రం చేయడం పూర్తి కాలేదంటే పనులు ఎంత నిదానంగా జరుగుతున్నాయో అర్ధం చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ప్రస్తుతం మండల పరిధిలో అనంతవరప్పాడు వద్ద వాహినికి 2వ వైపు ఉన్న గుర్రపుడెక్క ఆకు మళ్ళీ పూర్తిగా వాహినిని కప్పేసింది. అసలేం జరుగుతుందో అర్ధంకాక రైతులు ఆందోళన చెందుతున్నట్లు సంబంధిత సమస్యపై అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు వాపోయారు.

## 2నుంచి గుంటూరు ఫెస్టివల్ సీనియర్ విభాగంలో పోటీలు

**గుంటూరు స్పోర్ట్స్, జనవరి 30, ప్రభాతవార్త :** గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బి.ఆర్.స్టేడియంలో ఈనెల 231న జరగాల్సిన గుంటూరు స్పోర్ట్స్ ఫెస్టివల్ (సీనియర్స్ విభాగం) పోటీలు ఫిబ్రవరి 2వ తేదిన జరుగుతాయని ఫౌండేషన్ కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు. పోటీలు కబడ్డి, ఖోఖో, వాలిబాల్, త్రోబాల్, అథ్లెటిక్స్‌లో అండర్-14,16 విభాగాల్లో జరుగుతాయని తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు 2వ తేది ఉదయం 9గంటల్లోపు బి.ఆర్.స్టేడియంలో రిపోర్టు చేయాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు 96666 35296కి సంప్రదించాలన్నారు.

# స్కిన్ బ్రషింగ్‌తో ప్రయోజనం



స్కిన్ బ్రషింగ్.. చర్మం మీద పేరుకుపోయిన మృతకణాలను తొలగిస్తూ నిగారింపు తీసుకొచ్చే వాటిలో ఇది కూడా ఒక పద్ధతి. మెత్తని బ్రిసిల్స్ ఉన్న బ్రష్ లేదా స్పాంజిని ఉపయోగించి చర్మాన్ని శుభ్రపరిచే ఈ ప్రక్రియ వల్ల కేవలం సౌందర్యపరంగానే కాదు. ఆరోగ్యపరంగా కూడా ఎన్నో ప్రయోజనాలున్నాయి. సరైన రక్తప్రసరణకు, మానసిక ప్రశాంతతకు.. ఇలా ఈ ప్రక్రియ వల్ల ఆరోగ ఆయనికి మేలు జరుగుతుంది. ఇంతకీ ఏంటి ఈ స్కిన్ బ్రషింగ్? దానివల్ల కలిగి ఉపయోగాలు తెలుసుకుందాం...

మెత్తని, పొడవాటి బ్రిసిల్స్ ఉన్న బ్రష్ ఉపయోగించి చర్మంపై మృదువుగా రుద్దుతూ పైపొరల్లో పేరుకుపోయిన దుమ్ము, ధూళి, మృతకణాలు.. వంటి వాటిని తొలగించే ప్రక్రియనే 'స్కిన్ బ్రషింగ్' అంటారు. అలాగ ఇదేమీ అంత కష్టమైనదీ కాదు.. ఇందుకు వేరొకరి సహాయం కూడా అవసరం లేదు. ఎవరికి వారు సులభంగా బ్రషింగ్ చేసుకోవచ్చు.



**ప్రయోజనాలివి...** స్కిన్ బ్రషింగ్ వల్ల చర్మంపై ఉండే మృతకణాలు, దుమ్ము, ధూళి.. వంటివి తొలగిపోవడమే కాదు.. రక్త ప్రసరణ కూడా బాగా జరుగుతుంది. ఫలితంగా చర్మం కాంతివంతంగా మారుతుంది. వృద్ధాప్య ఛాయలు కూడా అంత తొందరగా దరి చేరవు. ఈ ప్రక్రియ వల్ల కేవలం సౌందర్యపరంగానే కాదు.. ఆరోగ్యపరంగా కూడా పలు ప్రయోజనాలున్నాయి.



- స్కిన్ బ్రషింగ్ వల్ల చర్మం మెరిసిపోవడంతోపాటు, మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రస్తుత జీవన శైలిలో ప్రతిఒక్కరికీ సమస్యగా మారుతోన్న ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడానికి ఇది బాగా దోహదపడుతుంది.
- అలాగే ఈ ప్రక్రియ చర్మంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. కాబట్టి శరీరానికి ఇదో మంచి డీటాక్సిఫయర్ అని చెప్పుకోవచ్చు.
- లింఫాటిక్ వ్యవస్థ మీద ప్రభావం చూపి శరీరంలోని మలినాలు బయటకు పోయేలా చేస్తుంది. ఫలితంగా వ్యాధి నిరోధక శక్తి కూడా మెరుగవుతుంది.
- జీర్ణవ్యవస్థను క్రమబద్ధీకరిస్తుంది.
- శరీరంలో ఒకేచోట కొవ్వులు పేరుకుపోకుండా కాపాడుతుంది. అలాగే బ్రషింగ్ వల్ల సెల్యులైట్ బారిన పడకుండా కూడా జాగ్రత్తపడచ్చు.

**ఎలా చేసుకోవాలి... ?.......** సాధారణంగా చాలామంది పొడి చర్మం మీదే బ్రష్ లేదా స్పాంజ్ ఉపయోగించి బ్రషింగ్ చేసుకుంటూ ఉంటారు. అయితే దానికి బదులు స్నానం చేసే సమయంలోనే శరీరంపై ఒకసారి నీళ్లు పోసుకున్న తర్వాత కాస్త ఆరనిచ్చి ఆ తర్వాత స్కిన్ బ్రషింగ్ చేసుకోవడం వల్ల చర్మంపై పేరుకున్న మలినాలు, మృతకణాలు.. చాలా సులభంగా తొలగిపోతాయి. అంతేకాదు.. చర్మం కూడా మృదువుగా తయారై, నిగారింపు సతరించుకుంటుంది. అయితే బ్రష్‌ని ఎప్పుడూ కూడా గుండె వైపుకి వచ్చే దివశలోనే ఉపయోగించాల్సి ఉంటుంది

**ఉదా:** కాళ్లపై చర్మాన్ని శుభ్రం చేసుకునేటప్పుడు బ్రష్ లేదా స్పాంజిని కింద నుంచి పై దిశగా అంటే గుండె వైపుగా వచ్చేలా ఉపయోగిం చాలి. అలాగే మెడ వద్ద శుభ్రం చేసుకునేటప్పుడు పై నుంచి కిందకు అంటే మెడ నుంచి ఎద భాగం వైపుగానే ఉపయోగించడం మంచిది. శరీరానికి పొడవాటి బ్రిసిల్స్ ఉన్న బ్రష్‌ని లేదంటే స్పాంజిని ఉపయోగిస్తే ముఖానికి మాత్రం చిన్న చిన్న, మెత్తని బ్రిసిల్స్ ఉన్న బ్రష్‌ని ఉపయోగించాలి. శరీరానికి ఉపయోగించిన బ్రష్ లేదా స్పాంజిని ముఖానికి వాడకూడదు. ❑

# వ్యాపారంలో రాణిస్తూనే ఎంతో మందికి ఉపాధి..

కష్టాలన్నీ ఒకేసారి దాడిచేయడం అంటే ఏంటో ఈమె జీవితాన్ని చూస్తే అర్థమవుతుంది. డిగ్రీ అయినా పూర్తికాలేదు.. నాన్న మరణించారు. వ్యాపార నష్టంతో చేతిలో చిల్లిగవ్వ మిగల్లేదు. కొత్తవ్యాపారంలోకి అడుగుపెడితే అక్కడా సవాళ్లు.. ఆపై అనారోగ్యం! మరణం అంచులదాకా వెళ్లింది. వీటన్నింటినీ చిరునవ్వుతోనే దాటింది నిధి. విజయ చిహ్నాలు, జ్ఞాపికలు, బహుమతుల వ్యాపారంలో రాణిస్తూనే ఎంతోమందికి ఉపాధినీ కల్పిస్తోన్న ఆమె గూర్చి తెలుసుకుందాం..



డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నప్పుడు నాన్న అకస్మాతుగా చనిపోయారు. ఆయన నీడలో భద్రంగా ఉన్న మాకు అప్పటి నుంచి కష్టాలు పరిచయమయ్యాయి. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి. మాది మహారాష్ట్రలోని గుడ్‌గావ్. నాన్నది కంప్యూటర్స్ వ్యాపారం. నాన్న పోయాక మాకు రావాల్సిన మొత్తం రాలేదు. ఎంతోమంది ముఖం చాటేశారు. ఇల్లు తప్ప ఏమి మిగల్లేదు. అమ్మకు ఇల్లే లోకం. తమ్ముడు చిన్నవాడు. దీంతో ఇంటి బాధ్యత తీసుకున్నా. ఏం చేయాలన్నా కనీసం డిగ్రీ ఉండాలనిపించింది. నాన్న వ్యాపారాన్ని చూసుకుంటూనే చదువు కొనసాగించా. ఈసారి నష్టంతో చిల్లిగవ్వ కూడా మిగల్లేదు. ఇక కొనసా గించలేనని అర్థమైంది.

**తాజ్‌మహల్ కావాలన్నారు. ...** నాకు ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అంటే ఆసక్తి. ఇంట్లో పనికిరాని వస్తువులతో బొమ్మలు తయారు చేసేదాన్ని. కాస్త శిక్షణ ఉంటే బాగుంటుందనుకుంటున్న తరుణంలో స్నేహితురాలు అమెరికాలో ట్రోఫీల డిజైనింగ్‌పై జరుగుతోన్న పెద్ద ప్రదర్శన గురించి చెప్పింది. అక్కడికెళితే ట్రోఫీల డిజైన్లు, వాటిని రూపొందించే సంస్థల విధానాల తెలుసుకోవచ్చు. పైగా మన దగ్గర అలాంటి పెద్ద సంస్థలేవీ లేవు. కానీ డబ్బులేవి? స్నేహితులకు పరిస్థితి చెబితే రూ. 10 లక్షలు పోగు చేసిచ్చారు. అలా 2000లో అమెరికా వెళ్లా. ట్రోఫీల తయారీ పరికరాల దగ్గర్నుంచి ఎన్నో అంశాలు తెలుసుకున్నా. శిక్షణా తీసుకున్నా. నాపై నాకు నమ్మకం వచ్చాక 2001లో ఢిల్లీలో 'పినాకిల్ రివార్డ్స్ అండ్ రికగ్నైజేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభించా. మా ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం సంస్థలను సంప్రదిస్తున్నప్పుడు 'పిజ్జా హట్' 'గ్లాస్ లోపల తాజ్‌మహల్ వేయగలరా' అనడిగారు. మొదటి ఆర్డరు.. వెంటనే ఒకే చెప్పేశా. ఎన్నో ప్రయోగాలు చేశాక కానీ.. వాళ్లు కోరినట్లుగా రాలేదు. దాంతో సంపాదించింది రూ. వెయ్యే అయినా ఆత్మ విశ్వాసం పెరిగిన రోజది. అందుకే ఆ మొత్తం నాకు చాలా ప్రత్యేకం ఆ రోజు నుంచి ఈ 22 ఏళ్లలో ఆ సంస్థ నుంచి ఎన్నో ఆర్డర్లు. వాళ్ల ట్రోఫీలు, జ్ఞాపికలు, సిబ్బందికి కానుకలు వంటివన్నీ నేనే డిజైన్ చేసిస్తున్నా. రెండో ఆర్డరు ఓ పెద్ద కంప్యూటర్ సంస్థది. గ్లాస్, క్రిస్టల్‌తో మొమెంటోలు చేసిచ్చా. అప్పుడూ పేరొచ్చింది. క్రమేపీ ఆర్డర్లిచ్చే సంస్థల సంఖ్య పెరిగింది. ఇప్పుడు వేలాది సంస్థలకు పర్మినెంట్ డిజైనర్‌నయ్యా.

**సవాళ్లెన్నో....** ప్రశంసలే కాదు.. సవాళ్లూ ఎన్నో ! కారణం చెప్పకుండా కొన్ని ఆర్డర్లు రద్దయ్యేవి. అతుకుల వద్ద వస్తోన్న బబుల్స్, మృదుత్వం లేకపోవడం వంటివి కారణాలని తెలిసింది. రెండేళ్లు సిబ్బందికి సరిగా జీతాలూ ఇవ్వలేకపోయా. ఎన్నో పరిశోధనలతో ఒక్కోదాన్నీ ఓపిగ్గా అధిగమించా! అయిదేళ్లకు ఆర్డర్లు పెరిగాయి. రోహిత్‌సేథ్‌తో వివాహ బంధమూ బాగుంది అంతా సవ్యంగా సాగుతోందనుకుంటే తీవ్ర కడుపునొప్పి.. గిలగిల్లాడేదాన్ని. ఆసుపత్రులెన్ని తిరిగినా ఫలితం లేదు. చివరకు బెంగళూరులో అనారోగ్య కారణాన్ని గుర్తించి, ఒక కిడ్నీ సగం తొలగించారు. అప్పుడు కానీ పదేళ్ల ప్రత్యక్ష నరకం దూరం కాలేదు. అంత అనారోగ్యం లోనూ సంస్థ మీద శ్రద్ధ తగ్గించలేదు. కాబట్టే. నెలకు 10వేలకుపైగా ఆర్డర్లు. 100 మందికి పైగా సిబ్బంది పనిచేస్తున్నారు. వార్షికాదాయం రూ.కోటి వరకూ వస్తోంది. ఎల్‌అండ్‌టి, బాష్, వోల్వోతోపాటు 3000కు పైగా దేశ, విదేశీ సంస్థలతో పనిచేశా. ఢిల్లీ బెంగళూరుల్లోనే ఉన్న శాఖలను దేశావ్యాప్తం చేయడం నా లక్ష్యం. ❑

# వస్తువులు దొరకడం లేదా ?

ఉదయాన్నే పని హడావుడిలో ఉంటాం. సాధారణంగానే ఏదెక్కడ పెట్టామో త్వరగా గుర్తుకురాదు. దీనికితోడు ఆయనా, పిల్లలూ.. తాళాలు, పుస్తకాలు ఎక్కడో పెట్టుకొని కనిపించడం లేదంటూ గోల! ఈ తిప్పలు తప్పాలా.. ఈ చిట్కాలు పాటించేయండి.



- ఎక్కువగా ఎక్కడో పెట్టి వెతికేది ఏది? దీన్ని ఆలోచించండి. వాటిని ఎక్కడ పెడుతున్నా ఒకచోట నోట్ చేయడం తప్పని సరి చేసుకోండి. కొద్దిరోజులకు ఒకేచోట పెట్టడం అలవాటుగా మారుతుంది. ఇక మరచిపోలేరు. తాళాలు, చెవిదిద్దులు, కళ్లజోడు దేనికైనా ఇదే సూత్రం.
- ఆఫీసు నుంచి రాగానే పర్సు అలా పడేస్తారు. పిల్లలూ బ్యాగులు విసిరేయడం ,హోం వర్క్ చేశాక పుస్తకాలు వగైరా సరిగా సర్దుకోకపోవడమే ప్రధాన సమస్య. తీరా ఉదయాన్నే మనల్ని హడావుడి పెట్టేస్తారు. వస్తువులకు ఫలానా చోటని కేటాయించండి. వాటిని అక్కడే ఉంచాలని చెప్పేయండి. పుస్తకాలూ సర్దుకున్నాకే లేవాలన్న నిబంధన పెడితే సరి. కొన్నాళ్ల పర్యవేక్షిస్తే క్రమంగా వాళ్లే అనుసరిస్తారు.
- ఇల్లు గజిబిజిగా ఉన్నా ఇదే సమస్య! ఇల్లంతా చిందరవందరగా ఉందనుకోండి. మనసూ చిరాగ్గా ఉంటుంది. దీంతో కళ్లముందే ఉన్నా కొన్ని సార్లు కనపడవు. పని పేరుకు పోనివ్వకండి. ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉంటే పనీ సులువవుతుంది. మనసుకీ ప్రశాంతంగా ఉంటుంది. తీసిన వస్తువుని అవసరం తీరాక అదే స్థానంలో ఉంచుతుంటే పోగుపడే సమస్యా ఉండదు.
- గుర్తుకు రాకపోవడానికి మతిమరపే కారణమనిపిస్తే.. వస్తువును ఒకచోట పెట్టాక కళ్లు మూసుకొని అక్కడ పెడుతున్నట్లుగా ఊహించుకోండి. రోజులో రెండు మూడుసార్లు అలాచేస్తే గుర్తుండిపోతుందట. దీన్ని విజువలైజేషన్ థెరపీ అంటారట. ముఖ్యమైనవి, తరచూ అవసరమైన వాటి విషయంలో ఇలా ప్రయత్నిస్తే సరి. ❑

# తినాలి... సన్నగా మారాలి

ఇష్టమైన ఆహారం కనిపిస్తే.. తినేవరకూ మనసు అదుపులో ఉండదు కొన్నిసార్లు. కానీ ప్రతిసారీ అదుపు తప్పి తింటుంటే మాత్రం కెలోరీలు ఒంట్లో కొండలా పేరుకుపోతాయి. ఇలా కాకుండా.. తీసుకునే ఆహారాన్ని అని పోషకాలూ అందేలా పద్ధతుల్లో తీసుకోగలిగితే.. బరువు అదుపులో ఉంటుందంటారు పోషకాహార నిపుణులు.

- తినే తిండి ఏదో ఒకటిలే అనుకోవద్దు. దానికీ సరైన ప్రణాళిక అవసరం. ఉదయాన్నే.. మాంసకృత్తులు ఎక్కువగా ఉండే అల్పాహారాన్ని తీసుకోండి. దీంతో చాలా సేపు కడుపు నిండుగా ఉన్నట్టు అనిపిస్తుంది. ఎక్కువ శక్తినీ ఇస్తుంది. శరీరంలో అదనపు ఇన్సులిన్ సమస్య కూడా తలెత్తదు. గుడ్డులోని తెల్లసొన, మొలకలతో చేసిన టిఫిన్‌లూ, చీజ్, పాలు, ఓట్స్ వంటివన్నీ ఈ తరహావే. ఇవి జీవక్రియల్ని చురుగ్గా ఉంచే పిండిపదార్థాలను శరీరంలో విడుదల చేస్తాయి. ఫలితంగా బరువు అదుపుతప్పే సమస్య ఉండదు.



- గుప్పెడు బాదం గింజల్ని నానబెట్టి తినడం కష్టంగా ఉంటే.. వాటిని మెత్తగా చేసి ఏ ఇడ్లీ చట్నీలోనో కలిపేయండి. పొద్దున్నే నూనె ఆహారానికి బదులు.. ఆవిరి మీద ఉడికించినవి తినండి. మల్టీగ్రెయిన్స్‌తో చేసిన ఇడ్లీలూ, వడలూ వంటివి ప్రయత్నించండి. ఇవి నిదానంగా జీర్ణమై ఏదో ఒకటి తినాలనే తపనకు అడ్డుకట్ట వేస్తాయి. వారంలో సోయా, సెనగలూ ఉండేలా చూసుకోండి. ఇవి ఫోలిక్ యాసిడ్‌తో పాటు.. శరీరానికి కావలసినంత ప్రొటీన్, క్యాల్షియంలను అందిస్తాయి. మొక్కజొన్న, మొలకల చాట్ వంటివి.. స్నాక్స్‌గా మేలు.
- రాత్రి భోజనం ఎంత తేలిగ్గా ఉంటే అంత మంచిది. మసాలాలు లేని ఆహారం తినాలి. రాత్రుళ్లు మాంసాహారానికి దూరంగా ఉండండి. మరీ తినాలని అనుకుంటే గ్రిల్డ్ చికెన్ లేదా సూప్‌లని ప్రయత్నించండి.
- ఘనాహారం బదులు ద్రవరూపంలో ఉండే ఆహారం ఎంచుకుంటే బరువు సమస్య ఉండదు. సూపులూ, చక్కెరలు లేని పండ్ల రసాలూ వంటివి పిండి పదార్థాలను అదుపులో ఉంచి..బరువు పెరగకుండా చేస్తాయి. ఇందుకు సంబంధించిన ఆహార విధానాలని కచ్చితంగా పోషకాహార నిపుణుల సలహా మేరకు తీసుకుంటే మంచిది. ❑

# పర్యావరణంపై పిల్లలకు..

చిన్నారులకు పర్యావరణ కాలుష్యానికి గల కారణాలను అవగాహన కలగించాలి. మనం రోజూ వినియోగించే వాటిని రీ సైకిల్ ద్వారా ఎలా పునర్వినియోగించుకోవచ్చో నేర్పాలి. ప్రయెగాత్మకంగా చేసి చూపిస్తూ వారినీ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములను చేయాలి.

బొమ్మలు కావాలని అడిగినప్పుడు పాతవాటినేం చేశారో చూడాలి. అవి పనిచేయడం లేదంటే తిరిగి వాటిని బాగుచేయడం నేర్పాలి. వాటితో బోర్ కొట్టిందంటే మరొకరికిద్దామని ఒప్పించాలి. వాటన్నింటినీ చక్కగా ప్యాక్ చేసి పేద పిల్లలకు కానుకగా ఇవ్వడం అలవాటు చేయాలి. అందులో ఉండే సంతోషమెలా ఉంటుందో చిన్నారులకు బోధపడుతుంది. అలాగే కొత్తబొమ్మల ఎంపికలో చెక్కని ఎంచుకునేలా ప్రోత్సహించాలి. ప్లాస్టిక్, మెటల్ వంటివి త్వరగా భూమిలో కలవవు అనేది వారికి అగాహన కలిగించాలి.



**క్రాఫ్టతో...** క్రాఫ్ట్ వర్క్ నేర్పిస్తే వారిలోని సృజనాత్మకత బయటకొస్తుంది. పాత అట్టపెట్టెలతో బొమ్మలు తయారు చేయడం, పనికి రాని వస్తువులతో గృహోపకరణాలు చేసి వరి గది గోడకు తగిలించడం వంటివి చేయించాలి. ఇవన్నీ పిల్లల్లో రీసైకిల్ పద్ధతిని అలవడేలా చేస్తాయి. పాత అట్టలపై రంగులేసి అందమైన పెయింటింగ్స్‌గా మలిస్తే ఎలా ఉంటుందో చేసి చూపిస్తే చిన్నారులూ దాన్ని అనుసరిస్తారు.

**నీటిని...** శరీరానికి తగినంత మంచి నీటిని ఎలా తీసుకోవాలో చెప్పడంతోపాటు నీటిని వృథా చేయకూడదనేది నేర్పాలి. స్నానాలగది, వాష్‌బేసిన్ వద్ద అనవసరంగా నీటిని వృథా చేయకుండా మెలకువలు నేర్పాలి. పెద్దవాళ్లు ఇదే విధానాలను పాటిస్తే, పిల్లలూ వాటిని అనుసరించడానికి అవకాశం ఉంటుంది. వాతావరణ కాలుష్యం పర్యావరణంపై ఎటువంటి ప్రభావం చూపుతుందో తెలియజేయాలి. అలా జరగకుండా ఉండాలంటే మనవంతు కృషి చేయాలని చెప్పాలి. వాతావరణంలో మార్పులు మన మనుగడకు ఎంత ప్రమాదమో చెబుతూ.. వాటి గురించి అవగాహన కలిగించే పుస్తకాలను చదివి వినిపించాలి.

**రీ సైకిల్‌తో...** బొమ్మలేకాదు, దుస్తులనూ రీసైకిల్ చేయడమెలాగో చెప్పాలి. పాత దుస్తులను కొత్తవాటిగా మార్చుకోవడంతోపాటు బిగుతైనవి పేద పిల్లలకు అందించేలా చేయాలి. వంటింటి వ్యర్థాలను పడేయకుండా మొక్కలకు ఎరువుగా ఎలా మారుతుందో చెప్పి, తయారీలో వారినీ భాగస్వాములను చేయాలి. కొన్ని మొక్కలను వారికి దత్తత ఇచ్చి పెంచే బాధ్యత నివ్వాలి. పర్యావరణానికి పచ్చదనం ఎలా దోహదపడుతుందో చెబితే చాలు, వారిలో మొక్కల పెంపకంపై అవగాహన దానందటదే వస్తుంది. ❑

# మునగాకు రసం

**కావాల్సినవి :** మునగాకు – 50 గ్రా, నీళ్లు–100, ఎమ్.ఎల్, చింతపండు– నిమ్మకాయంత, వెల్లుల్లి రెబ్బలు – రెండు, చారుపొడి – చెంచా, టమాటా– ఒకటి, పంచదార–కొద్దిగా, ఉప్పు–రుచికి తగినంత, తాలింపు కోసం, ఆవాలు, మెంతులు, జీలకర్ర, ఎండు మిరపకాయలు, కరివేపాకు.



**తయారీ :** మునగాకుని శుభ్రంచేసి కచ్చాపచ్చాగా దంచి మరుగుతున్న నీటిలో వేసుకోవాలి. ఐదు నిమిషాల తర్వాత వడకట్టుకోవాలి. ఒక పాత్రలో 100 ఎమ్.ఎల్ నీటిని మరిగించుకుని అందులో చింతపండు, వెల్లుల్లి, పంచదార, ఉప్పు, చారుపొడి, సన్నగా తరిగిన టమాటా ముక్కలు వేసి మరిగించుకోవాలి. ఆవాలు జీలకర్రతో తాలింపు వేసుకుని అందులో చింతపండు రసం, మునగాకుల్లరసం వేసి రెండు నిమిషాల తర్వాత దింపుకోవాలి. ❑

## చెలి చిట్కా

వెన్న కరిగించే టప్పుడు అందులో కళ్లుప్పు రెండు పలుకులు వేయండి.. నెయ్యి పూసల్లా మృదువుగా వస్తుంది.



# స్వామి విరజానంద

ప్రపంచంలోని మహామహులు ఎవరికీ తెలియకుండానే గతించారు. ఉత్తమోత్తములు ఎప్పుడూ తమ జ్ఞానం చేత పేరు ప్రతిష్ఠలను పొందాలని ఆశించరు, అని అంటారు స్వామి వివేకానంద. 'ఫుట 71–లేవండి, మేల్కొనండి–02) నిజమే ఒక్కొక్కసారి శిష్యులు ప్రపంచ ప్రఖ్యాతి చెందుతారు కానీ వారిని అంతటి వారిగా తీర్చిదిద్దిన వారి గురువులు వెలుగులోకి రారు. విరజానందస్వామి అలాంటి ఒక గురువే. ఆర్య సమాజాన్ని స్థాపించి పేరుపొందిన స్వామి దయానంద సరస్వతికి జ్ఞాన భిక్ష పెట్టిన గురువు ఆయన విరజానంద స్వామి క్రీ.శ.1778 సంవత్సరములో పంజాబులోని గంగాపూర్‌లో బ్రాహ్మణ వంశంలో జన్మించారు. వారి అసలు పేరు ఎవరికీ తెలీదుగాని ఆయన్ను విరజానందుడని దండీజీ అని పిలిచే వారు. 'ఐదేండ్ల చిరుప్రాయంలో మశూచి వ్యాధి సోకి విరజానందుడు అంధుడయ్యాడు. భౌతికదృష్టిని కోల్పోయిన ఆయన అత్యంత కృషి చేసి జ్ఞాన నేత్రాన్ని పొందాడు. వేదాధ్యయనము, వ్యాకరణములో ప్రావీణ్యత సంపాదించి పండితులతో చర్చించేవాడు భారతదేశ పతనానికి కారణము ఆర్ష గ్రంథాలకు దూరం కావటం, మానవ రచిత గ్రంథాలను అంటి పెట్టుకోవటమని ఆయన విశ్వాసము. దోష పూర్ణ గ్రంథాలను నిశితంగా పరిశీలించి ఖండించాడు. ఆయన గొప్పతనాన్ని గూర్చివిని ఎవరైనా వారిని ఊరకే దర్శించటానికి వస్తే వారు తలుపువేసు కొనేవారు. జిజ్ఞాసతో వచ్చేవారికే ఆయన ఆశ్రమంలో ప్రవేశముండేది. దయానందుని మేధాశక్తిని గ్రహించి, ఆయన్ను శిష్యునిగా చేసికొని జ్ఞాన బోధ చేశారు. గురుదక్షిణ ఏమీ సమర్పించాలన్న దయానందునితో, దయానందా! జీవించినంతకాలం భారతదేశమున ఆర్షగ్రంథ ప్రచారము చేయుచు, వైదిక ధర్మ విస్తరణ కొరకు ప్రాణములనైనా ఇస్తానని ప్రతిజ్ఞ చెయ్యి. అదే గురుదక్షిణ, అన్నాడు విరజానందస్వామి దయానందుడు అలాగే చేశాడు. విరజానందుడు తన తొంభైవ ఏట క్రీ.శ.1868లో తన తనువు చాలించారు.

**- రాచమడుగు శ్రీనివాసులు**

ఆధ్యాత్మికం

# మహిళలకు పెట్టుబడుల సామర్థ్యం..

సంపాదిం చడం సరే.. మరి సరైన పద్ధతిలో పెట్టుబడులు పెట్టే సామర్థ్యం మహిళలకు ఉంటోందా? దీనికి సమాధానం కోసం 'డీఎస్పీ మ్యూచువల్ ఫండ్ విన్‌వెస్టర్, యూగవ్ (పరిశోధన సంస్థ)' సంయుక్తంగా ఒక అధ్యయనం చేశాయి. అందులో తేలిన వాస్తవాలివి..

- సంపాదించే మహిళల్లో 44 శాతం మంది మాత్రమే పెట్టుబడుల విషయంలో సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారట. అదే మగవాళ్లైతే.. 65 శాతం మంది ఎవరి జోక్యం లేకుండానే పెట్టుబడులు పెడుతున్నారు.
- ఆర్థిక నిర్ణయాల్లో 67 శాతం మంది కచ్చితంగా భర్త అనుమతి తీసుకుంటున్నారు. మరి మగవాళ్లు కూడా ఇంట్లో ఆడవాళ్ల అభిప్రాయం తీసుకుంటారా అంటే.. 40 శాతం మందే ఇంట్లో చెబుతారట.
- ఇక తండ్రి నిర్ణయాన్ని అనుసరించే విషయానికొస్తే.. మగవాళ్లే ఎక్కువగా తండ్రి నిర్ణయాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఆడవాళ్లు భర్త తర్వాతే తండ్రి అనుకుంటున్నారట.
- ఈ పరిస్థితుల్లో మార్పు రావాలంటే ఆడపిల్లలని పెంచేటప్పుడే, స్వతంత్రంగా ఆర్థిక నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహించాలని అంటున్నారు. ఆర్థిక నిపుణురాలు అధితికొఠారీ దేశాయ్. ఈ సర్వేలో మరో ఆసక్తికర కోణమూ ఉంది. సొంతంగా పట్టుబడులు పెడుతున్న మహిళల్లో అధికశాతం ఆర్థిక నిపుణుల సలహాలతోనే ముందడుగు వేస్తున్నారు. 5. పిల్లల చదువులు పదవీ విరమణ తర్వాత సౌకర్యవంతమైన జీవితం కోసం ఆడవాళ్లు ఎక్కువ దృష్టి పెడుతున్నారు. కొవిడ్ తర్వాత ఆర్థిక నిర్ణయాల్లో స్వతంత్రంగా ఉండాలని కోరుకొనే మహిళల సంఖ్య పెరిగిందట. ❑



# సింగిల్ షాట్‌లో సింగిల్ క్యారెక్టర్!

వరల్డ్ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే తొలి ప్రయత్నంగా సింగిల్ షాట్‌లో సింగిల్ క్యారెక్టర్‌తో హన్సిక ప్రధాన, ఒకే పాత్ర పోషించగా, రాజు దుస్సా రచన, దర్శకత్వంలో ఎడ్జ్ ఆఫ్ ది థ్రిల్లర్‌గా రుద్రాన్స్ సెల్యూలాయిడ్స్ పతాకంపై బొమ్మక్ శివ నిర్మిస్తున్న చిత్రం 'వన్ నాట్ ఫైల్ మినిట్స్'. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని తొలికాపీకి రెడీ అయ్యింది.. ఈచిత్రం త్వరలోప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. అతి త్వరలో ట్రైలర్‌ను విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇందులో



ఒక గంట 45 నిముషాలు పాటు సాగే ఒక ఉత్కంఠ రేపే కథను సింగిల్‌షాట్‌లోఅంతే ఎంగేజింగ్‌గా తెరకెక్కించారు.. హాలీవుడ్‌లో సింగిల్ షాట్ టెక్నిక్‌లో తెరకెక్కిన బర్డ్‌మన్.. 1917 చిత్రాల తరహాలో ఈచిత్రాన్ని రూపొందించారు. ఈ వినూత్న ప్రయోగాన్ని ఇండియాఓలనే తొలిసారిగా తెలుగులో చేయటం గొప్పవిషయం.. ఈచిత్రానికి ఎక్కడా గ్రీన్ మ్యాట్ వాడకుండా లైవ్‌గాషూట్ చేసి సిజి వర్క్ యాడ్ చేయటం ప్రత్యేక ఆకర్షణ... ఇది డైరెక్టర్ విజన్‌కు డిఓపి ప్రతిభకు తార్కాణంగా చెప్పొచ్చు. అనుకున్నదానికంటే బాగా వచ్చిందని మేకర్స్ తెలిపారు.. సైకలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కింది.. ఈచిత్రంలో పాత్రకు హన్సిక్ యాప్ట్.. ఆమె సినిమాకు చాలా హెల్ప్ అయ్యారని యూనిట్ పేర్కొంది.. తన పాత్రకుఆమె న్యాయం చేసిందని పేర్కొన్నారు. హన్సిక కెరీర్‌లోనే బెస్ట్ ఫిల్మ్ అవుతుందని అన్నారు. ఈచిత్రాన్ని అతిత్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నారు.

## కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్ 'వేద'

కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ చేసిన తాజా చిత్రం వేద.. ఈచిత్రం ఆయనకు ప్రత్యేకమైంది.. ఆయన 125 చిత్రాల మైలురాయిని గుర్తించటమే కాకుండా ఆయన భార్య గీతా శివరాజ్‌కుమార్ నేతృత్వంలోని గీతా పిక్చర్స్ ఆయన హోమ్ బ్యానర్‌లో ఇది మొదటి వెంచర్‌గా కూడ రావటం విశేషం..ఇటీవల కన్నడలోవిడుదలైన సంచలన సృష్టించిన ఈసినిమా త్వరలో తెలుగు రిలీజ్‌కు సిద్ధమైంది. కంచి కామాక్షి కలకత్తా క్రియేషన్స్ ద్వారా ఈసినిమా తెలుగులోరిలీజ్



కానుంది. దీనికి సంబంధించిన ట్రైలర్, మోషన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. నిర్మాత విఆర్ కృష్ణ మండలపాటి మాట్లాడారు.. ఈసినిమాను కథ నచ్చి కొనటం జరిగిందన్నారు. ఒక మంచిసినిమాకు ఎపుడూ తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారని అన్నారు. ఈసినిమాను తెలుగులో రిలీజ్ చేయటానికి ప్రయత్నాలు చేశారు కానీ నాకు అవకాశం దక్కిందన్నారు. త్వరలో ప్రీరిలీజ్ ఈవెంట్ జరుగుతుందన్నారు. ఎ.హర్ష దర్శకత్వం వహించిన ఈ యాక్షన్‌డ్రామాచిత్రం కన్నడలో విడుదలైన సంచలన విజయం అందుకుంది.. శివన్న, ఘనవి లక్ష్మణ్, ఆదితి సాగర్ ,శ్వేత చంగప్ప , ఉమాశ్రీ తదితరులు నటించారు.

## 'ఎన్త్ హవర్' కాన్సెప్ట్ పోస్టర్ రిలీజ్

లేడీ లయన్ క్రియేషన్స్ పతాకంపై నిర్మిస్తున్న చిత్రం ఎన్త్ హవర్.. పాన్‌ఇండియా స్థాయిలో తెలుగు, హిందీ, తమిళ,కన్నడ, మలయాళ భాషల్లో తెరకెక్కుతోంది.. ఈసినిమాలో యువ హీరో విశ్వకార్తికేయ హీరోగా నటిస్తున్నారు. యువపారిశ్రామిక వేత్త రాజు గుడిగుంట్ల స్వీయ




దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఇప్పటి వరకు ఎవ్వరూ టచ్ చేయని పూర్తి విభిన్నమైన పాయింట్‌తో పాన్‌ఇండియా లెవల్‌లో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది.. ఈసినిమా కాన్సెప్ట్ పోస్టర్‌ను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, యూనిట్‌కు శుభాకాంక్షలు చెబుతూ, మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు, నిర్మాత రాజుగుడిగుంట్ల, హీరో విశ్వకార్తికేయ, లైన్ ప్రొడ్యూ సర్ లంక దాసరి ప్రసాద్,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నాదెండ్ల సురేష్‌బాబు, డిఓపి శ్రీవెంకట్ పాల్గొన్నారు.

## 'రెబెల్స్ ఆఫ్ తుపాకులగూడెం'

ప్రవీణ్ కండెలా, శ్రీకాంత్ రాథోడ్, జయెత్రి మకానా, శివరామ్‌రెడ్డి ఇలా నలభై మంచి కొత్త నటీనటులతో రాబోతున్న చిత్రం రెబెల్స్ ఆఫ్ తుపాకుల గూడె.. వారధి క్రియేషన్స్ ప్రై.లి. బ్యానర్‌పై ఈసినిమాను జైదీప్ విష్ణుదర్శకుడిగా తెరకెక్కిస్తున్నారు. సంతోష్ మురారికర్ కథ అందించటమే కాకుండా కోడైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఫిబ్రవరి 3న ఈచిత్రం విడుదల కానుంది..




తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. దర్శకుడు జైదీప్ విష్ణు మాట్లాడుతూ, మంచి దొరికిందని అందరూ చాలా సపోర్ట్‌చేశారన్నారు. మ్యాగీ, దీక్షిత్‌లు ఈసినిమా కోసం చాలా కష్టపడ్డారన్నారు.. వినయ్ లేటుగా వచ్చాడని ఈ ముగ్గురు కలిసి బాగా హ్యాండిల్ చేశారన్నారు. తెలంగాణ పోలీసుశాఖ ఎంతో సాయం చేసిందన్నారు.. ఇద్దరు హీరోలు, హీరోయిన్లుకు థాంక్స్ అన్నారు. మణిశర్మగారు మంచి సంగీతం అందించారన్నారు. ఫిబ్రవరి2న యుఎస్‌లో రిలీజ్ అవుతుందని, ఫిబ్రవరి3న తెలుగు రాష్ట్రాల్లో విడుదల కాబోతోందన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు మణిశర్మ, ప్రవీణ్ కండేలా , శ్రీకాంత్ రాథోడ్,గౌతమ్, జయెత్రి, కెమెరామెన్ శ్రీకాంత్ అరుపుల, రైటర్ సంతోష్, కాసర్ల శ్యామ్, శివరామ్ తదితరులు ప్రసంగించారు.

## పవన్‌కళ్యాణ్- సుజీత్- డివివి దానయ్య క్రేజీ కాంబినేషన్

# యాక్షన్ డ్రామా మూవీ షూటింగ్ ప్రారంభం

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిభ గల యువ దర్శకుల్లో ఒకరైన సుజీత్‌తో ఒక భారీ యాక్షన్ డ్రామా ఫిల్మ్ కోసం చేతులు కలుపుతున్నట్టు కొన్ని రోజుల క్రితం అధికారికంగా ప్రకటన వచ్చింది.. సుజీత్ రచన, దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాత డివివి దానయ్య నిర్మిస్తున్నారు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో సురేష్‌బాబు కెమెరా స్విచ్చాన్ చేశారు. అల్లు అరవింద్, దిల్‌రాజు చేతులమీదుగా చిత్ర దర్శక, నిర్మాతలకు స్క్రిప్టు అందించారు. రన్ రాజా రన్ , సాహో చిత్రాలతో ప్రతిభగల దర్శకుడిగా సుజీత్ మంచి పేరు తెచ్చుకున్నారు. ఇపుడు పవన్‌కళ్యాణ్‌తో కలిసి పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాను అందించటానికి సిద్ధమవుతున్నారు. భారీస్థాయిలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈచిత్రానికి ప్రముఖ






రూపొందుతున్న చిత్రమిది.. ఈ ప్రతిష్టాత్మక చిత్రం పూజా కార్యక్రమం సోమవారం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్ లో జరిగింది. పవన్‌కళ్యాణ్‌తోపాటు సుజీత్, నిర్మాతలు అల్లు అరవింద్, సురేష్‌బాబు, ఎఎం రత్నం, దిల్‌రాజు, డాక్టర్ కెఎల్ నారాయణ, కెఎల్ దామోదర ప్రసాద్, బివిఎస్ఎన్ ప్రసాద్ ,జెమిని కిరణ్, పీడీవీ ప్రసాద్, నిర్మాత కార్తికేయ,దర్శకులు హరీశ్ శంకర్, శ్రీవాస్ , వివేక్ ఆత్రేయ, కోన వెంకట్, ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయి, నర్రా శ్రీనివాస్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. తొలి షాట్‌కు అల్లు అరవింద్ క్లాప్ ఇచ్చారు. సినిమాటోగ్రాఫర్ రవికె చంద్రన్ కెమెరా బాధ్యతలు చూస్తున్నారు.. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈసందర్భంగా నిర్మాత డివివి దానయ్య మాట్లాడుతూ, పవన్‌కల్యాణ్‌గారి ఇమేజ్‌కు సరిగ్గా సరిపోయే కథతో యాక్షన్ డ్రామాగా సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈచిత్రం, థమన్ అద్భుతమైన నేపథ్య సంగీతం, అద్భుతమైన ఇతర సాంకేతిక వర్గం ప్రతిభ తోడై అటు యాక్షన్ ప్రియులను, ఇటు పవన్‌కళ్యాణ్ అభిమానులకు పండుగలా ఉంటుందని అన్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.

## మార్చి 30 తర్వాత 'దసరా' గురించే టాపిక్ ఉంటుంది: నాని

యూనివర్సల్ అప్పీల్ ఉన్న సినిమాలు భాషాఅడ్డంకులను బద్దలు కొడుతున్నాయి.. కంటెంట్ అన్ని అన్నివర్గాల ప్రేక్షకులకు కనెక్ట్ అయితే సినిమా అల్‌ఇండియా సినిమా గా ప్రేక్షకుల మన్ననలుపొందుతుంది.. సినిమా మరింత లోకలైజ్డ్, ఒరిజినల్ డీప్ రూటెడ్‌గా ఉన్నట్టయితే అది మరింత యూనివర్సల్ అప్పీల్‌ను కలిగి ఉంటుంది.. నాచురల్‌స్టార్ నాని నటించిన 'దసరా' చిత్రం కూడ యూనివర్సల్ అప్పీల్ ఉన్న చిత్రం. ఇపుడు విడుదలైన టీజర్ కూడ అదే




సూచిస్తోంది.. దర్శకధీరుడు రాజమౌళి దసరా 'రా', రస్టిక్, ఇంటెన్స్ టీజర్‌ను విడుదల చేశారు., దర్శకుడు శ్రీకాంత్ ఓదెల , హీరోనాని కలిసి ఒక అద్భుతాన్ని అందించారు.. నాని క్యారెక్టరైజేషన్ లోని కీలకమైన అంశాలను గ్రేట్ యూజ్‌తో ప్రజెంట్ చేశారు. ఈసందర్భంగా నాని మాట్లాడుతూ, దసరా నాకు చాలా స్పెషల్ మూవీ అన్నారు. మార్చి 30న అందరూ దసరా గురించి మాట్లాడుకుంటారని అన్నారు. అది తప్పితే మరో టాపిక్ ఉండదన్నారు. తెలుగు సినిమా గురించి నా కాంట్రిబ్యూషన్ ఏమిటని చాలాసార్లు ఆలోచించే వాడిని అని, చాలా గర్వంగా ఒక మాట చెబుతున్నానని అన్నారు. తెలుగు, ఇండియన్ సినిమాకు ఈఏడాది నా తరపునుంచి బిగ్గెస్ట్ ట్రిబ్యూషన్ అన్నారు. శ్రీకాంత్ ఓదెల.. అది ఎందుకో ఎలాంటి సినిమా తీశాడో మార్చి 30న తెలుస్తుందన్నారు. టీజర్ జస్ట్ శాంపిల్ మాత్రమే అన్నారు. సినిమా అదిరిపోతుందన్నారు. చాలా నమ్మకంగా చెబుతున్నా 2023లో తెలుగుసినిమా నుంచి దసరా వస్తుందని, సినిమా విడుదల తర్వాత కలిసి సెలబ్రేట్ చేసుకుందామన్నారు.కార్యక్రమంలో నిర్మాత శ్రీకాంత్ మాట్లాడుతూ, దసరా చిత్రాన్ని మార్చి 30న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల అవుతుందన్నారు.

## 'మాయగాడు' ట్రైలర్‌కు విశేష స్పందన

వీరసింహారెడ్డి సినిమాలో కీలకపాత్ర పోషించి మంచి హిట్ అందుకున్న నవీన్ చంద్ర 'అందాల రాక్షసి' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే..ఆ తర్వాత నేను లోకల్,



దేవదాస్, అరవింద సమేత మూవీస్ లో నవీన్ చేసిన పాత్రలు ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి.. నేను లేని నా ప్రేమకథ, జమ్నా ప్యార్, కళా విప్లవం, ప్రణవం వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకుంది గాయత్రీ సురేష్.. ప్రస్తు తం నవీన్‌చంద్ర, గాయత్రీ సురేష్ పూజా జవేరి హీరో హీరోయిన్లుగా అడ్డా ఫేం జిఎస్ కార్తీక్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం మాయగాడు. స్వాతి పిక్చర్స్ బ్యానర్‌పై భార్గవ్ మన్నె ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. పైరసీ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న లవ్‌స్టోరీ ఇది.. ఈసినిమాలో హీరో కొత్త సినిమాలను పైరసీ చేస్తుంటాడు.. పైరసీ వలన సినీ పరిశ్రమకు ఏర్పడే నష్టాలను ఈ సినిమాలో చూపింబో తున్నట్టు తెలుస్తోంది. త్వరలో ఈచిత్రం రిలీజ్ కానుంది..

## 'యమునా నది ' ట్రైలర్



సాయిలక్ష్మి గణపతి మూవీ క్రియేషన్స్ పతాకంపై రోషన్‌బాల్ భోగట్టి, ఊర్విజ జంటగా ఎన్‌కెసాయి స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం యమునా నది.. అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. ఈచిత్రం యూనిట్ మీడియాతో మాట్లాడింది. ముఖ్య అతిథిగా తెలంగాణ ఫిల్మ్‌ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్, నటుడు దర్శక, నిర్మాత లయన్ సాయి వెంకట్, జబర్దస్త్ రాము, తాండవ కృష్ణచే చిత్రంలోని పాటలను , ట్రైలర్‌ను విడుదల చేశారు. చిత్ర దర్శక, నిర్మాత ఎస్‌కె సాయి మాట్లాడుతూ, మంచి కంటెంట్ ఉన్న సినిమాలు తీసి ఇంద్రస్టీలో మంచి పేరు తెచ్చుకోవాలనే ప్యాషన్ ఉండటంతో ఇండస్ట్రీకి రావటం జరిగిందన్నారు. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకని త్వరలో ప్రేక్షకులముందుకు రాబోతున్న ఈచిత్రాన్నిప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో రోషన్,సంగీత దర్శకుడు శ్రీరామ్ తదితరులు మాట్లాడారు.

## ఆజన్మాంతం వారిద్దరికీ రుణపడి ఉంటా: దాసరి కిరణ్‌కుమార్



ఓ సామాన్యుడు అసమాన్య టిటిడి బోర్డు మెంబర్‌గా సేవ చేసుకునే అవకాశాన్ని ఎలా దక్కించుకున్నాడు? చిన్న వయసులోనే దేవుని సన్నిధిలోకి ఎలా ఎంట్రీ దొరికింది అనే ప్రశ్నలకు సమాధానం వచ్చింది.. దాసరి కిరణ్‌కుమార్ నిర్మాతగా పరిచయమే.. ఆయన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియమితు య్యారు.. ఈసందర్భంగా దాసరి కిరణ్ కుమార్ మాట్లాడారు.. 2005 నుంచి ఎపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డిగారితో ప్రత్యక్ష పరిచయం ఉందన్నారు. ఆ పరిచయంతో మచిలీ పట్నం ఎంపి బాలశౌరిగారిని నాకు పరిచయం చేశారని అన్నారు. ఆ రోజు నుంచి ఈ రోజుఎ వరకు బాలశౌరికి కుడి భుజంగా వ్యవహరిస్తూ ఉన్నానన్నారు.. వారిద్దరి పరిచయ భాగ్యమే నాకు భగవంతునికి సేవ చేసే అదృష్టం దక్కిందన్నారు. వారి కోసం నా చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకూ పనిచేస్తానన్నారు.. నాకు ఆ శ్రీవారి సేవ చేసుకునే అదృష్టాన్ని కల్పించిన ఆ ఇద్దరికీ ఆజన్మాంతం రుణపడి ఉంటానన్నారు.. ఈసందర్భంగా తాజాగా తెనాలిలో జరిగిన అభినందనలో దాసరి కిరణ్‌కు ఘనంగా సత్కరించారు. తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌గారు దగ్గరుండి ఈసన్మాన కార్యక్రమం జరపటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సొంతూరులో సన్మానం పొందటం ఆనందంగా ఉందన్నారు. నా ప్రతి అడుగులో ఇక్కడున్నవారందరూ ఏదోరకంగా వారికి చేతనైన సాయం చేయటంతో ఈ రోజున మీ ముందు ఇలా నిల్చున్నానని అన్నారు.. మీఅందరికీ పాదాభివందనలు అని పేర్కొన్నారు. శ్రీవారికి సేవ చేసుకుంటూ అందరితో కలిసి మెలిసి ఉండి ఇంకా ఎంతో కష్టపడతానని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోకి ప్రవేశించిన దాసరి కిరణ్‌కుమార్‌కు తొలుత నందివెలుగు నుంచి భారీ ర్యాలీతో స్వాగత కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాజ్యసభ్యుడు మోపిదేవి వెంకటరమణ, ఎంపి నందిగం సురేష్, మంత్రి మేరుగ నాగార్జున, దర్శకుడు నక్కిన త్రినాధరావు, తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. నిర్మాత సత్యారెడ్డి, రచయిత విస్సు, చిరంజీవిఫ్యాన్స్ ప్రెసిడెంట్ రవణం స్వామినాయుడు తదితరులు దాసరిని, దాసరి మిత్రమండలిని అభినందించారు.

**యువ ప్రతిభానటుడు సుహాస్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'రైటర్ పద్మభూషణ్'.. నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించారు. ఈచిత్రంలో టీనా శిల్పరాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఛాయ్ బిస్కట్ ఫిల్మ్స్, లహరి ఫిల్మ్స్ బ్యానరపై అనురాగ్‌రెడ్డి, శరత్‌చంద్ర, చంద్ర మనోహర్ నిర్మించారు. ఈచిత్రాన్ని జి.మనోహర్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే సినిమా ప్రీమియర్స్ కు స్పందన వచ్చింది.. ఫిబ్రవరి 3న విడుదల చేయనున్నారు. ఈనేపథ్యంలో హీరోయిన్ టీనా శిల్పరాజ్ మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు.**



**ఈ ప్రాజెక్టు జర్నీ ఎలా మొదలైంది?**

నేను తెలుగు అమ్మాయినే. మాది హైదరాబాద్.. రైటర్ పద్మభూషణ్‌కు పనిచేసిన కాస్ట్యూమ్స్ డిజైనర్ ద్వారా ఆడిషన్ కాల్ వచ్చింది.. అంతకుముందు ది బేకర్ అండ్ ది బ్యూటీ కి మేం కలిసి పనిచేశాం. ఈచిత్రం ఆడిషన్‌సన ఇచ్చాను. తర్వాత సుహాస్‌గారితో లుక్ టెస్ట్ జరిగింది.. ఈసినిమా వస్తుందని బలంగా నమ్మాను. నేను నమ్మినట్టే సినిమా రావటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

## హైదరాబాద్ అమ్మాయినే

**ఈమూవీ ఎలా ఉండబోతుంది? ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతి కల్గిస్తుంది?**

ప్రేక్షకులకు ఒక ఎమోషనల్ రైడ్‌కి తీసుకెళ్తుం ది.. చాలా కామెడీ ఉంటుంది.. హ్యాపీ ఎమో షన్స్ ఉంటాయి.. ఒక మంచి ఫీల్‌గుడ్ మూవీని ప్రేక్షకులు ఎక్స్‌పీరియన్స్ చేస్తారు.

**ట్రైలర్‌లో మీ కామెడీ టైమింగ్‌కు చాలా మంచి స్పందన వచ్చింది.. మీ పాత్ర గురించి?**

ఇందులో నా పాత్ర పేరు సారిక.. విజయవాడకు చెందిన అమ్మాయి పాత్ర.. పద్మభూషణ్ జీవితం లో కీలకపాత్ర పోషిస్తుంది.. కథలో చాలా కీలకమైన ఊపాత్ర.. దర్శకుడు పాత్రను అద్భుతంగా రాసుకున్నారు.. నా పాత్రకు మంచి స్పందన రావటం ఆనందంగా ఉంది.. ఈ క్రెడిట్ అంతా దర్శకుడు ప్రశాంత్‌కే దక్కుతుంది.

**హీరో సుహాస్‌తో పనిచేయటం ఎలా అన్పించింది? దీన్నుంచి ఎలాంటి విషయాలు నేర్చుకున్నారు?**

సుహాస్ అద్భుతమైన ప్రతిభగల నటుడు.. కలర్‌ఫోటో నన్ను ఆకట్టుకుంది.. ఆయన సినిమాతో పరిచయంకావటం నాకు చాలా స్పెషల్. ఈ ప్రాజెక్టు గ్రేట్ జర్నీ.. ఇంతకుముందు ఒక సినిమాకు సహాయ దర్శకురాలిగా పనిచేయం వలన సినిమా గురించి అవగాహన ఉంది. అయితే ఒక యాక్టర్‌గా మనల్ని మనం తెలుసుకోవటం చాలా ముఖ్యం.. మన బలాలు ఏంటి.? బలహీనతలు ఏంటి? ఎక్కడ మనం బాగా చేయగలుగుతున్నాం.. ఎక్కడా ఇంకా మెరుగుపరుచుకోవాలి.? ఇలా చాలా విషయాలు ఈసినిమా ప్రయాణంలో నేర్చుకున్నాను.

**ఛాయ్ బిస్కట్ ఫిలిమ్స్ గురించి?**

వండర్‌ఫుల్ ప్రొడక్షన్ హౌస్... కొత్త ప్రతిభను ఎంతగానో ప్రోత్సహిస్తారు. తెలుగు కల్చర్ చాలా పాపులర్.. ఈ సంస్థలో నా మొదటి చిత్రం కావటం చాలా ఆనందంగా ఉంది..

**ఈచిత్రం గురించి ప్రేక్షకలకు ఏం చెబుతారు?**

ఇది తప్పకుండా అందరూ చూడాల్సిన సినిమా.. అందరూ కనెక్ట్ అవుతారు.. రైటర్ పద్మభూషణ్ ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుపెట్టుకునే గొప్ప అనుభూతి ఇస్తుంది.

# నోబెల్ గ్రహీత అమర్త్యసేన్‌ను అవమానించకండి

## బిజెపికి మమతా బెనర్జీ హెచ్చరిక

**కోల్‌కతా, జనవరి 30:** నోబెల్ గ్రహీత అయిన అమర్త్యసేన్‌ను అవమానించవద్దని బిజెపికి పశ్చిమబెంగాల్ సిఎం మమత బెనర్జీ హెచ్చరించారు. ఆయన సమస్యలను తీర్చకుండా కొత్త సమస్యలు సృష్టించి ఆయన ఇబ్బందులు పడేలా చేయొద్దని సూచించారు. ఇదే సమయంలో విశ్వభారతి విశ్వవిద్యాలయాన్ని కాషాయీకరణ చేయడం మానుకోవాలని హితవు పలికారు. భూ వివాదంలో అమర్త్యసేన్‌కు అండగా మమత బెనర్జీ నిలిచారు. సోమవారం ఆమె శాంతినికేతన్‌లోని అమర్త్యసేన్ ఇల్లును సందర్శించారు. అక్కడ ఆయనతో చాలాసేపు మాట్లాడారు. అనంతరం అమర్త్యసేన్ నివాసానికి సంబంధించిన భూపత్రాలను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ అమర్త్యసేన్‌ను అవమానించేలా బిజెపి ప్రయత్నిస్తున్నది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ద్వారా ప్రతిది జరగదని, ప్రజాకోర్టులు కూడా ఉన్నాయని గుర్తుంచుకోవాలన్నారు. ఈ విషయాన్ని కేంద్ర విద్యాశాఖ పరిశీలిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. బిజెపి చర్యలను నిరసిస్తూ అమర్త్యసేన్ మాట్లాడిన తర్వాత ఆయనపై బిజెపి కారాలు మిరియాలునూరుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆరోపించారు. నోబెల్ గ్రహీతను సన్మానించడానికి బదులుగా ఆయనను బిజెపి నిరంతరం వేధింపులకు గురి చేస్తున్నదని విచారం వ్యక్తం చేశారు. కేవలం 13 డెసిబుల్ భూమికోసం పోరాటం జరుగుతున్నదని చెప్పారు. విశ్వభారతి విశ్వవిద్యాలయం తప్పుడు వాదనలు చేస్తున్నదని మమత బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకం ప్రకారమే అమర్త్యసేన్‌ను అవమానిస్తున్నారని, దాంతో ఆయనకు అండగా నిలిచి సమస్యను పరిష్కరించేందుకు ఆయన ఇంటికి వచ్చినట్లు తెలిపారు. అమర్త్యసేన్ 13 డెసిబెల్ విశ్వవిద్యాలయ భూమిని ఆక్రమించారని విశ్వభారతి విద్యాలయం ఆరోపించింది. ఆ భూమిని తిరిగి ఇవ్వాలని అమర్త్యసేన్‌కు ఈ నెల 27న పంపిన లేఖలో కోరారు. ఈ నేపథ్యంలో అసలు భూమి రికార్డులను మమత బెనర్జీ తవ్వితీశారు. ఈ పత్రాలను స్వయంగా అందచేసేందుకు అమర్త్యసేన్ ఇంటికి ఆమె వచ్చారు. మరోవైపు క్యాంపస్‌లో తనకున్న భూమిలో ఎక్కువ భాగం తన తండ్రి మార్కెట్ నుంచి కొనుగోలు చేశారని, మరికొన్ని ప్లాట్లను లీజుకు తీసుకున్నారని అమర్త్యసేన్ పేర్కొంటున్నారు.





## చావనైనా చస్తా.. బిజెపితో చేతులు కలపను

### బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్

**పాట్నా, జనవరి 30:** చావనైనా చస్తాను..అంతేకానీ బిజెపితో మాత్రం చేతులు కలపనని బీహార్ ముఖ్యమంత్రి,జెడియు అధినేత నితీశ్‌కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు.బిజెపిది బోగస్‌పార్టీ అని నితీశ్ విమర్శించారు. బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్‌పై ఆధారం లేకుండా కేసులు పెడుతున్నారని కేంద్రంలో అధికారంలోఉన్న బిజెపి నేతలనుద్దేశిస్తూ నితీశ్ మండిపడ్డారు. లాలూప్రసాద్ యాదవ్‌పై కేసులు పెట్టి ఆస్తులే ఏంసాధించిందని నితీశ్ విమర్శించారు. తాము అటల్‌బిహారీ వాజ్‌పేయిని అనుసరించేవారమని నితీశ్ అన్నారు.ఆయనతో తమకుబాగుండేదన్నారు. 2017లో బిజెపితో జట్టుకట్టాం. ఆతర్వాత విడిపోయామని నితీశ్ తనపార్టీకున్న గత అనుబంధాన్ని గుర్తుచేశారు..బిజెపితో కలిసిపోటీ చేయగా, అసెంబ్లీలో తమకు తక్కువ సీట్లు వచ్చినా..తనను సిఎం పదవి చేపట్టమని బిజెపివారే కోరారని నితీశ్ పేర్కొన్నారు. అయితే,ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులనే బిజెపి ఓడించిందని నితీశ్ ఆరోపించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లోని 40 సీట్లలో 36 గెలుస్తామని చెబుతున్న బిజెపికి ఒక్క సీటు కూడారాదని నితీశ్ జోస్యం చెప్పారు.కాగా,తాము మరోసారి జెడియుతో పొత్తు పెట్టుకోబోమని, మరోసారి మోసగించే అవకాశం నితీశ్‌కు ఇవ్వమని బిజెపి బీహార్ శాఖ అధికారం ప్రకటించింది. మరుసటిరోజే అందుకు నితీశ్ కౌంటరివ్వడం గమనార్హం.

కత్తితో వీరంగం సృష్టించిన ముర్తజా అబ్బాసీకి

# మరణశిక్ష విధించిన కోర్టు



**లక్నో, జనవరి 30:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రసిద్ధ గోరఖ్‌నాథ్ ఆలయంలోకి చొరబడి కత్తితో భీభత్సం సృష్టించిన ఘటనలో జాతీయ దర్యాప్తు సంస్థ కోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో ముర్తాజా అబ్బాసీని దోషిగా తేల్చిన ప్రత్యేక ఎన్‌ఐఎ కోర్టు అతడికి మరణశిక్ష విధించింది. దాదాపు తొమ్మిది నెలల క్రితం గతేడాది ఏప్రిల్‌లో గోరఖ్‌పూర్‌లోని గోరఖ్‌నాథ్ ఆలయంలో భద్రతా కల్లోలం ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. గోరఖ్‌పూర్‌కు చెందిన ముర్తజా అబ్బాసీ కత్తితో వీరంగం సృష్టించాడు. ఆలయంలోకి బలవంతంగా ప్రవేశించేందుకు యత్నించిన అతడు అడ్డొచ్చిన యుపి పిఎసి జవాన్లపై దాడి చేశాడు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ భక్తులతో నిండిపోయిన సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు జవాన్లుగాయపడ్డారు. అనంతరం పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా అబ్బాసీని పోలీసులు పట్టుకుని అరెస్టుచేశారు. ఉగ్రకుట్రలో భాగంగానే నిందితుడు ఈ దాడికి పాల్పడినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అనంతరం ఈ ఘటనపై ఉగ్రవాద నిరోధక బృందం దర్యాప్తు చేపట్టింది. విచారణలో అబ్బాసీ నుంచి కీలక విషయాలురాబట్టారు. తనకు ఐసిస్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్నట్లు అతడు దర్యాప్తులో అంగీకరించాడు. సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో అబ్బాసీని ఎన్‌ఐఏ కోర్టు దోషిగా తేల్చింది. అతడికి మరణశిక్ష విధిస్తూ నేడు తీర్పు వెలువరించింది. అబ్బాసీ ఐఐటి ముంబయి నుంచి 2015లో కెమికల్ ఇంజనీరింగ్ పూర్తిచేశాడు.అనంతరం రెండు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగం కూడా చేశాడు.అయితే 2017 నుంచి అతడు మానసిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు అబ్బాసీ కుటుంబసభ్యులు ఆ మధ్య తెలిపారు.

# అత్యాచారం కేసులో దోషిగా ఆశారాం బాపూ

**గాంధీనగర్, జనవరి30:** పదహారేళ్ల బాలికపై అత్యాచారం కేసులో అరెస్టయి ఇప్పటికే జైలు శిక్ష అనుభవిస్తోన్న ఆధ్యాత్మికవేత్త ఆశారాం బాపూ మరో రేప్ కేసులో దోషిగా తేలారు. దాదాపు దశాబ్దకాలం క్రితం నాటి అత్యాచారం కేసు లో గుజరాత్ కోర్టు ఆయన్ను దోషిగా నిర్ధారించింది. 2013లో గుజరాత్ మొతెరాలోని ఆశారాం బాపూ ఆశ్రమంలో పని చేస్తున్న సమయంలో తనపై ఆయన పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడినట్లు ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



దీంతో ఆయనపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు కాగా దీనిపై విచారణ జరిపిన గాంధీనగర్‌లోని సెషన్స్‌కోర్టు ఈ కేసులో ఆశారాంను దోషిగా తేల్చింది. సూరత్‌కు చెందిన ఒక మహిళ ఆశారాం బాపూతో పాటు మరో ఏడుగురిపై అత్యాచారం, అక్రమ నిర్బంధం కేసు పెట్టారు. వీరిలో ఒకరు విచారణ పెండింగ్‌లో ఉండగానే 2013 అక్టోబర్‌లో మృతి చెందగా, 2014 జులైలో పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో సరైన ఆధారాలు చూపనందున ఆశారాం భార్యతో పాటు మరో ఆరుగురిని గాంధీనగర్‌లోని న్యాయస్థానం దోషులుగా పేర్కొంది. ఈ కేసులో తీర్పును రిజర్వు చేసిన న్యాయమూర్తి దోషులకు శిక్షలను ఖరారు చేయనున్నారు. 2018లో జోధ్ పూర్ ట్రయల్ కోర్టు ఆశారాం బాపూను అత్యాచారం కేసులో దోషిగా తేల్చడంతో ప్రస్తుతం ఆయన జోధ్‌పూర్ జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. గతంలో జోధ్‌పూర్‌లోని ఆశ్రమంలో 16 ఏళ్ల బాలికపై అత్యాచారం చేశారన్న ఆరోపణలపై నమోదైన కేసులో దోషిగా తేలడంతో అతడిని ఇండోర్‌లో అరెస్టు చేసిన పోలీసులు అనంతరం జోధ్‌పూర్‌కు తరలించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 80

## దేశంలో మొత్తం బాధితులు 4,46,82,719

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 80 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తంబాధితుల సంఖ్య 4,46,82,719కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,41,50,131మంది కోలుకోగా 1848 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారిసంఖ్య 5,30,740కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగాఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,37,129కి చేరగా,79,88,631 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్‌కేసుల సంఖ్య 68,29,660కి చేరింది. అందులో 67,56,893మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,72,871 చేరింది.అందులో 40,32,388మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,651కి చేరింది. అందులో 35, 56,553 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# నేటి నుంచి గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సు, రోడ్ షోలు

## ఢిల్లీకి వెళ్లిన ఏపి పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్



**విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామిక దిగ్గజాలను పెట్టుబడిదారులను ఆహ్వానించేందుకు ఉపకరించే రోడ్ షోలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తొలి రోడ్‌షో మంగళవారం ఢిల్లీలో జరగనుంది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హాజరయ్యే ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఢిల్లీ సోమవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు రాష్ట్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలు, రాష్ట్రాల నుంచి పెట్టుబడిదారులను పారిశ్రామిక దిగ్గజాలను ఆహ్వానించేందుకు పలు ప్రాంతాల్లో రోడ్ షోలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా న్యూఢిల్లీలోని లీలా ప్యాలెస్‌లో మంగళవారం కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. సుమారు 40 నుంచి 45 దేశాలకు చెందిన ప్రతినిధులను విశాఖ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానిస్తామని తెలిపారు. పారిశ్రామికంగా వివిధ రంగాలలో ప్రాముఖ్యత చెందిన అమెరికా, సౌత్ కొరియా, జపాన్, యునైటెడ్ అరబ్, ఎమిరేట్స్, సింగపూర్ తదితర దేశాలలోని పారిశ్రామిక వేత్తలకు రాష్ట్రంలోని వనరులను మానవ వనరులను గురించి వివరించనున్నామని మన రాష్ట్రంలో అమలుచేస్తున్న అత్యంత సరళమైన పారిశ్రామిక విధానాన్ని వారికి వివరిస్తామని తెలిపారు. కోవిడ్ కారణంగా గత రెండు సంవత్సరాలుగా ఇటువంటి సదస్సులు నిర్వహించలేకపోయామని మార్చిలో జరిగే సదస్సు రాష్ట్ర ముఖ చిత్రాన్ని మారుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సదస్సుకు 13 రంగాలకు సంబంధించిన పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నామని వీటిలో ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్, ఎగ్రి అండ్ ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమొబైల్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ రెన్యూబుల్ ఎనర్జీ, పెట్రోలియం, పెట్రో కెమికల్స్, హెల్త్ కేర్ అండ్ మెడికల్ ఎక్విప్మెంట్స్ ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ ఇంఫ్రాస్ట్రక్చర్, స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎడ్యుకేషన్, ఎమ్మెస్, ఎం ఇ స్టార్టప్స్ అండ్ ఇన్నోవేషన్, టెక్స్టైల్స్ అండ్ అపరల్స్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ, ఫార్మాస్యూటికల్ అండ్ లైఫ్ సైన్సెస్ రంగాలు ఉన్నాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అమర్నాథ్ చెప్పారు. కోవిడ్ పరిస్థితులను తట్టుకుని కూడా ఎంఎస్ఎంఈలకు ఇన్సెంటివ్ ఇస్తున్న విషయాన్ని అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# కన్నడ నటుడు మన్‌దీప్‌రాయ్ కన్నుమూత



**బెంగళూరు, జనవరి 30:** ప్రముఖ కన్నడ నటుడు మన్‌దీప్‌రాయ్(73) కన్నుమూశారు. గత డిసెంబర్‌లో ఆయన గుండె సంబంధ సమస్యలతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. రాయ్ మొదట ముంబయిలో థియేటర్ ఆర్టిస్ట్‌గా నటనారంగంలోకి అడుగుపెట్టారు. శంకర్‌నాగ్ దర్శకత్వంలో 1980లో విడుదలైన మించిన ఓట్ల అనే కన్నడ చిత్రంతో సినీరంగ ప్రవేశం చేశారు. శంకర్‌నాగ్ దర్శకత్వంలో వచ్చిన పలు సినిమాల్లో మన్‌దీప్ నటించారు. పుష్పక్, ఆకస్మిక, కుషి, అమృతధారే, గీత, అపూర్వ సంగమ, యేలు సుత్తిన కోటే, అసెగొట్టు మెసెగొట్టుసహా మొత్తం 500 చిత్రాల్లో మన్‌దీప్ నటించారు. బెంగాలీ అయిన రాయ్ కన్నడ చిత్ర రంగంతో అనుబంధం వల్ల కర్నాటకలో స్థిరపడ్డారు.

# మంచు దుప్పటిలో కేదార్‌నాథ్ ఆలయం



**డెహ్రాడూన్, జనవరి 30:** ఉత్తరాఖండ్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కేదార్‌నాథ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. గతరాత్రి నుంచి అక్కడ మంచు కురుస్తోందని అధికారులు తెలిపారు. కేదార్‌నాథ్ ఆలయం, దాని పరిసర ప్రాంతాల్లో సుమారు 5 అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అక్కడి కొండలన్నీ మంచు దుప్పటి పరుచుకుని శ్వేతవర్ణంలోకి మారిపోయాయి. కొన్ని చోట్ల హిమపాతం వర్షంలా కురుస్తోంది. ఈ నేపథ్యంలో పర్యాటకులకు అధికారులు మార్గదర్శకాలు జారీ చేశారు. పలు మార్గాల్లో రహదారులు మూసుకుపోయాయని, సూచనలు గమనిస్తూ ప్రయాణాలు సాగించాలని ప్రకటన జారీ చేశారు. వర్షం, మంచు కారణంగా గంగోత్రి జాతీయ రహదారిపై ధారను బంద్, బందర్‌కోట్ సమీపంలో రహదారిపై శిథిలాలు పేరుకుపోయాయి. యమునోత్రి జాతీయ రహదారిపై జానకిచట్టి, రాడి టాప్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో రోడ్లు బ్లాక్ అయింది. దయచేసి జాగ్రత్తగా ప్రయాణించండి అని ఉత్తరకాశీ పోలీసులు సూచించారు. చార్‌ధామ్‌గా పేరున్న కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రి ప్రాంతాలను యేటా వేలాది మంది భక్తులు సందర్శిస్తారు. ఏటా శీతాకాలంలో ఈ ఆలయాల తలుపులు మూసుకుంటాయి. తిరిగి పరిస్థితులు మెరుగుపడ్డ తర్వాత పర్యాటకులను అనుమతిస్తారు. ఈసారి కేదార్‌నాథ్ ధామ్ తలుపులు ఏప్రిల్ 26న, గంగోత్రి, యమునోత్రి తలుపులు ఏప్రిల్ 22న తెరుచుకుంటాయని ఆలయ కమిటీలు జనవరి 27న తెలిపాయి. బద్రీనాథ్ ధామ్ తలుపులు ఏప్రిల్ 27 నుంచి తెరుచుకోనున్నాయి. కేదార్‌నాథ్, యమునోత్రి, గంగోత్రి తలుపులు తెరిచే తేదీలను ప్రకటించడంతో చార్ ధామ్ యాత్రకు సన్నాహాలు కూడా ప్రారంభమయ్యాయి. ఈ నాలుగు పురాతన పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు భక్తులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం ఎదురుచూస్తున్నారు.

## బర్త్‌డే పార్టీలో కాల్పులు, 8మంది మృతి



**ఖెబెర్హా, జనవరి 30:** దక్షిణాఫ్రికా ఈస్టర్న్ కేప్ రాష్ట్రంలో ఇద్దరు దుండగులు జరిపిన కాల్పుల్లో 8మంది ప్రాణాలు కోల్పోయారు. ఖెబెర్హా పట్టణంలోని క్వాజాకేలే ప్రాంతంలోని ఓ ఇంట్లో ఆదివారం సాయంత్రం బర్త్ డే పార్టీ జరుగుతుండగా దుండగులు ఈ కాల్పులకు తెగబడ్డారు. పార్టీకి హాజరైన వారిలో8మంది చనిపోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. దుండగులను పట్టుకునేందుకు గాలింపు చేపట్టామని పోలీస్ అధికారులు తెలిపారు. కాల్పులకు కారణమేమిట న్నది ఇంకా నిర్ధారణ కాలేదు. గతేడాది జులైలో కూడా ఇలాంటి ఓ ఘటన ఆ దేశంలో జరిగింది. 19మంది ఆ కాల్పుల ఘటనలో మృతి చెందారు. సుమారు ఆరు కోట్ల జనాభా ఉన్న దక్షిణాఫ్రికాలో సగటున యేడాదికి 20,000మంది హత్యకు గురవుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ప్రపంచంలోనే ఇది అత్యధిక హత్యల రేట్ అన్నది గమనార్హం.

## క్షిపణి దాడి చేస్తానని పుతిన్ బెదిరించారు

### బ్రిటన్ మాజీప్రధాని బోరిస్ జాన్సన్



**లండన్, జనవరి 30:** రష్యా అధ్యక్షుడు పుతిన్ తనను బెదిరించారని బ్రిటన్ మాజీప్రధాని బోరిస్‌జాన్సన్ సంచలన ఆరోపణలు చేశారు. తనను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని క్షిపణి ప్రయోగం చేయిస్తానని బెదిరించినట్లు జాన్సన్ వెల్లడించారు. ఉక్రెయిన్‌పై సైనిక చర్య చేపట్టడానికి ముందు తనకు ఫోన్‌లో ఈ హెచ్చరిక చేసినట్లు జాన్సన్ తెలిపారు.' పుతిన్ వర్సెస్ ది వెస్ట్' పేరుతో మూడు భాగాలుగా తీసిన బిబిసి డాక్యుమెంటరీలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఉక్రెయిన్‌పై యుద్ధానికి ముందు పుతిన్ తనపై బెదిరింపులకు దిగారని జాన్సన్ ఆరోపించారు.' బోరిస్ నిన్ను ఇబ్బంది పెట్టాలని నాకు లేదు. కానీ, క్షిపణితో దాడి చేయాలనుకుంటే ఒక్క నిమిషం చాలు' అని పుతిన్ హెచ్చరించినట్లు జాన్సన్ తెలిపారు. పుతిన్ వ్యాఖ్యలకు తాను బెదిరిపోలేదని, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీకి మద్దతు ఇవ్వడం దానికి మొగ్గు చూపానని జాన్సన్ పేర్కొన్నారు. కానీ, పుతిన్‌తో జరిగిన ఆ ఫోన్ సంభాషణలో సమీపంలో భవిష్యత్తులో ఉక్రెయిన్ నాటోలో చేరబోదంటూ తాను చెప్పానని జాన్సన్ వెల్లడించారు. నాటోలో చేరేందుకు ఉక్రెయిన్‌ను రష్యా హెచ్చరించిన విషయం గమనార్హం. తమ హెచ్చరికను ఉక్రెయిన్ పట్టించుకోకపోవడంతో రష్యా దాడులకు దిగింది. యూరప్ ప్రాంతంలో రష్యా ఆధిపత్యానికి అడ్డుకట్ట వేసేందుకే నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ కూటమి ఏర్పడిందన్నది అంతర్జాతీయ రాజకీయాల పట్ల అవగాహన ఉన్నవారికి తెలిసిందే. నాటోలో అమెరికా, యుకెసహా పలు పాశ్చాత్య దేశాలు సభ్యత్వం కలిగిఉన్నాయి. నాటోలో చేరేందుకు జెలెన్స్కీ ఎంతో ఆసక్తి చూపారు. అది ఇష్టంలేని రష్యా గతేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై సైనిక చర్యను ప్రారంభించింది.



# మసీదులో బాంబు పేలుడు..

## 44 మంది మృతి, 150 మందికి గాయాలు

**ఇస్లామాబాద్, జనవరి 30:** పాకిస్తాన్ ముష్కరులు మరోసారి పేట్రేగిపోయారు. ఓమసీదు లక్ష్యంగా బాంబుదాడికి పాల్పడ్డారు. పెషావర్‌లోని ఓ మసీదులో సోమవారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 44మంది మృతిచెందగా,సుమారు 150మందికి పైగా గాయపడినట్లు తెలుస్తోంది. పెషావర్‌లోని పోలీస్‌లైన్స్ ప్రాంతంలో సోమవారం మధ్యాహ్నం మసీదులో ప్రార్థనల సమయంలో ఈ పేలుడు సంభవించినట్లు పోలీసులు వెల్లడించారు. అనేక మంది క్షతగాత్రులు తమ ఆస్పత్రిలో చేరినట్లు పెషావర్‌లోని లేడీ రీడింగ్ ఆస్పత్రి అధికార ప్రతినిధి మహమ్మద్ అసీం వెల్లడించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. మరోవైపు పేలుడు జరిగిన ప్రదేశాన్ని పూర్తిగా సీజ్ చేసిన పోలీసులు, కేవలం అంబులెన్సులను మాత్రమే అనుమతిస్తున్నట్లు తెలిపారు. ఈ పేలుడు ధాటికి భవనంలో కొంత భాగం కుప్పకూలిపోగా, ఆ శిథిలాల కింద కొందరు చిక్కుకున్నట్లు పోలీసు అధికారి సికిందర్ ఖాన్ తెలిపారు. గతేడాది కూడా పెషావర్‌లో ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. కస్సా రిసల్దార్ ప్రాంతంలోని షియా మసీదులో జరిగిన ఆత్మాహుతి దాడిలో 63 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ ఘటన మసీదులో బాంబు పెట్టడం వల్ల జరిగిందా, లేదంటే ఆత్మాహుతి దాడా అనే విషయంలో స్పష్టత రాలేదు. రోడ్లను మూసివేసిన అధికారులు రెడ్‌జోన్ ప్రకటించారు. ఈ ఘటనపై పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ స్పందించారు. ఉగ్రవాదుల ఆత్మాహుతి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

## ఒకే ఒక్కడు..ఏకంగా 33 స్థానాల్లో


# ఇమ్రాన్ పోటీ



**లాహోర్, జనవరి 30:** పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. త్వరలో జరగబోయే జాతీయ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఆయన ఒక్కరే 33 స్థానాల నుంచి పోటీ చేయనున్నారు. పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) కోర్ కమిటీ సమావేశంలో నిర్ణయించినట్లు పార్టీ వైస్ చైర్మన్ షా మహ్మద్ ఖురేషీ వెల్లడించారు. ఉప ఎన్నికలు జరిగే మొత్తం 33 పార్లమెంటరీ స్థానాలన్నింటి నుంచి పిటిఐ తరపున ఇమ్రాన్ ఖాన్ ఒక్కరే పోటీ చేయనున్నట్లు ఖురేషీ తెలిపారు. ముందస్తు ఎన్నికల విషయంలో అధికార పార్టీపై మరింత ఒత్తిడి పెంచేందుకే పిటిఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ స్థానాలకు మార్చి 16న ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు పాకిస్తాన్ ఎన్నికల సంఘం గత శుక్రవారం వెల్లడించింది. ఇందులో పంజాబ్ ప్రావిన్స్‌లో 12, ఖైబర్ పఖ్తుంఖ్వాలో 8, ఇస్లామాబాద్‌లో 3, సింధ్‌లో 9, బలోచిస్తాన్‌లో ఒక స్థానానికి ఈ ఎన్నికలు జరగనున్నాయి. గత యేడాది ఏప్రిల్‌లో జరిగిన అవిశ్వాస పరీక్షలో ఓటమి తర్వాత నేషనల్ అసెంబ్లీ సభ్యులు రాజీనామా చేయాలని పిటిఐ అధినేత ఇమ్రాన్ ఖాన్ తమ పార్టీ ఎంపీలకు సూచించారు. అందుకు అనుగుణంగానే పిటిఐ నేతలు రాజీనామా చేశారు. అయితే ఈ రాజీనామాలను జాతీయ అసెంబ్లీ స్పీకర్ ఒకేసారి ఆమోదించలేదు.వ్యక్తిగతంగా పరిశీలించాల్సి ఉందన్న కారణంతో దశల వారీగా రాజీనామాలనుఆమోదిస్తున్నారు.తాజాగా 33మంది రాజీనామాలను అంగీకరించగా,ఆ స్థానాలకు ఎన్నికల సంఘం ఉపఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. మిగతా పిటిఐ సభ్యుల రాజీనామాలను కూడా అంగీకరిస్తే, జాతీయ అసెంబ్లీ నుంచి ఇమ్రాన్‌ఖాన్ పార్టీ పూర్తిగా వైదొలిగినట్లవుతుంది. కాగా పాక్ ప్రస్తుత అసెంబ్లీ పదవీ కాలం ఈ యేడాది ఆగస్టుతో ముగియనుంది. అక్కడినుంచి 90 రోజుల్లోగా సార్వత్రికఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. అయితే అంతకు ముందుగానే ఎన్నికలను నిర్వహించాలని ఇమ్రాన్ ఖాన్ పార్టీ పట్టుబడుతోంది. ఇదిలాఉండగా, ఇమ్రాన్‌ఖాన్ ఇలా ఒకేసారి ఎక్కువ స్థానాల నుంచి పోటీ చేయడం ఇదే తొలిసారి కాదు, గతేడాది అక్టోబరులో జరిగిన జాతీయ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో 7 స్థానాల్లో పోటీ చేసి ఆరు చోట్ల విజయం సాధించారు.

## బిబిసి డాక్యుమెంటరీ నిషేధంపై

# సుప్రీంలో విచారణ



**న్యూఢిల్లీ, జనవరి 30:** 2002 నాటికి గుజరాత్ అల్లర్లతో అప్పటి సిఎం, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ పాత్రపై బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీ దేశవ్యాప్తంగా కలకలంరేపుతోంది. ఇప్పటికే బిజెపివ్యతిరేక రాజకీయ పార్టీలు,విద్యార్థిసంఘాలు పలు యూనివర్శిటీల్లో దీన్ని పలుమార్లు ప్రదర్శించాయి. కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించినా పట్టించుకోకుండా దీన్ని ప్రదర్శన కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో నిషేధాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ప్రధాని మోడీపై బిబిసి డాక్యుమెంటరీని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సోమవారంసుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. వీటిని విచారణకు స్వీకరించమే కాకుండా వచ్చేవారం విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. దీంతో వచ్చేవారం బిబిసి డాక్యుమెంటరీపై నిషేధం వివాదంలో సుప్రీంకోర్టు వాదోపవాదాలు ప్రారంభంకానున్నాయి. ఇప్పటికే గుజరాత్ అల్లర్లలో ప్రధాని మోడీకి సుప్రీంకోర్టు గతంలో క్లీన్ చిట్ ఇచ్చేసింది. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్ల విచారణ ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధాని మోడీపై బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీని కేంద్రం తమ అత్యవసర అధికారాలు ఉపయోగించి నిషేధించడాన్ని పలువురు ఇప్పటికే తప్పుబడుతున్నారు. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. దీంతో ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు పిఎస్ నరసింహా, జెబి పార్ధివాలాతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై తమ ప్రత్యేక ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను అత్యవసరంగా లిస్ట్ చేయాలని కోరుతూ సీరియల్ లిటిగెంట్ అడ్వకేట్ ఎంఎల్ శర్మ, సీనియర్ న్యాయవాది సియు సింగ్ చేసిన విజ్ఞప్తుల్ని పరిగణనలోకి తీసుకుంది. శర్మతో పాటు, ప్రముఖ జర్నలిస్ట్ ఎన్ రామ్, సామాజిక కార్యకర్త, లాయర్ ప్రశాంత్ భూషణ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మోయిత్రా మరో పిటిషన్ దాఖలు చేశారు.

# చైనా విషయంలో కేంద్రానికి డిడిఎల్ఐ వ్యూహం: కాంగ్రెస్ కౌంటర్



**న్యూఢిల్లీ, జనవరి 30:** తూర్పు లఢఖ్‌లో చైనాతో ఘర్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాన్ని కాంగ్రెస్ మరోసారి దుయ్యపట్టింది. ప్రభుత్వ వ్యూహాన్ని డిడిఎల్‌జెతో పోలిస్తే చైనాతో సరిహద్దు వివాదంపై వాస్తవాలు వెల్లడించకుండా దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తోందని, తమ చర్యలను సమర్థించుకుంటోందని విమర్శలు గుప్పించింది. డిడిఎల్ఐకు హస్తం పార్టీ చెప్పిన అర్థం–డినీ (తిరస్కరించడం), డిస్ట్రక్ట్ (దృష్టి మరల్చడం), లై (అసత్యాలు, జస్టిస్ (సమర్థించుకోవడం). ఇటీవల విదేశాంగ మంత్రి జై శంకర్ చేసిన వ్యాఖ్యలు, చైనాతో వివాదంవిషయంలో మోడీ ప్రభుత్వ విఫల విధానాలపై దృష్టి మరల్చడం వంటిదే. తాజాగా వెల్లడైన వివరాల ప్రకారం, 2020 నుంచి తూర్పు లఢఖ్‌లో మొత్తం 65 గస్తీ పాయింట్లలో భారత్ 26 పాయింట్లను కోల్పోయింది. నిజానికి 1962కు ఇప్పటికీ పోలికేలేదు. అప్పుడు భారత్ తన భూభాగాన్ని కాపాడుకోవడానికి యుద్ధం చేసింది. 2020లో మాత్రం చైనా దురాక్రమణను వ్యతిరేకించకుండా బలగాలను ఉపసంహరించుకుంటోంది. దాంతో భారత్ వేలచదరపు కిలోమీటర్ల భూభాగాన్ని కోల్పోయింది అని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్‌అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి మంత్రి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఒబామా ప్రభుత్వంలో అంబాసిడర్‌గా పనిచేసిన వ్యక్తి జైశంకర్‌ను ఉద్దేశించి అక్కడి విపక్ష నేతలను కలిసే ఉంటారు. అలాంటి వ్యక్తి నుంచి ఈ మాటలు రావడం ఆశ్చర్యంగా ఉంది. విపక్ష నేతలు ఇతర దేశాలకు చెందిన దౌత్యవేత్తలను కలవకూడదా? అని ప్రశ్నించారు. సరిహద్దుల్లో భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న వ్యాఖ్యల్ని ఇది వరకు విదేశాంగ మంత్రి తిప్పికొట్టిన సంగతి విదితమే. వాస్తవానికి వారు ఆరోపిస్తున్న భూభాగం 1962లోనే ఆక్రమణకు గురైందని తెలిపారు. 2017లో రాహుల్ గాంధీ చైనారాయబారిని కలవడంపైనా విమర్శలుచేశారు.చైనా దురాక్రమణపై ఏదైనా సమాచారం తెలుసుకోవాలంటే తాను చైనా రాయబారుల దగ్గరకు వెళ్లనని పరోక్షంగా రాహుల్ చర్యను ఎద్దేవా చేశారు. మన దేశ సైనిక నాయకత్వం దగ్గర సందేహాలను నివృత్తి చేసుకుంటానని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ స్పందన వచ్చింది.

# బాలికల గురుకుల పాఠశాలలో ఆహారం కలుషితం

- పలువురు విద్యార్థినులకు అస్వస్థత
- పరామర్శించిన కలెక్టర్, మంత్రులు





విద్యార్థినులను పరామర్శిస్తున్న మంత్రి అంబటి, మీడియాతో మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున, చిత్రంలో కలెక్టర్ శివశంకర్, ఆహారం కలుషితం కావటంతో వాంతులుచేసుకుంటున్న విద్యార్థినులు,

**సత్తెనపల్లి (పల్నాడు జిల్లా), జనవరి 30 ప్రభాతవార్త :** పల్నాడుజిల్లా సత్తెనపల్లి మండలంలోని రామకృష్ణాపురం ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో విద్యా ర్థినులు అస్వస్థతకు గురయ్యారు. వారిని హుటా హుటిన సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు తెలిపిన వివరాల మేరకు యుద్ధప్రాతిపదికన వారికి చికిత్స అంది స్తున్నారు. ఎవరికీ ఎటువంటి ప్రాణాపాయం లేకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. సంఘటన జరిగిన వెంటనే సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జేసి శ్యామ్‌ప్రసాద్, రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, సాంఘిక సంక్షేమశాఖామంత్రి మేరుగ నాగార్జున వైద్యశాలకు చేరుకొని విద్యార్థినులను పరామర్శించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు.

**ఎవరికీ ప్రాణాపాయం లేదు : మంత్రి అంబటి**

ఫుడ్ పాయిజన్ వలన ఎవరికీ ప్రాణాపాయం లేదని, తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని విద్యార్థినులు ధైర్యంగా ఉండాలని మంత్రి అంబటి రాంబాబు తెలియజేశారు. జరిగిన సంఘటన దురదృష్టకరమని, సంఘటనపై అధికారులు విచారణ చేపడతారని తెలిపారు. పాఠశాల ఆవరణలోనే వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, మరికొందరిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యసేవల అనంతరం ఇళ్ళకు పంపడం జరిగిందని మంత్రి అంబటి రాంబాబు తెలియజేశారు.

**విద్యార్థినులు సురక్షితం : మంత్రి మేరుగ నాగార్జున**

విద్యార్థినులందరూ సురక్షితంగా ఉన్నారని, ఫుడ్ పాయిజన్‌తో ఎవరికీ ఎటువంటి ప్రాణాపాయం లేదన్నారు. ప్రభుత్వం పూర్తిగా విద్యార్థినుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటుందని సాంఘిక సంక్షేమశాఖామంత్రి మేరుగ నాగార్జున అన్నారు. తల్లిదండ్రులు, గురుకుల పాఠశాలలో ఉన్న విద్యార్థినులు భయాందోళనకు గురి కావద్దన్నారు. ఇప్పటికే వైద్యసేవలతో కోలుకున్న వారిని తల్లిదండ్రులతో ఇంటికి పంపడం జరిగిందన్నారు.

**సంఘటనపై విచారణ : పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్:** గురుకుల పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటనపై పూర్తి స్థాయి విచారణ జరుగుతుందని ఇందుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు. గత రెండు రోజులుగా తీసుకున్న ఆహారం కలుషితం కావడం వలనే జరిగినట్లు ప్రాథమికంగా సమాచారం అన్నారు.

మొత్తం 130 మంది విద్యార్థి నులు అస్వస్థతకు గురయ్యారని, వీరందరికీ యుద్ధప్రాతిపదికన వైద్యసేవలు అందుతున్నా యన్నారు. ఫణిదం, పెదకూరపాడు, ఇతర ప్రభు త్వ వైద్యశాలల నుండి వైద్యులను రప్పించి మెరు గైన వైద్యసేవలు అందిస్తున్నామన్నారు.



వేంపల్లెలో మీడియాతో మాట్లాడుతున్న పీసీసీ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

# మోడీకి సాగిలపడి జగన్ పాలన

## అప్పుల ప్రదేశ్‌గా మార్చిన సిఎం: గౌతమ్

**వేంపల్లె, జనవరి 30, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ పాలన ప్రధాని నరేంద్ర మోదీకి సాగిలపడే పాలన అని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ ఎద్దేవా చేశారు. వేంపల్లెలో సోమవారం ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, కడప జిల్లా అధ్యక్షుడు నీలిశ్రీనివాస్, కదిరి ఇన్‌ఛార్జి శ్రీహరిలతో కలిసి హాథ్ సే హాత్ జోడో అభియాన్ గోడ పత్రాలు, కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసేందుకు వేంపల్లెలో పర్యటించినట్లు తెలిపారు. ముఖ్యంగా 90శాతం రాష్ట్ర ప్రజలు రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని, రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధించుకోవాలని ఎదురు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో అశేష అభిమానం ఉందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిరస్థాయిగా నిలిచారని ఆయన అన్నారు. అయితే ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల నియోజకవర్గానికి చెడ్డపేరు తేవడంతో పాటు రాష్ట్రానికి చెడ్డపేరు తీసుకువస్తున్నారన్నారు. పులివెందుల ప్రజలు చాలా మంచివారని, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. మరోసారి జగన్ గెలిస్తే రాష్ట్రాన్ని అమ్ముకుంటే తప్ప బ్రతికే పరిస్థితి లేదన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధ్రువకుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం శర్మ, ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, చెన్నకేశవ, నరసింహారెడ్డి, ఉత్తన్న, వెంకటేష్, బద్రి రాఘవయ్య, రామయ్య, శివ, తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో వెయిట్, పవర్ లిఫ్టింగ్ పోటీలు

**జగ్గయ్యపేట, జనవరి 30, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని మున్సిపల్ ఉక్కు కళావేదిక ప్రాంగణంలో సోమవారం ఏర్పాటుచేసిన 66వ స్కూల్ గేమ్స్ వెయిట్ పవర్ లిఫ్టింగ్ పోటీలను మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర లాంఛనంగా బరువులు ఎత్తి ప్రారంభించారు. పోటీల లిఫ్టింగ్ నిర్వాహక బృంద ప్రతినిధులు గంటా వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫిబ్రవరి 3వ తేదీ వరకు ఈపోటీలు కొనసాగుతాయన్నారు. 17 ఏండ్ల లోపు బాలబాలికలకు, 19 ఏండ్లలోపు స్త్రీలు, పురుషులకు వేర్వేరుగా పోటీలు జరుగుతాయన్నారు. ఈపోటీలకు అన్ని జిల్లాల నుండి దాదారు 300 మంది బాలబాలికలు, 50 మంది అధికారులు హాజరైనట్లు తెలిపారు. ఈపోటీల నిర్వహణకు సంబంధించి వసతి, ఆహారం, బహుమతులన్నింటిని ఎన్‌టిఆర్ జిల్లా ఎస్‌జిఎఫ్ కార్యదర్శి, చిల్లకల్లు జెడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు యు వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంటా వెంకటేశ్వర్లు, ఎస్‌ఎల్‌ఎం అండ్ ఎస్‌జిఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ ఎం శ్రీనివాసరావు భాగస్వాములవుతూ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. కాగా ఈకార్యక్రమంలో కౌన్సిలర్ పి రోశయ్య, నాయకులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, తన్నీరు నాగేంద్ర, దువ్వల రామకృష్ణ, చిరంజీవి, వెయిట్ లిఫ్టింగ్ అబ్జర్వర్ నాగశిరీష, శ్రీదేవి, వెయిట్ లిఫ్టింగ్ అధ్యక్ష, కార్యదర్శులు చెన్నుపాటి వజీర్, దామోదరం, బియ్యాల రామారావు, రమేష్, చీఫ్ కోచ్‌లు సతీష్, వెంకటేశ్వరరావు, బాబు శ్రీనివాసరావు, సాగర్, రమేష్, నాగమణి, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న జగ్గయ్యపేట మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ఇంటర్నేషనల్ వెయిట్ పవర్/ లిఫ్టింగ్ విజేత గంటా వెంకటేశ్వర్లు

# అవినీతిలో రాష్ట్రం ప్రథమం, అభివృద్ధిలో చివరి స్థానం

## ప్రభుత్వ ఆస్తులను తాకట్టుపెట్టి పాలన చేస్తున్న వైఎస్సార్సీ: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**పలమనేరు,జనవరి 30 ప్రభాతవార్త:** అవినీతిలో రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రథమ స్థానం, రాష్ట్ర అభివృద్ధిలో చివరి స్థానం దక్కిందని, వైకాపా అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజలపై రాక్షసత్వం ముఖ్యమంత్రి చూపుతున్నారని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు.యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గంలోని వి.కోట మండలానికి ఆయన చేరుకున్నారు. వి.కోట మండలం అన్నవరంలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు ఆయన ఘన స్వాగతం పలికారు.ఈ క్రమంలో ఆయన సమీపంలోని కర్ణాటక రాష్ట్రంలోని పెట్రోల్ బంక్‌లో యాత్ర వాహనాలకు డీజిల్ నింపుకుని రాష్ట్రంలో ఉన్న పెట్రోల్,డీజల్ ధరలకు పక్క రాష్ట్రాలలో ప్రజలు ప్రక్క రాష్ట్రాలలో పెట్రోల్,డీజిల్ నింపుకుంటున్నారని చెప్పకనే చెప్పడం జరిగింది.అనంతరం గంధారమాకులపల్లెలో వడ్డెర సంఘం సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.10 ఇచ్చే కార్యక్రమాలపై నవ్వుతున్న జగన్ బొమ్మ ఉంటుందని ,ప్రజల నుండి రూ.100లాక్కునే కరెంట్ బిల్లు,ఆర్టీసి టికెట్,చెత్త పన్ను,ఇంటి పన్ను తదితర కార్యక్రమాలపై మాత్రం ఆయన బొమ్మలు ఎందుకుండదని ప్రశ్నించారు.వడ్డెరలను సమస్యల బయట పడేసేందుకు గతంలో చంద్రబాబు సత్యపాల్ కమిటీని వేశారని ఆ కమిటీ నివేదికను జగన్ ప్రభుత్వం ఎందుకు దాచిపెట్టిందని ప్రశ్నించారు.చంద్రబాబు పాలనలో వడ్డెర ఫెడరేషన్ ను ఏర్పాటు చేసి రూ.70కోట్లు ఖర్చు చేశారని, జగన్ పాలనలో వడ్డెర కార్పొరేషన్‌ను నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు లేవని విమర్శించారు.ఎస్టీలో ఉండాల్సిన వడ్డెరలను బీసీలో పెట్టారని పేర్కొన్నారు.క్వారీలు తీసుకుని రాళ్ల కొట్టుకుని అమ్ముకోవడం వడ్డెరల కులవృత్తి అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారి నుండి క్వారీలను లాగేసుకున్నారని విమర్శించారు. వడ్డెరలు ప్రమాదవశాత్తు చనిపోతే చంద్రన్న భీమా పథకం ద్వారా రూ.5లక్షలు వచ్చేవని సహజ మరణమైతే రూ.2లక్షలు వచ్చేవని,ఇప్పుడు ప్రభుత్వం ఏ ఒక్క కార్పొరేష న్‌లోను నిధులు లేకుండా చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి ఓ వైపు నుండి రాష్ట్రానికి తాకట్టు పెట్టుకుంటు వస్తున్నారని ఇప్పటికే ప్రభుత్వానికి పాలన తలకు మించిన భారంగా మారిందని రాష్ట్రానికి ఆధాయ వనరులు లేకుండా చేసిన ప్రభుత్వం ప్రస్తుతం ఫలితం అనుభవిస్తుందని పేర్కొన్నారు.ఉద్యోగులకు జీతాలు సకాలంలో ఇవ్వలేని పరిస్థితి మన రాష్ట్రంలో ఉందన్నారు.సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు అందించిన నగదును పలు రకాలుగా ధరలు,పన్నుల పేర్లతో ప్రజల వద్ద నుండి ప్రభుత్వం వసూలు చేస్తుందన్నారు.వేల కోట్ల పెట్టుబడులతో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలను వ్యక్తి గత లాభాల కోసం రాష్ట్రం నుండి వెళ్ల గొట్టిన ఘనత వైకాపా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నారా లోకేష్

**దేశ,రాష్ట్ర భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంది:** వి.కోట జిఎంఆర్ కల్యాణ మండపంలో యువతతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశ,రాష్ట్ర భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని అటువంటి యువత నేడు మన రాష్ట్రంలో ఉపాధి లేక రోడ్డునపడ్డారని దీనికి వైకాపా సమాదానం చెప్పాల్సి ఉందని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే యువతకు ఉపాధి,రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టుబడులు కావాలని అయితే ప్రభుత్వం వాటిని మరచి పోయిందన్నారు.యువత రాష్ట్రంలో ఉపాధిలేక ప్రక్క రాష్ట్రాలకు వలసలు వెళుతుంటే ప్రభుత్వం రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావడంలో విఫలమైందని విమర్శించిరు.67 సంవత్సరాలుగా ఏపీని పలువురు ముఖ్యమంత్రులు బాగుచేస్తూ వచ్చారని అయితే జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర అభివృద్ధిని రివర్స్ గేర్ వేసి వెనక్కి శరవేగంగా తీసుకువెళుతున్నారని విమర్శించారు.ప్రభుత్వ విధానాలపై ప్రశ్నిస్తే యువతపై కేసులు పెడుతున్నారని,యువత పోరాటానికి మద్దతుగా నిలబడేందుకే యువగళం కార్యక్రమం చేపడుతున్నామని పేర్కొన్నారు.వైకాపాను ఇంటికి పంపేందుకు యువగళం యువతకు ఓ సదావకాశమని తెలిపారు.తాడేపల్లె ప్యాలెస్‌లె దాక్కున్న పిల్లి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రజల మద్య ఉండాల్సిన ఆయన పరదాలు చాటున దాక్కున్నారని విమర్శించారు.అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్రం మెడలువంచి ప్రత్యేక హోదా తీసుకువస్తా అన్న ఆయన ప్రస్తుతం తలలు వంచి ఢిలీ వెళ్లి ఢిల్లీ పెద్దల కాళ్లు మొక్కడం తప్ప రాష్ట్రం కోసం నోరెత్తిన పరిస్థితి లేదన్నారు.ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన హామీలేమయ్యాయి తాడేపల్లె ప్యాలెస్ పిల్లి అన్ని ప్రశ్నించారు.యువతకు జాబ్ క్యాలెండర్ ద్వారా 3లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి జాబ్ లెస్ క్యాలెండర్ ఇస్తున్నారన్నారు.రాష్ట్రాభివృద్ధి ఉద్యోగ,ఉపాధి కల్పనలో చంద్రబాబు బ్రాండ్ అయితే కంపెనీలు,పరిశ్రమలను తరిమేయడంలో జగన్ బ్రాండ్ అని విమర్శించారు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 175నియోజక వర్గాలల్లో మైక్రో యూనిట్స్ క్లస్టర్స్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రక్క రాష్ట్రానికి వెళ్లిన యువత మొత్తం మన రాష్ట్రానికి వచ్చి ఉద్యోగాలు చేసుకునే వరకు విశ్రమించమని హామీ ఇచ్చారు.

# వైభవంగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కుమారుడి వివాహ రిసెప్షన్

## భారీగా హాజరైన నాయకులు, కార్యకర్తలు

**అనంతపురం, జనవరి 30 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కుమారుడు భరత్-నిర్మల వివాహ రిసెప్షన్ కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. నియోజకవర్గ కేంద్రమైన రాయదుర్గంలోని రాయల్ డిగ్రీ కళాశాల ఆవరణంలో జరిగిన వీరి వివాహ రిసెప్సన్ కార్యక్రమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఈ వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంన్నాయుడు, బిజెపి ముఖ్య నేత సీఎం రమేష్, టిడిపి ముఖ్య నాయకులు కమ్మంపాటి రామ్మోహనరావు, బిటెక్‌రవి, పయ్యావుల కేశవ్, బికె.పార్థసారధి, పల్లె రఘునాథరెడ్డి, ప్రభాకర్ చౌదరి, గుండుమల తిప్పేస్వామి, పూల నాగరాజు, పరిటాల శ్రీరామ్, ఉమామహేశ్వర నాయుడు, హనుమంతరాయ చౌదరి, జితేంద్రగౌడ్, అడ్వకేట్ ఆదినారాయణ, శ్రీధర్‌చౌదరి, బుక్కరాయ సముద్రం రామలింగారెడ్డి, ముంటిమడుగు కేశవరెడ్డి, నరసనాయుడు, వెంకటరాముడు తదితరులు వివాహ రిసెప్షన్‌కు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు దగ్గరుండి పర్యవేక్షించారు.



కర్ణాటక పోలీసుల భద్రత నడమ పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్

# కర్ణాటకలో నారా లోకేష్‌కు భారీ బందోబస్తు

**కుప్పం, జనవరి 30 ప్రభాతవార్త:** కుప్పం నుంచి యువగళం పాదయాత్రను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నాలుగో రోజు పలమనేరు నియోజవ ర్గంలో అడుగు పెట్టారు. వి.కోట మండలంకు కూతవేటు సమీపంలోనే కుప్పం - పలమనేరు జాతీయ రహదారికి ఆనుకుని కర్ణాటక సరిహద్దు ప్రాంతం సైతం ఉన్న నేపథ్యంలో నారా లోకేష్‌కు కర్ణాటక పోలీసులు భారీ బందోబస్తు కల్పించారు. కర్ణాటక రాష్ట్రం బేతమంగళ డిఎస్పీ సురేష్‌రాజు 2మంది సిఐలు, 5మంది ఎస్సైలు, సుమారు 40మంది కానిస్టేబుళ్లతో నారా లోకేష్ పాదయాత్రకు బందోబస్తు నిర్వహించారు. వి.కోట మండలం సంతగట్టు క్రాస్ నుంచి మొదలయ్యే కర్ణాటక సరిహద్దులనుంచి వి.కోట పట్టణ శివారు వరకు కర్ణాటక పోలీసులు నారా లోకేష్ పాదయాత్రకు భద్రత కల్పించారు. అనంతరం వి.కోట పట్టణం సరిహద్దులకు చేరుకోగానే కర్ణాటక పోలీసులు నారా లోకేష్‌తో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపారు. తనకు భద్రత కల్పించిన కర్ణాటక పోలీసులకు నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

**కర్ణాటక పెట్రోల్‌బంక్‌లో వాహనాలకు డీజిల్ పట్టించిన లోకేష్ :** వి.కోట సరిహద్దుల్లో జాతీయ రహదారికి పక్కనే ఉన్న ఉన్న కర్ణాటక రాష్ట్రం పొంతనహళ్లికి నారా లోకేష్ చేరుకున్నారు. అక్కడే రోడ్డు పక్కగా ఓ వైపు కర్ణాటక పెట్రోల్ బంకు, మరో వైపుకు ఆంధ్ర పెట్రోల్ బంకులు ఉన్నాయి. దీంతో నారా లోకేష్ కర్ణాటక రాష్ట్ర పరిధిలో వచ్చే పొంతనహళ్లి హెచ్.పి. పెట్రోల్‌బంక్‌లో తన కాన్వాయ్ వాహ నాలకు దగ్గరుండి డీజిల్ పట్టించారు. అనంతరం ఆయనే స్వయంగా డీజిల్ నగదును బంకు నిర్వాహకులకు అందించారు. ఈసందర్భంగా లోకేష్ అక్కడివారితో మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్‌పై జగన్‌రెడ్డి బాదుడే బాదుడు అన్నారు. కర్ణాటకలో డీజిల్‌లీటరు 88రూ.లు, పెట్రోల్ లీటరు 102 రూ.లుఉండగా ఎపిలో డీజిల్‌ధర రూ 99.27లు, పెట్రోల్‌లీటరు రూ 111.50లు ఉండడంతో తనతోపాటు పాదయాత్రకు వచ్చిన ప్రజలు, కార్యకర్తలకు ధరల మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. దేశంలోనే ఎపిలో పెట్రోల్, డీజిల్ ధరలకు అధిక రేట్లు ఉన్నాయని నారా లోకేష్ పేర్కొన్నారు.

# కాకాణిలా అవినీతి పరుడిని కాను..

## సోమిరెడ్డి ధ్వజం

**నెల్లూరు జనవరి 30, ప్రభాతవార్త-వైద్యం:** కాకాణి గోవర్ధన్‌రెడ్డి నువ్వు తల్లకిందులుగా తపస్సు చేసినా సోమిరెడ్డిని అవినీతిపరుడిని చెయ్యలేవని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ మంత్రిగా ఉన్నా కూడా ప్రజల అభివృద్ధి కోసం పనులు చేయించడం చేతకాదు ఇలాంటి చేతకాని రాజకీయ నాయకుడిని ఎప్పుడు చూడలేదని, అయితే నోటిదూల తీర్చుకోవడంలో ఆయన దిట్టని చంద్రమోహన్‌రెడ్డి ఎద్దేవా చేశాడు. ఒకసారి జడ్పీ ఛైర్మన్‌గా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాడని, బండేపల్లి, దేగపూడి కాలువలకి డూప్లికేటు మోటారు పెట్టాడని కాకాణి అంటున్నాడని, మెగా కంపెనీ అధినేత నీ జగన్ అన్న వడిలో కూర్చొని ఉన్నాడు, ఇప్పుడు పోలవరంకి సంబంధించి వేలకోట్లు జగన్‌కి అందించాడు, ఆనాడు డూప్లికేటు మోటారును బిగించి ఉంటే, ఎమ్మెల్యేగా ఉన్నాడని దానిని నిరూపించే దమ్ము నీకు లేదాని విమర్శించాడు. నీకు ఇప్పుడు చేవ ఉంటే మెగా కంపెనీ ఆయనని జగన్ దగ్గరకి పోయి బ్లాక్‌లిస్టులో పెట్టించమన్నాడు. బండేపల్లి దేగపూడి లింక్ కాలువలు అర్థాంతరంగ ఆగిపోవడానికి, కాంట్రాక్టరు పారిపోవడానికి నువ్వు అడిగిన ముడుపుల వల్లే కదాని ఆయన గుర్తుచేశాడు. గత ప్రభుత్వంలో రెండు ఫేజ్‌ల్లో రూ.42కోట్లతో 11శాతం లెస్‌తో వైకాపా ఎంపీకి చెందిన మేడా కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ టెండర్ దక్కించుకుని పనులను మొదలు పెట్టిందని, ఈ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ కాంట్రాక్టర్‌ని 10శాతం ముడుపులు అడగడంతో అతను పనులు అర్థాంతరంగా ఆపేసి పారిపోయిన విషయం నిజంకాదాని అన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో రైతులను మభ్యపెట్టి మరలా కాకాణి ఇప్పుడు తన అనుచరులతో ఆ పనులు చేయించేందుకు నాటకాలు ఆడుతున్నాడన్నారు. తన సొంత పొదలకూరు మండలానికి ఈ కాకాణి ఏనాడైనా ఒక్క పనైనా చేశాడా అని ప్రశ్నించాడు. కాకాణి మూడేళ్ళలో రూ.13కోట్లతో కాలువల్లో పూడికలు తీయించినట్లు రికార్డులు నమోదు చేయించుకుని, ఇరిగేషన్ అధికారులను బెదిరించి రూ.10కోట్లుకు పైగా దోచుకుతిన్నాడని సోమిరెడ్డి ఆరోపించాడు. కాకాణిపై ఇప్పటికే అనేక కేసులు ఉన్నాయని, తాను పెట్టిన కేసులు కూడా అలాగే ఉన్నాయని, ఏ ఒక్క కేసు నుంచి గోవర్ధన్‌రెడ్డి తప్పించుకోలేడని హెచ్చరించాడు. ఇటీవల కాకాణి చేయించుకున్న సర్వేలో రానున్న ఎన్నికల్లో 17వేలకు పైగా ఓట్లతో ఓడిపోతాడని నివేదిక రావడంతో ఫ్రస్టేషన్‌కు గురై తనపై నోటికొచ్చినట్లు విమర్శలు చేయడం బాధాకరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో నాయకులు రాధాకృష్ణమ నాయుడు, దొడ్డపనేని. రాజా నాయుడు, మస్తాన్ నాయుడు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సోమిరెడ్డి

# అదానీ గ్రూపు కంపెనీలో ఎల్ఐసి పెట్టుబడులపై ఆందోళన అక్కర్లేదు

## కడప ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.శ్రీధర్

**అనంతపురం, జనవరి 30 ప్రభాతవార్త బ్యూరో:** అదాని సంస్థలకు సంబంధించిన పేర్లలో ఎల్ఐసి పెట్టుబడులకు సంబంధించి ఆందోళన అక్కర్లేదని కడప ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.శ్రీధర్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఆదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీలలో, ఈక్విటీ, డెట్ కింద ఎల్ఐసి మొత్తం హోల్డింగ్ 31/12/2022 నాటికి 35,917.31 కోట్లు అని ఆయన తెలిపారు. అదానీ గ్రూప్ అన్ని కంపెనీల కింద గత అనేక సంవత్సరాలుగా ఎల్ఐసి కొనుగోలు చేసిన ఈక్విటీ మొత్తం కఒనుగోలు విలువ 30,127 కోట్లు అని అన్నారు. 2023 జనవరి 27న మార్కెట్ వేళలు ముగిసే సమయానికి దీని మార్కెట్ విలువ 56,142 కోట్లు అని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు అదానీ గ్రూపు కింద పెట్టుబడి పెట్టిన మొత్తం 36,474.78 కోట్ల రూపాయలని, ఇవి హడావుడిగా చేసిన పెట్టుబడులు కావని, కొంత కాలం పాటు జరిగాయని చెప్పారు. అదానీ డెట్ సెక్యూరిటీలలో, ఎల్ఐసి కలిగి ఉన్న అన్ని సెక్యూరిటీల క్రెడిట్-రేటింగ్-ఎఎ కంటే ఎక్కువని, అంటే చాలా భద్రమైన పెట్టుబడులని అన్నారు. ఎల్ఐసి పెట్టుబడులన్నీ, జీవితబీమా కంపెనీలకు వర్తించే విధంగా ఐఆర్‌డిఎఐ యొక్క పెట్టుబడి నిబంధనలను అనుగుణంగా ఉన్నాయని తెలిపారు. సెప్టెంబర్ 30 , 2022 నాటికి ఎల్ఐసి నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తుల విలువ 41.66 లక్షల కోట్లు. అయితే, అదానీ గ్రూపులో ఎల్ఐసికి ఉన్న పెట్టుబడుల మొత్తం విలువ, ఎల్ఐసి నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తుల విలువలో కేవలం 0.975 శాతం మాత్రమేనని ఆయన అన్నారు. ఎల్ఐసి 66 సంవత్సరాలుగా కచ్చితమైన పెట్టుబడి ఫ్రేమ్‌వర్క్‌ను అనుసరిస్తూనే ఉందన్నారు. ఎల్ఐసి దీర్ఘకాలిక దృక్పథంతో పెట్టుబడులు పెడుతుందన్న విషయం ముఖ్యమని అన్నారు. ఎల్ఐసి సెప్టెంబర్ 2022 నాటికి ఎల్ఐసి సాల్వెన్సీ మార్జిన్ లక్ష్యమైన 160 శాతం కంటే చాలా ఎక్కువగా ఉండడం చాలా సానుకూలమైన అంశమని అన్నారు. ఎల్ఐసి తన పాలసీ దారుల వాటాదారుల ఆర్థిక భద్రత కోసం జాగ్రత్తను బాధ్యతగాను వివరిస్తుందని విషయాన్ని ప్రజలు, ఇన్వెస్టర్లు గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సుపథం ఎంట్రీ (ఎస్ఇడి)టిక్కెట్లు అధిక ధరలకు విక్రయం

## ప్రైవేట్ సెక్యూరిటీగార్డు చేతివాటం

**తిరుమల,జనవరి 30ప్రభాతవార్తప్రతినిధి:** 300 రూపాయలు ప్రత్యేకప్రవేశదర్శనం(ఎస్ఇడి) సుపథం ప్రవేశమార్గం టిక్కెట్లను ఏకంగా అధికధరకు విక్రయించిన దళారులను టిటిడి విజిలెన్స్‌వింగ్ పట్టుకుంది. విజయవాడ,హైదరాబాద్‌కు చెందిన భక్తులు 7మందికి టిటిడి పరకామణిలో అటెండర్ ఉద్యోగి సిఫార్సులేఖను ప్రైవేట్ సెక్యూరిటీగార్డు నాగభూణం ద్వారా దళారి నాగరాజు పొంది ఆటిక్కెట్లను 20వేల రూపాయలకు విక్రయించాడు. దీనిపై సోమవారం సాయంత్రం బాధిత భక్తులు టిటిడి విజిలెన్స్‌వింగ్‌కు ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ వింగ్ విజిఓ గిరిధర్ సిబ్బందితో కలిసి ఈ అక్రమ వ్యవహారాన్ని గుర్తించారు. దీనిపై తిరుమల 2టౌన్ పోలీసులు కేసు నమోదుచేశారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు, దళారిని పోలీసులు అదుపులోలోకి తీసుకున్నారు. టిటిడి ఉద్యోగి కోసం విచారణ చేపట్టారు.

# ప్రభుత్వ బడుల్లో సంస్కరణలు

## మాతృభాషతోపాటు ఆంగ్లంలో ప్రావీణ్యం: 1092 పాఠశాలలకు సీబీఎస్ఈ సిలబస్: సీఎం జగన్



**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో చారిత్రాత్మక సంస్కరణలను తీసుకుని వచ్చిన ఘనత ఏపీ ప్రభుత్వానిదని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.ఉన్నత సామాజికవర్గాలకు సంపన్న వర్గాలు చదివే పాఠశాలల్లో సైతం లేని అత్యాధునిక వసతులు ఈ పాఠశాలల్లో ఉన్నాయన్నారు.8వ తరగతి నుంచి టా ్యబ్‌లు అందిస్తున్నామన్నారు.అతి చిన్న వయస్సునుంచి పిల్లలు మాతృభాషతో పాటుగా ఆంగ్లంలో ప్రావీణ్యం సాధించే విధంగా పాఠ్యంశాలు రూపొందించామన్నారు.పూర్వ ప్రాథమిక విద్యాస్థాయిలోనే ఆంగ్లబోధన ఉంటుందని,తెలుగులో మంచి ప్రావీణ్యతను కలిగించే దిశలో పాఠ్య ప్రణాళిక ఉంటుందన్నారు.ప్రతి పేదకుటుంబంలోని పిల్లలు అత్యాధునీక విద్యను చదవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పూర్వ ప్రాథమిక విద్యనుంచి దిగువ స్థాయి ఆదాయవర్గాల వారి పిల్లలు ఇంగ్లీ ్లషు మాధ్యమంలో చదివే అవకాశం కల్పించామన్నారు..ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటుగా,పేద విద్యార్థులు సృజనాత్మక, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో రాణించే దిశగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.పూర్వ ప్రాథమిక విద్యాలయం నుంచే చిన్నారులు నేటి సామాజిక పరిస్థితులకు అనుగుణంగా విజ్ఞానాన్ని కలిగించే దిశలో తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.ప్రతి పాఠశాలల్లోను అందరికి కన్పించే విధంగా నెంబరును పెట్టాలన్నారు.ఈ కాల్‌సెంటరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.తద్వారా వచ్చిన ఫీడ్ బ్యాక్‌ను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.అందుకు అనుగుణంగ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇంగ్లీషు బోధనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేయాలన్నారు.ఇంగ్లీషు ఉచ్చారణ,భాష, వ్యాకరణాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.దీని కోసం పాఠ్య ప్రణాళికపై దృష్టి పెట్టాలన్నారు.పిల్లలకు ఇది వరకే డిక్షనరీలు ఇచ్చామని,వాటిని వినియోగించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు ప్రతి రోజు విద్యార్థులతో మూడు ఇంగ్లీషు పదాలపై అర్ధవంతంగా అవగాహన కల్పించాలన్నారు.ఈ పదాల ఉచ్ఛరణతో పాటుగా విద్యార్థులకు ఏయే సందర్భంలో వీటిని ఉపయోగించాలో,ఉపయోగించకూడదో తెలపాలన్నారు.పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన,మంచి మధ్యాహ్న భోజనం,మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రతి అంశంపై ఉపాధ్యాయుల,ప్రధానోపాధ్యాయుల,విద్యాకమిటీల పర్యవేక్షణ ఉండాలన్నారు.మనింట్లో మరుగుదొడ్డు ఎలా మంచిగా ఉండాలనుకుంటామో పాఠశాలల్లో టాయిలెట్స్ సరిగ్గా ఉండాలన్నారు.ఆ దిశలో పర్యవేక్షణ చేస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు,స్వచ్ఛ,పరిశుభ్రతపై విద్యార్ధికి అవగాహన అవసరమన్నారు. గోరుముద్ద( మధ్యాహ్న భోజనం) కార్యక్రమంపై ఉపాధ్యాయులు,కమిటీలు పూర్తి శ్రద్ధ పెట్టాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం లభిస్తోంది లేనిది గమనించాలన్నారు.ఈ విషయంలో మంచి ఫీడ్ బ్యాక్ ఉండాలన్నారు.విద్యార్థులు,వారి తల్లులు భోజనం నాణ్యతపై ఇచ్చే సూచనలను,ఫిర్యాదులను కచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు.ఇప్పుడు గోరుముద్దతో పాటు వారానికి మూడు సార్లు రాగి మాల్ట్ అందిస్తామన్నారు.లెర్న్ టు లెర్న్ కాన్సెప్ట్‌ను పాఠ్యప్రణాళికలో చేరాలనా ్నరు.ఇంటర్నెట్,ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా విద్యార్థులు నేర్చుకోవాలనా ్నరు,వారు మరల ఇతరులకు నేర్పించాలన్నాంపేదరిక ం చదువుకు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతోనే విద్యారంగంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఆర్దిక కారణాల వలనే ఉన్నత విద్యను అందుకోలేక పోయాననే మాట ఏ విద్యార్ధి నోట రాకూడదన్నారు.2,05,071 మంది విద్యార్థులు నూతన విద్యావిధానాన్ని అనుసరించి సమీపం ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థుల్లో విలీనం అయ్యారన్నారు.రాష్ట్రంలో నూతన విద్యావిధానం అమలు,శాటిలైట్ ఫౌండేషనల్ స్కూళ్ళు,ఫౌండేషన్ స్కూళ్ళు,ఫౌండేషనల్ ప్లస్ స్కూళ్ళు, హైస్కూళ్ళు,హైస్కూళ్ళు ప్లస్ తదితర పాఠశాలలపై సీఎం జగన్‌విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా ఉపాధ్యాయులను నియమించడం జరుగుతుందన్నారు.నూతన విద్యా విధానాన్ని రాష్ట్రంలో మూడు దశలుగా అమలు చేస్తామన్నారు.ఇందుకు 2021-22,2022-23,2023-24 విద్యాసంవత్సరాలను ప్రామాణికంగా తీసుకుని పూర్తి స్థాయిలో నూతన విద్యావిధానాన్ని అమలు చేస్తామన్నారు.మొత్తంగా నూతన విద్యావిధానంలో విద్యాసంస్థల విలీనం ప్రక్రియలో 9.5ల మంది విద్యార్థులకు నూతన విద్యావిధాన ప్రయోజనం నడుస్తున్న విద్యాసంవత్సరంలోనే అందుబాటులోకి వచ్చిందన్నారు.రానున్న విద్యా స ంవత్సరంలో నూతన విద్యావిధానం అమలు చేయడానికి అవసరమైన చోట్ల అదనపు గదుల నిర్మాణంపై అధికారులు దృష్టి పెట్టాలనా ్నరు.దీనికి సంబంధించిన కార్యచరణ పూర్తి చేసి వెంటనే పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.మొత్తం ప్రక్రియ పూర్తయ్యే నాటికి అవసరమైన టీచర్ల సంఖ్యను కూడా గుర్తించాలన్నారు.1092 పాఠశాలలకు గత విద్యాసంవత్సరంలో సీబీఎస్ఈ అఫిలియేషన్ లభించినట్లు అధికారిక సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్మోహనరెడ్డి వెల్లడించారు.అంతర్జాతీయంగా 24వేల స్కూళ్ళకు మాత్రమే సీబీఎస్ఈ అఫిలియేషన్ ఉందన్నారు.అయితే మన రాష్ట్రంలో పూర్తి స్థాయిలో సీబీఎస్ఈ అఫిలియేషన్‌కు చర్యలు తీసుకుంటామన్నారు.ఒక దేశంలో ఒక ఏడాది,అది కుడా మన రాష్ట్రంలో 1092 పాఠశాలలకు సీబీఎస్ఈ అఫిలియేషన్ ఇవ్వడం ఒక చరిత్రాత్మకంశంగా సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు.టీచర్లుకు శిక్షణ ఇస్తున్న డైట్ సంస్థల సమర్ధత పెంచాలన్నారు.బోధనాంశాలకు సంబంధించి ఉపాధ్యాయ విద్యార్థులు శిక్షణలో నూతనంశాలు ఉండాలన్నారు.ఈ సంస్థలకు అవసరమైన ప్రాథమిక వసతులను అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు.టీచర్లకు జరుగుతున్న శిక్షణ తదితరంశాలపై తనకు వచ్చే సమావేశంలో నివేదికలు అందించాలన్నారు విద్యాసంస్కరణలు,మౌలికంగా చేపడుతున్న మార్పులకు సంబంధించి ఉపాధ్యాయుల సూచనలు,సలహాలు అవసరమన్నారు.వారు ఇచ్చే ప్రతి సలహా.సూచనలు,మార్గదర్శకాలను కీలకంగా తీసుకోవాలన్నారు.విద్యార్థులతో నిత్యం ఇంటారాక్ట్ అయ్యేది ఉపాధ్యాయులన్నారు.వారికి అన్ని అంశాలపై అవగాహన ఉంటుందన్నారు,వారిని సమన్వయ పర్చుకుంటునే నూతన విద్యా విధానం అమలులో ముందుకు వెళ్ళాలన్నారు. స్కూళ్ళో సదుపాయాలపై ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే వెంటనే కాల్ చేసే విధంగా ఒక నెంబరు పెట్టాలన్నారు. ప్రతి స్కూళ్ళో అందరికి కనిపించే విధంగా ఈ నెంబరును ప్రదర్శించాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.

# శరవేగంగా టవర్‌క్లాక్ ఆర్ఓబి నిర్మాణం

### మార్చికి రాకపోకలు ప్రారంభించేలా చర్యలు
### ఫిబ్రవరిలో స్టీల్, సిమెంట్ గడ్డర్ల లాంచింగ్
### వెహికల్ అండర్‌పాస్ పనులు వేగవంతం
### బ్రిడ్జి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే అనంత

**అనంతపురం, జనవరి 30 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం నగరంలోని టవర్‌క్లాక్ సమీపంలో రైల్వే ఓవర్‌బ్రిడ్జి ( ఆర్ఓబి) పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. మార్చి నాటికి రెండు వైపులా బ్రిడ్జి పనులు పూర్తి చేసి వాహన రాకపోకలకు అనుమతి ఇచ్చేలా ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఆర్ఓబితోపాటు వెహికల్ అండర్ పాస్ పనులను అధికారులు, ఎస్ఆర్‌సి ప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. ముందుగా బ్రిడ్జి కింది భాగంలో జరుగుతున్న పనులను చూశారు. వెహికల్ అండర్ పాస్ నిర్మాణం త్వరలో రాకపోకలు ఎలా ఉంటాయో పరిశీలించారు. ఇప్పటికే బ్రిడ్జికి ఒకవైపు సర్వీస్ రోడ్డు పనులు జరిగాయని, మరోవైపు (శాంతి థియేటర్ వైపు కూడా పనులు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఎస్ఆర్‌సి ప్రతినిధి అవినాష్‌కు సూచించారు. భూ సేకరణ, పరిహారంకు సంబంధించి ఎంత వరకు వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. స్థానికులు, దుకాణాల యజమానులతో మాట్లాడారు. వీరంతా ఎంత త్వరగా సహకరిస్తారో అంతే త్వరగా పనులు పూర్తఅవుతాయని సూచించారు. ప్రతి ఒక్కరికీ పరిహారం అందుతుందని భరోసా ఇచ్చారు. ఇరువైపులా సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తయితే దుకాణాదారులకు కూడా మేలు జరుగుతుందని తెలియజేశారు. అందులో భాగంగా దుకాణాల ముందు పార్కింగ్‌కు స్థలం వదులు కోవాలని సూచించారు. ఆ తర్వాత బ్రిడ్జిపైకి వెళ్లి పనులు పరిశీలించారు. టేప్‌తో బ్రిడ్జి కొలతలు తీయించారు. గడ్డర్ల లాంచింగ్‌కు అనుమతులు, పనులు ఎప్పుడు ప్రారంభిస్తారన్న వివరాలపై ఆరాతీశారు. రెండు బ్రిడ్జిలకు మధ్యలో గ్రీనరీ ఏర్పాటు చేసి ప్రాంతాన్ని పరిశీలించారు. వీలైనంత త్వరగా బ్రిడ్జితోపాటు రహదారి విస్తరణ పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముందుగా అనుకున్న ప్రకారం ఈ ఏడాది మార్చి ఆఖరికి బ్రిడ్జిని ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. వారం అటో, ఇటో బ్రిడ్జి పనులు అయిపోతాయని అధికారులు, కాంట్రాక్టర్ చెబుతున్నారని తెలిపారు. ఫిబ్రవరి 13 నుంచి 15వ తేదిలోపు స్టీల్, సిమెట్ గడ్డర్ల లాంచింగ్ జరుగుతుందన్నారు. గతంలో ఎక్కడా ఇంత పెద్ద బ్రిడ్జిని ఇంత వేగంగా పూర్తి చేస్తున్న పరిస్థితి లేదని చెప్పారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు, కాంట్రాక్టర్లు రాత్రి పగలు కష్టపడి పనులు పూర్తి చేస్తున్నారని తెలిపారు. గతంలో ఉన్న బ్రిడ్జి మొత్తం వెడల్పు 7.5 మీటర్లు ఉంటే ప్రస్తుతం ఒకవైపు బ్రిడ్జి వెడల్పు మాత్రమే 9.5 మీటర్లు ఉందని చెప్పారు. వెహికల్ అండర్ పాస్ పనులు కూడా వేగంగా సాగుతున్నాయన్నారు. సాధ్యమైనంత త్వరగా రహదారిని అందుబాటులోకి తేవాలన్న ఆలోచనతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. నిబంధనల ప్రకారం ల్యాండ్ అక్విజేషన్‌కు పరిహారం అందిస్తామన్నారు. అందరూ సహకరిస్తే ఇంకా త్వరగా పనులు పూర్తవుతాయని తెలిపారు. నిత్యం పనులు పర్యవేక్షిస్తున్న అధికారులు, కాంట్రాక్ట్ ప్రతినిధులను అభినందించారు. ఎమ్మెల్యే అనంత వెంట 33వ డివిజన్ కార్పొరేటర్ సాకే చంద్రశేఖర్, వైసీపీ నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి ఉన్నారు.




బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, తదితరులు

# ప్రజల బాధలు చూస్తే కన్నీళ్లొచ్చాయి..

### భారత్ జోడోయాత్ర
### ముగింపు సభలో రాహుల్

**శ్రీనగర్, జనవరి 30:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ముగిసింది. గడ్డకట్టే చలి వాతావరణంలో భారత్ జోడో యాత్ర ముగింపు సభను శ్రీనగర్‌లో నిర్వహించారు. ఓవైపు మంచు కురుస్తున్నా లెక్క చేయకుండా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రసంగాన్ని కొనసాగించారు. ముగింపు సభ సందర్భంగా శ్రీనగర్‌లోని లాల్‌చౌక్‌లో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ..పాదయాత్రకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సహకారంచూసి తనకు కళ్లవెంట నీళ్లు వచ్చాయన్నారు. ఒకదశలో యాత్ర పూర్తి చేయగలనా అని అనుమానించానన్నారు. చలిని లెక్కచేయకుండా ప్రజలు సభకు హాజరవడం చూస్తే తనకు ఎంతో ఆనందంగా ఉన్నదన్నారు.ీ ప్రజల సహకారం లేకుండా ఏ పనీ సాకారం కాదు, పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు, మహిళలు తమ బాధలు నాతో పంచుకున్నారు. ఈ పాదయాత్ర నాకు ఎన్నో పాఠాలు నేర్పింది. ప్రజల దీనస్థితి చూసి టీషర్టుతోనే యాత్ర చేయాలని నిర్ణయించుకున్నాను. యాత్రలో భాగంగా ఓ రోజు నలుగురు చిన్నారులు నా వద్దకు వచ్చారు. వారు యాచకులు. వారి ఒంటిపై దుస్తులు కూడా లేవు. వారు చలిలో వణికిపోతున్నారు. నాకు తెలిసి వారికి తగిన ఆహారం కూడా ఉండి ఉండదు. వారు జాకెట్స్, స్వెట్టర్లు వేసుకోలేదు. అప్పుడే అనుకున్నా నేను కూడా వేసుకోకూడద్దు అని రాహుల్ వెల్లడించారు.

భారత్ జోడో యాత్రకు తాను ఊహించినదానికన్నా అనూహ్య స్పందన లభించిందని రాహుల్ అన్నారు. ఈ యాత్ర తనకెన్నో పాఠాలు నేర్పిందన్నారు. కాశ్మీర్‌కు మళ్లీ రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని ఈ సందర్భంగా రాహుల్ హామీ ఇచ్చారు. కాశ్మీర్ ప్రజలకు దేశమంతా అండగా ఉంటుందన్నారు. ఈ ముగింపు సభలో ప్రియాంకా గాంధీ, మల్లికార్జునఖర్గేతోపాటు కాశ్మీరీ అగ్రనేతలు ఫరూక్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ పాల్గొన్నారు. భారత్ జోడో యాత్ర దేశవ్యాప్తంగా 145 రోజులపాటు సాగింది. తమిళనాడు నుంచి కాశ్మీర్ వరకు ఈ యాత్రను కొనసాగించారు. గతేడాది సెప్టెంబర్ 7న తమిళనాడులోని కన్యాకుమారిలో రాహుల్ ఈ యాత్రను ప్రారంభించారు. దాదాపు ఐదు నెలలపాటు నాలుగు వేల కిలోమీటర్లమేర ఈ యాత్ర సాగింది. ఈ యాత్ర ద్వారా 12 రాష్ట్రాల ప్రజల్ని రాహుల్ ప్రత్యక్షంగా కలుసుకున్నారు. చివరగా జనవరి 30న శ్రీనగర్‌లో ముగింపు సభను నిర్వహించారు.



### భారీగా మంచు కురుస్తుండగా...

కాశ్మీర్‌లో సోమవారం రికార్డుస్థాయిలో మంచు కురిసింది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఇదే రికార్డని అధికారులు చెబుతున్నారు. హిమపాతం ఎక్కువ ఉండడంతో పలు విమానాలు రద్దయ్యాయి. మంచు పేరుకుపోవడంలో శ్రీనగర్-జమ్మూ జాతీయ రహదారిని అధికారులు మూసేశారు. మంచు ఎక్కువగా కురుస్తుండడంతో ముగింపు సభ ఎలా నిర్వహించాలని కాంగ్రెస్ నేతలు ఓ దశలో ఆందోళన చెందారు.

### సోదరి ప్రియాంకతో సరదాగా...

ముగింపు సభ సందర్భంగా రాహుల్ తన సోదరి ప్రియాంకతో కాసేపు సరదాగా గడిపారు. ఆమెతో మంచుతో ఆటలాడుతూ సందడి చేశారు. స్నో బాల్స్ తీసుకొని ఆమె తలపై వేశారు. ప్రియాంక కూడా తన సోదరుడి చేతులు వెనక్కి లాగి పట్టుకొని తలపై మంచు ముద్దలు వేసి ఆటపట్టించారు. ఆ తర్వాత ఇద్దరూ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. రాహుల్ తన పక్కనున్న మరికొందరిపైనా స్నోబాల్స్ వేసి సరదా చేశారు. అందమైన ఉదయం అంటూ ఇందుకు సంబంధించిన దృశ్యాలను రాహుల్ ట్వీట్ చేశారు. దాంతో, అవి వైరల్ అయ్యాయి.



# గవర్నర్ వ్యవస్థపై పార్లమెంట్‌లో చర్చ జరగాలి

## ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కేశవరావు, నామా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 30:** గవర్నర్ వ్యవస్థపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని, కేరళతో సహా.... ప్రతిపక్ష పార్టీలు ఉన్న అనేక రాష్ట్రాల్లో... గవర్నర్ వ్యవస్థ గురించి ఇబ్బందులు ఉన్నాయని బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కేశవరావు పేర్కొన్నారు. లోక్‌సభలో బిఆర్ఎస్ పక్ష నేత నామానాగేశ్వరరావుతో కలిసి సోమవారంనాడు ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. సమాఖ్య వ్యవస్థ,ఫెడరలిజం గురించి చర్చ జరగాలని కేశవరావు చెప్పారు. అసెంబ్లీని నిరవధిక వాయిదా వేయనుందన, గవర్నర్ ప్రసంగం అవసరం లేదని కేశరావు వెల్లడించారు. అసెంబ్లీలో ప్రసంగం గురించి గవర్నర్‌కు అభ్యంతరాలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వంతో కూర్చుని మాట్లాడాలని సూచించారు. రాష్ట్రపతి ప్రసంగం బహిష్కరణపై నిర్ణయం తీసుకున్నాక వెల్లడిస్తామని తెలిపారు. ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేశవరావు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కోసం కోర్టు సహాయం కోరాల్సి వస్తుందని, ఇలాంటి పరిస్థితి ఎప్పుడు ఎదురు కాలేదని పేర్కొన్నారు. బడ్జెట్‌కు ఆమోదం తెలపకుండా గవర్నర్ వ్యవహరిస్తున్నాని వ్యాఖ్యానించారు.

**దేశ సమస్యలపై పార్లమెంట్‌లో చర్చ జరగాలి**

కేంద్రం రైతుల పంటల మద్దతు ధర రెట్టిపు చేయలేదని లోక్‌సభలో బిఆర్ఎస్ పక్ష నేత నామా నాగేశ్వరరావు ఆరోపించారు. నిరుద్యోగ అంశంపైనా చర్చ జరగాలని అఃల పక్ష సమావేశంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. దేశ సమస్యలపై చర్చ జరపాలని డిమాండ్ చేశామని వివరించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర సమస్యలు లేవనెత్తుతామని నాగేశ్వరరావు వివరించారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అన్ని ప్రధాన అంశాలను పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించడంతో పాటు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, తెలంగాణపై కుట్రలను పెద్ద ఎత్తున ఎండగడతామని ఆయన స్పష్టం చేశారు. బిల్లుల ఆమోదం మీద మాత్రమే కాదని దేశ సమస్యలపై దృష్టి పెట్టాలని కేంద్రానికి చెప్పామని తెలిపారు.

# సిమెంట్ పరిశ్రమలో ప్రమాదం

## ఇద్దరు మృతి.. మరొకరికి గాయాలు

**మట్టంపల్లి, జనవరి 30, ప్రభాతవార్త:** సూర్యపేట జిల్లా మట్టంపల్లి మండలకేంద్రంలోని స్థానిక గ్రేగోల్డ్ సిమెంట్ పరి శ్రమలో సోమవారం జరిగిన ప్రమా దంలో ఇద్దరు మృతి చెందగా ఒకరికి గాయాలయ్యాయి. పరిశ్రమలోని కిలన్ వద్ద బ్యాక్‌ఫైర్ కావడంతో ప్రమాదం జరిగింది. మట్టంపల్లికి చెందిన మునగపాటి సైదులు (46), పట్టేటి సాయి(23) మృతి చెందగా మల్లెబోయినసైదు లుకు గాయాలు కావడంతో వైద్యం అందిస్తున్నారు. గ్రామానికి చెందిన ఇద్దరు పరిశ్రమలో మృతి చెందటంతో స్థా నికులు, బంధువులు పరిశ్రమ గేట్ వద్ద ధర్నా చేపట్టారు. యాజమాన్యం బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నావిరమించారు. కాగా గత మూడు నెలలక్రితం ఒక కార్మికుడు పరిశ్రమలో మృతి చెందటం,సోమవారం ఇద్దరు కార్మికులు మృతి చెందటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మట్టంపల్లి ఎస్ఐ ఇరుగు రవి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పెన్షనర్లకు క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్‌కు అనుమతివ్వాలి

## తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పెన్షనర్లకు ఈహెచ్ఎస్ స్కీమ్‌లో క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ జరిగేలా అనుమతించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. అలాగే రాష్ట్రంలోని ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని సంఘం సెక్రటరీ జనరల్ దామోదర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగినట్టు తెలిపారు. సమావేశంలో సంఘం నాయకులు బీఆర్‌మోహన్, శ్రీపాద సోమయ్య, గోపాల్‌రెడ్డి, సురేష్, తిరువరంగం ప్రభాకర్, నాగయ్య,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అదానీ అప్పుల మాఫీ జనాన్ని దివాలా తీయించడమే

## మోసాన్ని విజిలెన్స్‌తో విచారణ జరిపించాలి
## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** ఆదాని అప్పులు మాఫీ చేయడం ప్రజలను దివాలా



మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

తీయడమేనని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి ఆరోపించారు.సోమవారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఆదాని ఆస్తు పెరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం దివాలా పేరుతో లక్షల రూపాయలు దివాలా తీసినట్లు కథనాలు సృష్టిస్తూ అతి తెలివిగా లక్షల కోట్లు ఆదాని అప్పులను మాఫీ చేసి,బ్యాంకులు,దేశ ప్రజలను నష్టాలకు గురిచేయాలని ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం దివాలా పేరుతో కార్పొరేట్ సంస్థలకు లాభాలను,ప్రజలకు నష్టాలను పంచుతూ మోసం చేస్తుందన్నారు.దివాలా అనేది బోగస్ మోసమని,దీనిపై విజిలెన్స్ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.కేంద్రం ప్రభుత్వం దివాలా పేరుతో కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ దేశ ప్రజలను నష్టపరిస్తే సహించబోమని హెచ్చరించారు.ఒక్క ఆదాని అప్పులు మాఫీ చేస్తే అదే అదునుగా తీసుకుని మిగతా వారు సైతం దివాలా తీస్తారన్నారు. దివాలాకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్, జిల్లా కార్యదర్శి మంద పవన్, రాష్ట్ర నాయకులు ఎడల వనేష్, బోయిని అశోక్, జేరిపోతుల జనార్దన్, బెక్కంటి సం పత్, కనుకుంట్ల శంకర్, అయిలేని సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేపటి వరకు తెలంగాణ ఉపాధ్యాయుల బదలీల దరఖాస్తు గడువు

## నేటి నుంచి వెరిఫికేషన్ ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదలీ లకు దరఖాస్తుల ప్రక్రియ మరో రెండు రోజులపాటు కొనసాగిస్తూ విద్యా శాఖ నిర్ణయం తీసుకుంది. విద్యా శాఖ ప్రకటించిన బదలీలు, పదోన్నతుల షెడ్యూల్‌లో భాగంగా బదలీలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ సోమవారంతో ముగుస్తుంది. అయితే ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుం టున్న నేపథ్యంలో సర్వర్‌లో సమస్యలు తలెత్తడంతో దరఖాస్తు చేసుకోవడానికి మరో రెండు రోజుల సమయం ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈ నేపథ్యంతో రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల నేపథ్యంలో ఉపాధ్యాయుల నుంచి బదలీలకు సంబంధించి దరఖాస్తులను ఫిబ్రవరి 1 వరకు స్వీకరించాలని విద్యా శాఖ నిర్ణయించింది. అయితే నేటి నుంచి కొనసాగాల్సిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ యధావిధిగా కొనసాగుతుందని విద్యా శాఖ ఉన్నతాధికారులు ప్రకటించారు. ఫిబ్రవరి 2తో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ముగియ నుంది. సోమవారం సాయంత్రం వరకు 50,123 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు ప్రకటించారు. అయితే మరో రెండురోజులపాటు దరఖాస్తులకు అవకాశం కల్పించిన నేపథ్యంలో మరో 20వేల వరకు దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా సుమారు 70వేల వరకు దరఖాస్తులు వస్తాయని.. వాటిలో 40వేల నుంచి 50 వేల వరకు బదలీలు జరిగే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయ సంఘాలు, అధికారులు చెబుతున్నారు.

# సింగరేణి నూతన డైరెక్టర్ల ఎంపిక పూర్తి , డైరెక్టర్ ఒపిగా ఎన్‌వికె, పిపిగా జివిఆర్

**రామగిరి, జనవరి 30, ప్రభాతవార్త:** సింగరేణిలో నూతన డైరెక్టర్ల ఎంపిక పూర్తయింది. రామగిరి మండలంలోని లాంగ్‌వాల్ ప్రాజెక్టుకు జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న ఎన్‌వికె శ్రీనివాస్‌ను డైరెక్టర్ ఓపి, ఆపరేషన్‌గా, అదేవిధంగా మణుగూరు జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న గోపవరం వెంకటేశ్వర రెడ్డి డైరెక్టర్ పిపి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్టుగా ఇంటర్వ్యూలో ఎన్నికవుతారని గత సంచికల్లో 'వార్త దినపత్రిక' చెప్పిన విధంగా సోమవారం సింగరేణి నుంచి అధికారికంగా వెలువడ్డాయి. వివరాల్లోకి వెళితే.. నల్లబంగారు సంస్థ సింగరేణి సంస్థలో నేటితో ఖాళీ అవుతున్న రెండు డైరెక్టర్ల పోస్టులకు తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలంలో గల మొట్టమొదటి లాంగ్‌వాల్ ప్రాజెక్టుకు జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న ఏన్‌వికె శ్రీనివాస్‌ను డైరెక్టర్ ఓపి,ఆపరేషన్‌గా,అదే విధంగా మణుగూరు జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న గోపవరం వెంకటేశ్వర రెడ్డి డైరెక్టర్ పిపి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్టుగా ఎన్నికవుతారని చెప్పినట్లుగా ఫలితాలు వచ్చాయి.

# అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన టీమిండియా స్టార్ ఓపెనర్!




**చెన్నై, జనవరి 30:** టీమిండియా స్టార్ ఓపెనర్, తమిళనాడు క్రికెటర్ మురళి విజయ్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. 16 ఏళ్ల తన సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు పలుకుతున్నానని సోమవారం ట్వీటర్ వేదికగా వెల్లడించాడు. ఈ సందర్భంగా సుదీర్ఘ పోస్ట్‌ను షేర్ చేసిన మురళీ విజయ్ కెరీర్‌లో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపాడు. 16 ఏళ్ల పాటు టీమిండియాకు ప్రాతినిథ్యం వహించే అవకాశం లభించడం గౌరవంగా భావిస్తున్నానని మురళీ విజయ్ పేర్కొన్నాడు. నాకు అవకాశాలు కల్పించిన బిసిసిఐ, తమిళనాడు క్రికెట్ అసోసియేషన్, చెన్నై సూపర్‌కింగ్స్, చెమ్‌ప్లాస్ట్ సన్మార్ ఫ్రాంచైజీ యాజమాన్యాలకు కృతజ్ఞతలు. నాతో కలిసి ఆడిన ఆటగాళ్లు, మార్గనిర్దేశకం చేసిన కోచ్‌లు, మెంటార్స్‌కు స్పెషల్ థాంక్స్. కెరీర్‌లో ఒడిదొడుకులు ఎదుర్కొన్నప్పుడు అండగా నిలిచిన అభిమానులకు జీవితాంతం రుణపడి ఉంటాను. నాపై అన్ కండిషనల్ లవ్ చూపిన నా ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. నా సెకెండ్ ఇన్నింగ్స్‌ను క్రికెట్‌కు సంబంధించిన వ్యాపారంలో కొనసాగించాను కుంటున్నాను అని మురళీవిజయ్ స్పష్టం చేశాడు. ఇక 38 ఏళ్ల మురళీ విజయ్ భారత్ తరపున చివరిసారిగా 2018 డిసెంబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనలో ఆడాడు. భారత్ తరఫున 61 టెస్ట్‌లు, 17 వన్డేలు, 9 టీ20లు ఆడాడు. టెస్ట్‌ల్లో 12 సెంచరీలు, 15 హాఫ్ సెంచరీల సాయంతో 3982 పరుగులు చేసిన విజయ్ వన్డేల్లో ఒక హాఫ్ సెంచరీ సాయంతో 339 పరుగులు, టీ20ల్లో 169 పరుగులు చేశాడు. ఐపిఎల్‌లో 106 మ్యాచ్‌లు ఆడిన విజయ్ 2 సెంచరీలు, 13 హాఫ్ సెంచరీల సాయంతో 2619 పరుగులు చేశాడు. గౌతమ్ గంభీర్ రిటైర్మెంట్ అనంతరం టెస్ట్‌ల్లో ప్రధాన ఓపెనర్‌గా కొనసాగిన మురళీ విజయ్ తర్వాత పేలవ ఫామ్‌తో జట్టులో చోటు కోల్పోయాడు. రోహిత్ శర్మ ఓపెనర్‌గా ప్రమోషన్ అందుకున్న తర్వాత అతనికి అవకాశమే లేకుండా పోయింది. ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్, ఢిల్లీ డేర్‌డెవిల్స్, కింగ్స్ ఎలెవెన్ పంజాబ్ జట్లకు మురళీవిజయ్ ప్రాతినిథ్యం వహించాడు. అలాగేకౌంటీల్లో ఎసెక్స్, సోమర్‌సెట్ జట్ల తరఫున ఆడాడు. విజయ్‌కు ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌తో పాటు లిస్ట్ ఎ క్రికెట్‌లోనూ మంచి ట్రాక్ రికార్డు ఉంది. రిటైర్మెంట్ వయసుకు సంబంధించి విజయ్ ఇటీవలే కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసాడు. ఇండియన్ క్రికెట్‌లో 30 ఏళ్లు దాటితే 80 ఏళ్ల వృద్ధుడిలా చూస్తారని షాకింగ్ కామెంట్స్ చేశాడు. ఈ ప్రకటన చేసిన కొద్ది రోజుల వ్యవధిలోనే విజయ్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు. తన క్లోజ్ ఫ్రెండ్ అయిన దినేశ్ కార్తీక్ మొదటి భార్యను పెళ్లి చేసుకున్న మురళీ విజయ్ అభిమానుల దృష్టిలో ఓ విలన్‌లా మారిపోయాడు. దినేశ్ కార్తీక్ సక్సెస్ సాధించిన ప్రతిసారి మురళీవిజయ్‌ని అతని ఫ్యాన్స్ ట్రోల్ చేస్తూ ఉంటారు. క్లోజ్‌ఫ్రెండ్ అయిన మురళీ విజయ్, దినేశ్ కార్తీక్‌కు తెలియకుండా అతని మొదటి భార్యతో ఎఫైర్ కొనసాగించాడు. తమిళనాడుకు ఆడే సమయంలో దినేశ్ కార్తిక్‌కు మినహా జట్టులో ఉన్న వారందరికీ ఈ విషయం తెలుసు. ఈ మోసంతో కుంగిపోయిన కార్తీక్ దీపికా పల్లికల్ ప్రేమతో తేరుకున్నాడు.

## గిల్‌ను పక్కన పెట్టి పృథ్వీషాను ఆడించాలి!

### -పాక్ మాజీ క్రికెటర్ దానిష్ కనేరియా

**న్యూఢిల్లీ, జనవరి 30:** ఈ ఏడాదిలో టీమిండియా ఆడిన అన్ని టి20 మ్యాచుల్లో శుభ్ మన్ గిల్ ఓపెనర్‌గా వచ్చాడు. ఇషాన్ కిషన్, గిల్ జోడీ ఒక్క మ్యాచ్‌లో కూడా ఆకట్టుకో లేదు. ముఖ్యంగా గిల్ ఆటతీరుపై పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. గిల్ ఆట వన్డేలకు సరిగ్గా సరిపోతుందని, కానీ టి20ల్లో అతను రాణించడం కష్టమని అంతకుముందు నుంచే కొందరు అంటున్నారు. కానీ వన్డేల్లో అదరగొడుతున్న అతనిపై టీం మేనేజ్‌మెంట్ నమ్మకం ఉంచింది. ముఖ్యంగా కివీస్‌తో సిరీస్‌లో పృథ్వీ షా వంటి విధ్వంసకర బ్యాటర్‌ను ఎంపిక చేసినా కూడా మేనేజ్‌మెంట్ మాత్రం గిల్‌కే అవకాశం ఇచ్చింది. అతనే తమ తొలి ఎంపిక అని హార్దిక్ పాండ్యా కూడా చాలా స్పష్టంగా చెప్పేశాడు. అయితే తనకు వచ్చిన అవకాశాలను గిల్ ఏ మాత్రం ఉపయోగించుకోవడం లేదు. శ్రీలంకతో జరిగిన మూడో టి20లో 46 పరుగులు చేసిన అతను ఆ తర్వాత ఒక్కసారి కూడా 15 పరుగులు కూడా చేయలేదు. కివీస్‌తో జరుగుతున్న టీ20ల్లో కూడా రాణించడం లేదు. ఈ క్రమంలో అతన్ని పక్కన పెట్టి పృథ్వీషాకు అవకాశం ఇవ్వాలని పాక్ మాజీ క్రికెటర్ దానిష్ కనేరియా అంటున్నాడు. పృథ్వీషా ఎగ్జయిటింగ్ బ్యాటర్ అని కనేరియా అభిప్రాయపడ్డాడు.

## ప్రపంచకప్ విజయం వెనుక తండ్రి త్యాగం!



**హైదరాబాద్, జనవరి 30:** గొంగడి త్రిష ప్రస్తుత భారత క్రికెట్‌లో మారుమోగుతున్న పేరు. సౌతాఫ్రికా వేదికగా జరిగిన అండర్ 19 ప్రపంచకప్ ఫైనల్లో టాప్ స్కోరర్‌గా నిలిచిన ఈ తెలంగాణ తేజం, భద్రాచలం ముద్దు బిడ్డ. భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించింది. తొలి అండర్ 19 టీ20 ప్రపంచకప్‌లో 17 ఏళ్ల త్రిష తన ప్రదర్శనతో మెప్పించింది. 7 మ్యాచ్‌ల్లో 116 పరుగులు చేసింది. అందులో స్కాట్లాండ్‌పై ఓ అర్ధశతకమూ చేసింది. అవకాశం వచ్చిన ప్రతిసారి సత్తా చాటింది. కీలకమైన ఫైనల్లో తీవ్ర ఒత్తిడిలోనూ గొప్పగా ఆడింది. పిచ్‌ను అర్థం చేసుకుని, పరిస్థితులకు తగినట్లుగా ఆడి జట్టును విజయం వైపు నడిపించింది. సౌమ్య తివారితో కీలక భాగస్వామ్యాన్ని నమోదు చేసి అండర్ 19 వరల్డ్‌కప్‌ను దేశానికి అందిం చింది. ఉమెన్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచిన ఇంగ్లండ్ కెప్టెన్‌ను స్టన్నింగ్ క్యాచ్ ద్వారా ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపుతిప్పింది. త్రిష పట్టిన క్యాచ్ ఈ టోర్నీకే హైలెట్‌గా నిలిచింది. దాంతో త్రిష సొంతూరైన భద్రాచలంలో క్రీడాభిమానుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది. మ్యాచ్ ఆద్యంతం టీవిల్లో వీక్షించిన అభిమానులు గెలిచిన అనంతరం రోడ్లపైకి వచ్చి సంబరాలు జరిపారు. బాణాసంచా కాల్చుతూ జయహో భారత్ అంటూ నినాదాలు చేశారు. భద్రాచలంలో జిమ్ నిర్వహించే గొంగడి రామిరెడ్డి కుమార్తె అయిన త్రిషను చిన్నతనం నుంచే క్రికెట్‌లో తీర్చిదిద్దారు. ఎనిమిదేళ్ల వయసులోనే జిల్లాస్థాయి క్రికెట్ పోటీ ల్లో రాణించి ఉమెన్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచింది. స్థానిక కళా శాల క్రీడా మైదానంలో త్రిషకు ఓనమాలు నేర్పిన రామిరెడ్డి, తన కూతురును అంతర్జాతీయ క్రీడాకారిణిగా తీర్చిదిద్దేందుకు హైదరాబాద్‌కు కుటుంబాన్ని తరలించి, త్రిషను ఆల్‌రౌండర్‌గా తీర్చిదిద్దారు. కూతురుకు మెరుగైన శిక్షణ ఇప్పించేందుకు ఉద్యోగం కూడా మానేసి ఆమె సక్సెస్ కోసం పరితపించాడు. చివరకు తాను అనుకున్న విధంగా త్రిష అంతర్జాతీయ స్థాయిలో అదరగొట్టడం, మహిళల క్రికెట్‌కు తొలి ఐసిసి టైటిల్ అందించడంతో అతని ఆనందానికి హద్దేలేకుండా పోయింది. మ్యాచ్ అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్ యాంకర్‌తో మాట్లాడుతూ భావోద్వేగానికి గురైంది. ప్రపంచకప్ గెలిచిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. గాల్లో తేలిపోతున్నట్లు ఉంది. టోర్నీలో నాకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నించా. స్కాట్లాండ్‌తో మ్యాచ్‌లో ఓపెనర్‌గా పంపించారు. ఆ పిచ్ కాస్త భిన్నంగా స్పందించింది. స్పిన్నర్స్‌కు అనుకూలించింది. అందుకే జాగ్రత్తగా ఆడా. ఈ కప్పు గెలవడమే ఇప్పటి వరకు నా జీవితంలో అత్యుత్తమ క్షణం అని త్రిష చెప్పుకొచ్చింది. తమ విజయానికి కృషి చేసిన కోచ్‌లకు కృతజ్ఞతలు తెలిపింది.



## ఈయన నా కోచ్.. చాహల్‌పై జోకులు పేల్చిన సూర్యకుమార్!

**లక్నో, జనవరి30:** కివీస్‌తో జరిగిన లో స్కోరింగ్ థ్రిల్లర్ మ్యాచ్‌లో భారత జట్టు విజయం సాధించింది. ఈ విజయంలో స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ పాత్ర చాలా కీలకం. అప్పటికే నాలుగు కీలక వికెట్లు కోల్పోయిన స్థితిలో క్రీజులోకి వచ్చిన అతను తన అలవాటుకు భిన్నంగా చాలా నెమ్మదైన ఇన్నింగ్స్ ఆడాడు. మ్యాచ్ చివర్లో మాత్రమే ఒక్క ఫోర్ కొట్టాడు. అతని ఇన్నింగ్స్‌లో అదే ఒక బౌండరీ. అసలు ఈ మ్యాచ్‌లో ఒక్కటంటే ఒక్క సిక్సర్ కూడా లేదంటే పిచ్ ఎంత కష్టంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ క్రమంలోనే మ్యాచ్‌లో పరిస్థితిపై సూర్యకుమార్ యాదవ్‌ను యుజ్వేంద్ర చాహల్ ఇంటర్వ్యూ చేశాడు. బిసిసిఐ తన సోషల్ మీడియాలో ఈ వీడియోను పంచుకుంది. రెండో టీ20లో మరో వికెట్ పడి ఉంటే టీమిండియా గెలవడం చాలా కష్టమయ్యేది. అలాంటి సమయంలో తన స్వభావానికి భిన్నంగా ఆడి జట్టును గెలిపించిన సూర్యకే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. దీనిపై మాట్లాడిన చాహల్ నా బ్యాటింగ్ చూసి ఏమైనా నేర్చుకున్నావా? అని సూర్యను సరదాగా అడిగాడు. దీనికి సూర్య ఇచ్చిన సమాధానం ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దీనికి చాలా సీరియస్‌గా బదులిచ్చిన సూర్య జోకులు పేల్చాడు. లాస్ట్ సిరీస్‌లో నువ్వు ఇచ్చిన సలహా మేరకు చాలా కష్టపడి నా ఆటతీరు మార్చుకున్నా. భవిష్యత్తులో కూడా ఇలాగే మంచి సలహాలు ఇస్తావని ఆశిస్తున్నా. వ్యూయర్స్ దీన్ని సరదాగా తీసుకోవద్దు. ఈయన నా బ్యాటింగ్ కోచ్ అని చెప్పాడు. ఆ తర్వాత మ్యాచ్ గురించి మాట్లాడుతూ క్రీజులో తను, పాండ్యా ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటూనే ఉన్నామన్నాడు. ఏదైనా షాట్ కొట్టబోయి ఎవరు మిస్ అయినా విజయానికి ఒక్క బౌండరీ దూరంలోనే ఉన్నామని చెప్పుకుంటూ వచ్చాం. దాంతో అంత ఒత్తిడి లేదు అని చెప్పాడు.

## వాషింగ్టన్ సుందర్ విషయంలో నాదే తప్పు

### వైరల్‌గా మారిన సూర్య వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జనవరి 30:** ఉత్కంఠభరితంగా సాగిన రెండో టీ20 మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై భారత్ విజయం సాధించింది. దీంతో మూడు టీ20ల సిరీస్‌లో టీమిండియా 1,1తో సమంగా నిలిచింది. ఈ క్రమంలో జట్టును గెలిపించిన సూర్యకుమార్ యాదవ్ చేసిన కీలక వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పది ఓవర్లు, స్కోరు బోర్డుపై 49 పరుగులు, ఓపెనర్లు అప్పటికే ఔట్. ఇక చివరి 10 ఓవర్లలో భారత్ లక్ష్యం 51. చేతిలో ఇంకా ఏడు వికెట్లు ఉన్నాయనే ధీమా. డ్రింక్స్ బ్రేక్ ముగిసిన తర్వాతి ఓవర్‌లోనే కుదురుగా ఆడుతున్న రాహుల్ త్రిపాఠి పెవిలియన్‌కు చేరాడు. ఆ ఓవర్‌లో రెండే పరుగులు వచ్చాయి.



దీంతో విజయసమీకరణం 9 ఓవర్లలో 49 పరుగులకు చేరింది. ఇలాంటి సమయంలో సూర్యకుమార్‌తో కలిసి వాషింగ్టన్ సుందర్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టేందుకు ప్రయత్నించాడు. అయితే 36 బంతుల్లో 30 పరుగులుగా భారత విజయ సమీకరణం మారింది. కానీ గ్లెన్ ఫిలిప్స్ బౌలింగ్‌లో సూర్యకుమార్ చేసిన తప్పిదంతో వాషింగ్టన్ సుందర్ తన వికెట్‌ను త్యాగం చేయాల్సి వచ్చింది. 15వ ఓవర్ మూడో బంతిని ఆడిన సూర్యకుమార్ బాల్ పక్కనే పెట్టుకుని మరీ పరుగు కోసం ముందుకొచ్చేశాడు. అప్పటికీ వాషింగ్టన్ సుందర్ వద్దని చెబుతున్నా సరే ఆగకుండా నాన్‌స్ట్రైకింగ్ వైపు దూసుకొచ్చాడు. దీంతో సూర్యకుమార్ వికెట్ విలువను గుర్తెరిగిన సుందర్ అడుగులు ముందుకేసి రనౌట్ రూపంలో తీవ్ర అసంతృప్తితో డగౌట్‌కు వెళ్లిపోయాడు. ఈ క్రమంలో చివరి వరకూ క్రీజ్‌లో ఉండి భారత్‌ను విజయతీరాలకు చేర్చిన సూర్య కుమార్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకొన్నాడు. ఈ సందర్భంగా వాషింగ్టన్ సుందర్ రనౌట్ విషయంలో తనదే తప్పు అని అంగీకరించాడు. మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ మాట్లాడుతూ రనౌట్ విషయంలో పూర్తిగా నాదే తప్పు. బంతి ఎక్కడికి వెళ్లిందనేది నేను గమనించలేదు. అక్కడయితే ఖచ్చితంగా పరుగు రాదు అని వెల్లడించాడు. కఠినమైన పిచ్ మీద ప్రతి పరుగూ రాబట్టడం కష్టంగా మారింది. అయితే చివరి వరకు బ్యాటింగ్ చేసి జట్టును గెలిపించడం ఆనందంగా ఉందని పేర్కొన్నాడు. సుందర్‌ను రనౌట్ చేయడంపై సూర్య చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నిజాయితీగా అంగీకరించిన సూర్యను అభిమానులు, నెటిజన్లు ప్రశంసించారు. అలాగే టీమిండియాను గెలిపించినందుకు అభినందనలు తెలిపారు.

## 6వేల మందికి ఫిలిప్స్ ఉద్వాసన!

**న్యూఢిల్లీ, జనవరి 30:** ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఫిలిప్స్ మరోసారి కోతలను ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా తమ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో మరో 6వేల మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. కంపెనీ ఉత్పత్తుల్లో ఒకటైన స్లీప్ రెస్పిరేటర్స్‌లో లోపాల కారణంగా భారీ నష్టాలు తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకుంది. కాగా కంపెనీ నుంచి వేల సంఖ్యలో ఉద్యోగుల కోతల ప్రకటన వెలువడడం మూడు నెలల్లో ఇది రెండోసారి. తాజా కోతల గురించి కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాయ్ జాకోబ్స్ ప్రకటన చేశారు. కఠినమైన నిర్ణయమే అయినప్పటికీ ఉద్యోగుల సంఖ్యను మరింత తగ్గించుకోక తప్పని పరిస్థితి నెలకొందని వెల్లడించారు. మా పనితీరును మెరుగు పర్చుకోవడం, ఉత్పాదకతను పెంచుకోవడానికి మా పని విధానాన్ని సులభతరం చేసుకోవడం ఇప్పుడు అత్యవసరం. అందుకే కష్టమైనా సరే, 2025 నాటికి దాదాపు 6వేలమంది ఉద్యోగులను తొలగించక తప్పట్లేదు అని జాకోబ్స్ ప్రకటించారు. తాజా లేఆఫ్‌ల్లో భాగంగా 2023లోనే దాదాపు 3వేల మందిని విధుల నుంచి తప్పించనున్నట్లు తెలుస్తోంది. కాగా గతేడాది అక్టోబరులో కంపెనీ 4వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసిక ఫలితాలను ప్రకటిస్తూ సిఇఒ జాకోబ్స్ ఆ నిర్ణయాన్ని ప్రకటించారు. అంటే రానున్న రెండేళ్లలో కంపెనీ మొత్తంగా 10వేల మంది ఉద్యోగులను తొలగించనుంది.





## అదానీకి హిండెన్‌బర్గ్ స్ట్రాంగ్ వార్నింగ్ !

**వాషింగ్టన్, జనవరి 30:** భారత వ్యాపార వేత్త అదానీని హిండెన్‌బర్గ్ ఇటీవల విడుదల చేసిన సంచలన రిపోర్టు కలలను చిదిమేసింది. దీనిపై ఆయన స్పందిస్తూ భారత్‌పై హిండెన్‌బర్గ్ క్యాలిక్యులేటెడ్ దాడి అని అదానీ అన్నారు. వేగవంతమైన భారత వృద్ధిని అడ్డుకునేందుకు చేసిన కుట్రపూరిత చర్య అని అదానీ అభివర్ణించారు. తన రిపోర్టును విడుదల చేసి గంటలు గడచిన తర్వాత కూడా హిండెన్ బర్గ్ అదానీ విషయంలో వెల్ల డించిన రిపోర్టుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది. దాదాపుగా 413 పేజీల రిపోర్టులో అనేక ప్రశ్నలు లేవనెత్తింది. సోమవారం మరోసారి స్పందించిన హిండెన్ బర్గ్ రీసెర్చ్ జాతీయవాదంతో మోసాన్ని కప్పిపుచ్చలేరని ఘాటు వ్యాఖ్యలు చేసింది. అదానీ గ్రూప్ తన సమాధానంలో వాస్తవ సమస్యల నుంచి దృష్టి మరల్చడానికి ప్రయత్నించిందని ఆరోపించింది. ఆరోపణలకు సమాధానం చెప్పకుండా అదానీ గ్రూప్ జాతీయవాదాన్ని ఆశ్రయిస్తోందని హిండెన్‌బర్గ్ మరోసారి వ్యాఖ్యానించింది. అమెరికా సంస్థ రీసెర్చ్ రిపోర్ట్ విడుదలతో అదానీకి కంటి మీద కునుకు లేకుండా పోయింది. దీంతో నష్టనివారణ చర్యలు ప్రారంభించిన అదానీ గ్రూప్ జాతీయ వార్తా పత్రికలను ఆశ్రయించింది. వాటిలోని మొదటి పేజీల్లో పెద్దపెద్ద యాడ్స్‌తో ఇన్వెస్టర్లు, ప్రజల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేసింది. అదానీ గ్రూప్ హైడ్రోజన్, విమానాశ్రయాలు, రోడ్లు డేటా సెంటర్లు, డిజిటల్‌పై దృష్టిసారించిన వ్యూహాత్మక వ్యాపార పెట్టుబడులను కలిగి ఉందంటూ ప్రకటనలో పేర్కొంది. రీసెర్చ్ రిపోర్ట్ కారణంగా పతనం కొనసాగడంతో గందరగోళంలో ఉన్న ఇన్వెస్టర్లు అదానీ ఎఫ్‌పివోకు కొంతదూరం పాటించారు. అయితే సోమవారం అదానీ ఎంటర్‌ప్రైజెస్ స్టాక్ పుంజుకోవడంతో రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా కొనుగోళ్లకు మొగ్గుచూపారు.



## కోలుకున్న సెన్సెక్స్, నిఫ్టీ




**ముంబై, జనవరి 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. గత వారం రెండు సెషన్లలో ఏకంగా రూ.10 లక్షల కోట్లు నష్టపోయిన ఇన్వెస్టర్లకు సోమవారం ట్రేడింగ్ కొంత ఊరటనిచ్చింది. సోమవారం ట్రేడింగ్‌లో మధ్యాహ్నం వరకు కొంత నష్టాల్లో ఉన్నా, ఆ తర్వాత మెల్లగా లాభాల బాటపట్టాయి. అదానీ గ్రూప్‌లోని పలు కంపెనీలు షేర్లు కోల్పోయాయి. చివరికిసెన్సెక్స్ 169 పాయింట్లు పుంజుకొని 59,500 వద్ద, నిఫ్టీ కూడా 44 పాయింట్లు క్షీణించి 17,648 పాయింట్ల వద్ద నిలిచింది. ఒక దశలో అత్యధికంగా సెన్సెక్స్ 550 పాయింట్లు కోల్పోయింది. మళ్లీ చివరికి కోలుకుంది. రిలయన్స్ 1.2శాతం, టెక్ మహీంద్రా 0.8శాతం, హెచ్‌సిఎల్ టెక్ 2శాతం చొప్పున లాభపడ్డాయి. వొడాఫోన్ ఐడియా 6శాతం పెరిగింది. అదానీ ఎనర్జీ, అదానీ టోల్ గ్యాస్ 20శాతం విలువ కోల్పోయాయి. ఇక అదానీ ట్రాన్స్‌మెషీన్స్ 15శాతం నష్టపోయింది. అదానీ విల్మర్, అదానీ పవర్ షేర్ల విలువ కూడా 5శాతం మేర క్షీణించాయి.

## చిప్‌ల కొరతతో ఉత్పత్తిపై ప్రభావం: మారుతి

**న్యూఢిల్లీ, జనవరి 30:** సెమీకండక్టర్ల కొరత ఇంకా కొనసాగుతూనే ఉందని, చిప్‌ల సరఫరాపైనా అనిశ్చితి నెలకొనే ఉందని ఆటోమొబైల్ దిగ్గజం మారుతీ సుజుకీ ఇండియా సిఎఫ్‌ఒ అజయ్ సేఠ్ తెలిపారు. ఫలితంగా కార్ల ఉత్పత్తిపై ప్రభావం పడుతోందని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న ఎలక్ట్రానిక్ విడిభాగాలతోనే గరిష్ట స్థాయిలో ఉత్పత్తిని పెంచుకునేందుకు కంపెనీ ప్రయత్నాలు చేస్తోందని అజయ్ వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంతో పోలిస్తే మూడో త్రైమాసకంలో సరఫరా కొంత మెరుగుపడినప్పటికీ, ఇంకా పరిస్థితి పూర్తిగా చక్కబడకపోవడంతో డిసెంబర్ త్రైమాసికంలో మారుతి 46వేల పైచిలుకు వాహనాలను ఉత్పత్తి చేయలేకపోయింది. మూడో త్రైమాసికం చివరి నాటికి మారుతి వద్ద 3.63 లక్షల వాహనాలకు ఆర్డర్లు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రస్తుతం కంపెనీకి ఉన్న రెండు యూనిట్లకు మొత్తం 15 లక్షల యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉంది. మరోవైపు కొత్తగా ప్రవేశపెడుతున్న జిమ్నీ, ఫ్రాంక్స్ వాహనాల ద్వారా స్పోర్ట్స్ యుటిలిటీ వాహనాల విభాగంలో లీడర్‌గా ఎదగాలని భావిస్తున్నట్లు అజయ్ చెప్పారు. అటు అమ్మకాలపరంగా చూస్తే పరిశ్రమను మించే స్థాయిలోనే తమ సంస్థ విక్రయాల వృద్ధి ఉండగలదని భావిస్తున్నట్లు కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాహుల్ భారతీ తెలిపారు. మూడో త్రైమాసికంలో మారుతీ సుజుకీ ఇండియా మొత్తం 4,65,911 వాహనాలను విక్రయించింది.




## భారత్ ఎలక్ట్రానిక్స్ తయారీ రూ.1.28 లక్షల కోట్లు!

**న్యూఢిల్లీ, జనవరి 30:** రాబోయే ఆర్థిక సంవత్సరంలో భారత ఎలక్ట్రానిక్స్ తయారీ రూ.1.28 లక్షల కోట్లను దాటుతుందని అంచనా వేస్తున్నట్లు ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ రంగాన్ని విస్తరించే చర్యలు తీసుకుంటోందని, ఐటి హార్డ్‌వేర్, కాంపొనెంట్ తయారీదారులకోసం ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకాన్ని అమలు చేయనుందని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. దానివల్ల ఎలక్ట్రానిక్స్ తయారీ వచ్చే యేడాది ప్రారంభానికి రూ.1.28 లక్షల కోట్లకు చేరుకోగలదని అన్నారు. ఇదివరకే మొబైల్‌ఫోన్‌ల ఉత్పత్తి కూడా రూ.లక్ష కోట్లకు అందుకోగలదని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రానిక్స్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఈ విభాగం గణనీయంగా వృద్ధి సాధించగలదని తెలిపారు. తయారీకి విలువను జోడించేందుకు ఉత్పత్తిని పెంచాల్సి ఉంటుందని, దీనికోసం తాము కాంపొనెంట్స్, వేరబుల్, ఐటి సర్వర్‌లకు పిఎల్ఐ పథకాన్ని అందించడం లక్ష్యంగా ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు. కాగా ఇప్పటికే ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీ సంఘం ఇఎల్‌సిఐఎన్ఎ సెమీకండక్టర్లు కాకుండా ఇతర ఎలక్ట్రానిక్స్ భాగాలు, కీలక మాడ్యూళ్ల తయారీని పెంచేందుకు ఎనిమిదేళ్ల పాటు 80 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరింది. రాబోయే బడ్జెట్‌లో ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్, సెమీ కండక్టర్ తయారీని ప్రోత్సహించే పథకాన్ని మరో నాలుగేళ్ల పాటు పొడిగించాలని అభ్యర్థించింది.




# వాణిజ్యం

## అదానీ గ్రూప్‌ను ప్రశ్నించే హక్కు మాకుంది: ఎల్ఐసి

**న్యూఢిల్లీ, జనవరి 30:** హిండెన్ బర్గ్ రీసెర్చ్ దెబ్బకు అదానీ సామ్రాజ్యం షేక్ అవుతోంది. స్టాక్ మార్కెట్లో ఈ కంపెనీ షేర్ల విలువ భారీగా పడిపోతోంది. లక్షల కోట్లు ఆవిరి అయిపోతున్నాయి. అదానీకి సంబంధించిన కంపెనీల్లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ఆఫ్ఇండియా (ఎల్ఐసి), ఎస్‌బిఐ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు కూడా పెట్టుబడులు పెట్టాయి. ఈ నేపథ్యంలో అదానీ గ్రూప్ యాజమాన్యంతో మాట్లాడుతామని ఎల్ఐసి తాజాగా ప్రకటించింది. తాము అదానీ సంస్థల్లో భారీగా పెట్టుబడులు పెట్టామని, అవసరమైన మేరకు ప్రశ్నించే హక్కు తమకు ఉందని వ్యాఖ్యానించింది. ఎల్ఐసి మేనేజింగ్ డైరెక్టర్ రాజ్ కుమార్ సోమవారం మాట్లాడుతూ 'వాస్తవ స్థితి ఏమిటో మాకు తెలియదు, మేం అదానీ గ్రూప్‌లో పెద్ద పెట్టుబడిదారులం. కాబట్టి అవసరమైన ప్రశ్నలు అడిగే హక్కు మాకు ఉంది. మేం కచ్చితంగా వారితో సంప్రదింపులు జరుపుతాం' అని వెల్లడించారు. మరోవైపు తమ కంపెనీపై హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ చేసిన ఆరోపణలన్నీ అబద్ధాలని అదానీ గ్రూప్ చెప్పింది. తమ గ్రూప్ వ్యాపారాల్లో ఎలాంటి అవకతవకలు కనుగొనలేకపోయిందని అదానీ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జుగేష్ ఇందర్ సింగ్ చెప్పారు. ఈ ఆరోపణలను తమ కంపెనీపై చేసిన దాడిగా మాత్రమే చూడకూడదని, దేశీయ సంస్థల స్వాతంత్ర్యం, సమగ్రత, విశ్వసనీయత, దేశ అభివృద్ధిపై దురుద్దేశపూర్వక దాడిగా చూడాలని కోరారు.

## పతంజలి ఫుడ్స్ నికరలాభం రూ.269 కోట్లు

**న్యూఢిల్లీ, జనవరి 30:** ప్రైవేట్ రంగ సంస్థ పతంజలి ఫుడ్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. అక్టోబర్-డిసెంబర్‌లో నికర లాభం 15శాతం వృద్ధితో 269 కోట్ల రూపాయలకు చేరింది. గతేడాది ఇదే కాలంలో 234 కోట్ల రూపాయలు సాధించింది. మొత్తం ఆదాయం మరింత అధికంగా 26శాతం పెరిగి 7,964 కోట్ల రూపాయలకు చేరింది. గతంలో రుచీ సోయా ఇండస్ట్రీస్‌గా కార్యకలాపాలు సాగించిన కంపెనీ గత మూడవ త్రైమాసికంలో 6,301 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించింది. కాగా ఈ యేడాది తొలి 9 నెలల్లో నికర లాభం రూ.572 కోట్ల నుంచి రూ.623 కోట్లకు బలపడింది. మొత్తం ఆదాయం రూ.17,608 కోట్ల నుంచి రూ.23,858 కోట్లకు పెరిగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14